RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 31-01-2026 శనివారం | సంపుటి : 12 | సంచిక : 337 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal
Follow us on

ఒక్కరోజులో 6 శాతం తగ్గిన

# బంగారు, వెండి ధరలు




**న్యూఢిల్లీ :** బంగారం, వెండి ధరలు రోజురోజుకూ చుక్కలనంటుతున్న నేపథ్యంలో ఒక్కరోజులో 6శాతం పడిపోయి పెట్టుబడిదారులను నష్టాలకు లోను చేశాయి. శుక్రవారం 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,250 గా ఉండగా, వెండి ధర రూ. 3,75,900గా ఉంది. ముఖ్యంగా, జనవరి 29వ తేదీన వెండిధర కిలో రూ.4,10,000కు ఎగబాకిన విషయం తెలిసిందే. చారిత్రికంగా వెండిధర 2000 సంవత్సరంలో రూజ 7,900గా ఉండి, డిసెంబర్ 2025 నాటికి రూ. 2,09,000కు పెరిగింది. బంగారం ధర కూడా అదే రీతిలో రెండింతలు అయింది. 2024 డిసెంబర్‌లో గ్రాము రూ.7,000గా ఉన్నధర నేడు రూ. 15,000కు పెరిగింది. ఈ రకంగా వెండి బంగారు ధరలు పెరగడం, ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్‌లో పెరగడం మధ్య తరగతి వర్గాలను వ్యధకు గురి చేస్తోంది. ఒకప్పుడు అందుబాటులో ఉన్న మట్టెలు వంటి సంప్రదాయ ఆభరణాలు, ఇతర నగలు అనేకమందికి అందని పండుగా మారాయి. కనీసం చిన్న చిన్న ఆభరణాలను కూడా సాధారణ ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడటంతో, నగల షాపులు వెలవెలబోతూ, వ్యాపారం స్తంభించింది. ఈ విషయం ప్రజా ప్రతినిధుల దృష్టికి వెళ్లడంతో, ఎంపీలు రాజ్యసభలో కుటుంబాలు ఎదుర్కొంటున్న భారాన్ని పట్టి చూపారు.

అంతర్జాతీయ మార్కెట్ సరళులకు అనుగుణంగానే ఈ ధరల పెరుగుదల ఉన్నప్పటికీ, దేశీయ కొనుగోలుదారులు మాత్రం ప్రభుత్వ జోక్యాన్ని డిమాండ్ చేస్తున్నారు. కోట్లాదిమంది భారతీయులకు పెరుగుతున్న బంగారు, వెండిధరలు ముఖ్యంగా వివాహాల సమయంలో ఆర్థిక ఇబ్బందులను కలుగచేస్తూ, ఆచారాలకు, సంప్రదాయాలకు చేటు తెస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.



## విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

నీటి సంరక్షణ, నీటి సద్వినియోగంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం

ముఖ్యమంత్రి చంద్రబాబు
టీచర్ల ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం
టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా శిక్షణ

**కుప్పం :** భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. చిత్తూరు జిల్లా గుడుపల్లి మండలంలో అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీచర్ల ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిద్దేలా శిక్షణ ఇవ్వనున్నట్టు అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం అకాడమీ ప్రాగంణం లోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా అగస్త్య అకాడమీ ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. "ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను.. ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నా. విద్యార్థులు ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.. భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి.. అందుకే విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీ అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పంను ప్రయోగశాలగా చూస్తా.. ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలు తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లు తెచ్చాం.. నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో అగస్త్య అకాడమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం" అని చంద్రబాబు తెలిపారు.



## మార్చి 3న చంద్రగ్రహణం

### తిరుమల ఆలయం మూసివేత

శ్రీవారి భక్తులకు అలర్ట్..

ఆర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల :** చంద్ర గ్రహణం కారణంగా మార్చి 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7:30 గంటల వరకు తిరుమల వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని టీటీడీ అధికారులు మూసివేయనున్నారు. ఆ తర్వాత ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవాచనం క్రతువులు పూర్తి చేస్తారు. రాత్రి 8:30 నుంచి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించనున్నారు.

**ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు..**

చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న అష్టదళ పాద పద్మారాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. వీటితో పాటు ఆ రోజు వీఐపీ బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనంతో సహా అన్ని రకాల దర్శనాలను ఆయా సమయాల్లో తాత్కాలికంగా రద్దు చేసింది. శ్రీవారి భక్తులు ఈ మార్పులను గమనించి, టీటీడీ అధికారిక ప్రకటనల ఆధారంగా ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాల్సిందిగా టీటీడీ అధికారులు సూచించారు.

## వ్యసనాలకు బానిసలై..

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో గంజాయి విక్రయం

తెనాలిలో గంజాయి ముఠా అరెస్ట్
వివరాలు వెల్లడించిన డీఎస్పీ బి.జనార్దనరావు



**తెనాలి :** వ్యసనాలకు బానిసలుగా మారి, తమ అవసరాలకు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో గంజాయి విక్రయిస్తున్న ముఠా, వారి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి వినియోగిస్తున్న వారిని తెనాలి గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ బి.జనార్దనరావు కేసు వివరాలను వెల్లడించారు.

"బాపట జిల్లా స్టువర్ట్‌పురానికి చెందిన విజయ్ విశాఖ పరిసర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చాడు. అతని వద్ద తెనాలికి చెందిన గోపికిరణ్, మనుశంకర్, బసవేశ్వరరావు, జాకీర్‌హుస్సేన్ కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. వీరి వద్ద నుంచి రోహిత్, సూర్యప్రకాష్, శివ నాగమణికంఠ గంజాయి కొని వినియోగిస్తున్నారు. తొలుత వినియోగదారులను పట్టుకున్నాం. ఆపై వారు ఇచ్చిన సమాచారం మేరకు విక్రయదారులను అరెస్ట్ చేశాం. వీరి వద్ద నుంచి మొత్తం 1600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నాం. గంజాయిని విక్రయిస్తున్న ముఠాలో విజయ్, మనుశంకర్, బసవేశ్వరరావుపై గతంలోనూ ఇదే తరహా కేసులు నమోదయ్యాయి.

నిందితుల్లో ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, జిమ్ శిక్షకుడు ఉన్నారు. తెనాలికి చెందిన వినియోగదారులు ముగ్గురూ 25 ఏళ్ల లోపు వారే. వీరిలో ఒకరు బీటెక్ చదువుతూ మధ్యలో ఆపేయగా.. మరో యువకుడు ఇటీవలే డిగ్రీ పూర్తి చేశాడు. మరొకరు ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నాడు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోవాల్సి ఉంది. విచారణలో లిక్విడ్ గంజాయి ఆనవాళ్లు కూడా లభించాయి. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నాం" అని డీఎస్పీ తెలిపారు.

## వంద శాతం పన్నులు వసూలు చేయాలి

- అనధికార భవనాలు, లే ఔట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- మంత్రి నారాయణ
- వర్చువల్‌గా ప్రాంతీయ మున్సిపల్ కమిషనర్ల సదస్సు



**వుదయం, అనంతపురం :**

అనంతపురంలో నిర్వహించిన ప్రాంతీయ మున్సిపల్ కమిషనర్ల సదస్సుకు మంత్రి నారాయణ వర్చువల్‌గా హాజరయ్యారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం సేవలను డిజిటలైజ్ చేస్తూ.. కొత్త వెబ్‌సైట్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ నూతన పోర్టల్ ద్వారా ఆస్తి పన్ను, ఆన్‌లైన్ సేవలు, పౌర సేవలు, ఇతర పట్టణాభివృద్ధి సమాచారాన్ని సులభంగా పొందవచ్చని తెలిపారు. 123 మున్సిపాలిటీలకు అనుసంధానం చేస్తూ.. ఇంటి గ్రేటెడ్ డ్యాష్‌బోర్డుతో కొత్త వెబ్‌సైట్ రూపొందించారు. అన్ని మున్సిపాలిటీల్లో వ్యర్థాల నిర్వహణ, తాగునీరు, స్ట్రీట్ లైట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య పనులు ఎఫెక్టుగా జరిగేలా మానిటరింగ్ చేయాలని మంత్రి సూచించారు.

అనధికార భవనాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్లానింగ్ సెక్రటరీలు అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని, యజమానులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన పెంచాలని, అలానే ఆస్తి, నీటి పన్నులు 100% వసూలు చేయాలని మంత్రి తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగించాలని స్పష్టం చేశారు. వీధి కుక్కలు, పందుల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ముఖ్యంగా చిన్నారులపై దాడులు జరగకుండా నిరంతరం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.




## సంచార్ సాథీతో కోటిన్నర మొబైల్ నంబర్లు బ్లాక్

కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**న్యూఢిల్లీ :** సైబర్ నేరాలు, చోరీలను అరికట్టడానికి తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్‌నకు వినియోగదారుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకు 2 కోట్లకు పైగా మంది 'సంచార్ సాథీని డౌన్‌లోడ్ చేసుకున్నట్లు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ఈ యాప్ సాయంతో చట్టవ్యతిరేక, అనుమానాస్పద కార్యకలాపాలతో సంబంధం ఉన్న 1.52 కోట్ల మొబైల్ నంబర్లను బ్లాక్ చేశామన్నారు. మోసపూరిత సిమ్‌లతో ముడిపడి ఉన్న 27 లక్షల వాట్సప్ ఖాతాలతో పాటు ఇతర డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లను కూడా బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. సైబర్ మోసాలను ఎదుర్కొనే బలమైన ఆయుధంగా సంచార్ సాథీ పనిచేస్తోందన్నారు. గతంలో విదేశీ కాలర్ల నుంచి సుమారు 1.35 కోట్ల నకిలీ కాల్స్ రికార్డు అయ్యేవని.. ప్రస్తుతం అటువంటి కాల్స్ దాదాపు 95 శాతం మేర తగ్గాయని మంత్రి వివరించారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వం ప్రజల వ్యక్తిగత జీవితాలపై నిఘా పెడుతుందనే ఆరోపణల్లో నిజం లేదని మంత్రి పేర్కొన్నారు. అసలు స్నూపింగ్‌కు తావే లేదని, అది సాధ్యం కాదని పేర్కొన్నారు.

## వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొత్స?

బుజ్జగించడానికి జగన్ ఎత్తుగడ?

- కూటమి పార్టీల వైపు చూస్తున్నారనే ప్రచారం
- పార్టీ మారితే ఉత్తరాంధ్రలో వైసీపీ ఉనికి జీరో



**వుదయం, అమరావతి :**

వైసీపీలో ఇప్పుడు బొత్స సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ అట కదా అనే ఎక్కువ మంది చర్చించుకుంటున్నారు. ఇటీవల ఒక కార్యక్రమంలో నారా లోకేష్‌తో బొత్స సత్యనారాయణ అత్యంత సన్నిహితంగా, సరదాగా ముచ్చటించారు. తన వారసుల రాజకీయ రంగ ప్రవేశం కోసం బొత్స కూటమి పార్టీల వైపు చూస్తున్నారనే ప్రచారానికి ఇది మరింత ఊతమిచ్చింది. ఇటీవల కేవలం ప్రెస్ మీట్‌లకే పరిమితమవుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పెద్దగా కష్టపడకపోవడం వెనుక ఆయన తదుపరి రాజకీయ అడుగుల గురించిన సంకేతాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన జగన్, ఆయనను బుజ్జగించడానికి ఈ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్డును వాడుతున్నట్లు కనిపిస్తోంది.



**పార్టీ మారిపోతే ఉత్తరాంధ్రలో వైసీపీ ఉనికి జీరో..**

ఉత్తరాంధ్రలో గత ఎన్నికల్లో వైసీపీ ఒక్కో స్థానంలో కనీసం యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోయింది. అలాంటి చోట బలమైన సామాజికవర్గానికి చెందిన బొత్స కూడా దూరం అయితే వైసీపీ ఉనికి ఉండదు. వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రచారం వెనుక బొత్సను పార్టీ మారకుండా కట్టడి చేసే ఉద్దేశం కూడా ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. బొత్స గనుక పార్టీ వీడితే ఉత్తరాంధ్రలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగులుతుందని, అందుకే ఈ పదవి ఆఫర్ తెరపైకి వచ్చిందనేది వైసీపీలోనే ఎక్కువ మంది భావన.

**ఏదైనా పదవి ఇస్తే అది బలి పశువుల్ని చేయడానికే !**

జగన్ మోహన్ రెడ్డి రాజకీయ శైలిని గమనిస్తే, ఆయన ఎవరికీ సంపూర్ణమైన పవర్ ఇవ్వరు. ఎవరికైనా ఏదైనా పదవి ఇస్తే అది వారిని బలి పశువులుగా వాడుకోవడానికే ఇస్తారు. ఇప్పుడు బొత్సకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చినా, అది కేవలం పేరుకే పరిమితం . దైనందిన వ్యవహారాల్లో సజ్జల చెప్పినట్లుగానే జరుగుతుంది. గతంలో కూడా కీలక నేతలకు పదవులిచ్చినప్పటికీ, నిర్ణయాధికారం మాత్రం జగన్ చుట్టూ ఉన్న కొందరు ముఖ్య నేతల వద్దే ఉండేది. ఒకవేళ పార్టీకి వ్యతిరేకత వస్తే లేదా ఏదైనా తప్పుడు నిర్ణయం జరిగితే, ఆ నిందను మోయడానికి ఒక బలిపశువు అవసరమని, ఆ స్థానంలో బొత్సను ఉంచే ప్లాన్ ఉండవచ్చని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

**బొత్స వెయిట్ అండ్ వాచ్ పాలసీ..**

బొత్స సత్యనారాయణ రాజకీయాల్లో ఆరితేరిన నేత. కేవలం పదవుల కోసం ఆశపడి తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టే వ్యక్తి కాదని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. వైసీపీలో పదవి దక్కినా, దానికి తగిన ప్రాధాన్యత ఉండదని ఆయనకు తెలుసు. అందుకే, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రచారంపై ఆయన పెద్దగా స్పందించడం లేదు. నమ్మితే ఎక్కడ మునుగుతారో ఆయనకు బాగా తెలుసు కాబట్టి, ప్రస్తుతానికి వేచి చూసే ధోరణిని అవలంబిస్తున్నారు. తగిన సమయం చూసి తన వారసుల కోసం ఏ పార్టీలో చేరాలనేది ఆయన అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయించుకునే అవకాశం ఉంది. బొత్సకు పదవి ఇచ్చినా అది ఆయనను వైసీపీలో శాశ్వతంగా ఉంచగలదా అనేది అనుమానమే. ఉత్తరాంధ్రలో తన పట్టును నిలబెట్టుకుంటూనే, తన కుటుంబ రాజకీయ భవిష్యత్తు కోసం ఆయన ఎలాంటి నిర్ణయం అయినా తీసుకుంటారు.




మిగతా 2లో

## శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



గద్వాల జనవరి 30 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కోటలో వెలసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయానికి బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆవరణలో 15 రోజులుగా నియమనిష్ఠలతో పద్మశాలీలు తయారుచేసిన పట్టు పంచలను స్వామివారికి సమర్పించారు. అనంతరం బ్రహ్మోత్సవాల వివరాలు తెలుసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని వేదమంత్రాలతో అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విచారణ కర్త ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాద్రి పృథ్వీరాజ్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ జనవరి 30 (వుదయం ప్రతినిధి) పటాన్చెరు పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా నేడు నిర్వహించిన నివాళులర్పణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని గాంధీజీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు, పటాన్చెరు కార్పొరేటర్ కుమార్ యాదవ్ గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి నివాళులు సమర్పించి రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, అహింస, సత్యం, శాంతి అనే మహత్తర సిద్ధాంతాలతో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆయుధాలు లేకుండా, రక్తపాతం లేకుండా ప్రజలను ఐక్యం చేసి స్వాతంత్ర్య పోరాటాన్ని విజయవంతం చేసిన వ్యక్తి గాంధీజీ మాత్రమేనని పేర్కొన్నారు.నేటి సమాజంలో పెరుగుతున్న హింస, అసహనం, విభేదాల నేపథ్యంలో గాంధీజీ ఆలోచనలు మరింత ప్రాసంగికంగా మారాయని అన్నారు. సత్యం, నైతిక విలువలు, సహనం, పరస్పర గౌరవం వంటి అంశాలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సూచించారు. యువత గాంధీజీ ఆశయాలను అధ్యయనం చేసి వాటిని తమ దైనందిన జీవితాల్లో అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.సమాజ హితమే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగడమే గాంధీజీకి ఇచ్చే నిజమైన నివాళి అని మాద్రి పృథ్వీరాజ్ గారు పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యతతో మెలగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులందరిపై ఉందని అన్నారు. గాంధీజీ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.అంతిమంగా జాతిపిత మహాత్మా గాంధీ గారికి వినమ్ర నివాళులు అర్పిస్తూ, ఆయన బోధించిన మార్గమే దేశానికి శాశ్వత దిక్సూచి అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ గారికి వినమ్ర నివాళులుగాంధీజీ మార్గమే మనకు శాశ్వత దిక్సూచి

## ఘనంగా మాత్మ గాంధీ 78వ వర్ధంతి వేడుకలు




మరికల్ జనవరి 30 ( వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రంలోని శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు మాత్మ గాంధీ విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా 78వ వర్ధంతి వేడుకలు సర్పంచ్ గోప చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగాయి ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ మాత్మ గాంధీ సత్యము అహింస ఆయుధంగా మలుచుకొని ఉద్యమం ముందుకు తీసుకు వెళ్ళాడు ఆయన స్వాతంత్ర పోరాటంలో అహింసతో ఉద్యమాలు చేసి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన ఘనత మాత్మ గాంధీ కి దక్కిందని మరియు ఉప్పుసత్య గ్రామంలో ఆయన పాల్గొన్నారు జీవ హింస చేయరాదని హింసకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మరికల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికొండ ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ గోవర్ధన్ బొంత మొగులయ్య రాఘవేందర్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంను విజయవంతం చేయాలి

### జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సునంద




గద్వాల జనవరి 30 (వు దయం ప్రతినిధి)సంపూర్ణత అభియాన్ 2.0 విజయవంతానికి ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సునంద అన్నారు. శుక్రవారం గట్టు మండలము రైతు వేదికలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా, సిడిపిఓ హేమలత అధ్యక్షతన అన్ని అంగన్వాడీ టీచర్ లతో 27 గ్రామా పంచాయతీ లోని 73 అంగన్ వాడి సెంటర్ ల సెక్టర్ స్థాయి సమావేశం నిర్వహించి, సంపూర్ణత అభియాన్ 2.0 కింద ప్రతిపాదించిన సూచికల అమలుపై విస్తృతంగా చర్చించగా, ముఖ్యంగా మొదటి నాలుగు సూచికలను 100 శాతం స్థాయిలో సాధించేలా అంగన్వాడీ టీచర్ లు సమన్వయంతో పని చేయాలని డిడబ్ల్యూఓ సునంద స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ కింద 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు క్రమం తప్పకుండా పోషకాహారం అందించడం, అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు అయిన పిల్లల కొలతలు సమర్థవంతంగా చేపట్టడం, ఉపయోగించగల టాయిలెట్లు కలిగిన అంగన్వాడీ కేంద్రాల శాతం పెంచడ, తాగునీటి సౌకర్యం కలిగిన అంగన్వాడీ కేంద్రాలను 100 శాతం స్థాయికి తీసుకెళ్లడం, ఈ నాలుగు సూచికలలో పోషన్ ట్రాకర్ లో నమోదు చేసి, 100 % సాధించటం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. ఎంపిడిఓ. చెన్నయ్య మాట్లాడుతూఅంగన్వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా లక్ష్యాలను సాధించాలని సూచించారు. సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్య సాధనకు కావలసిన మరుగు దొడ్ల నిర్మాణం, మంచి నీటి వసతి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంపీడీవో చెన్నయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత, సూపర్ వైజర్ లు సంధ్య, నాగరాణి, నీతి అయోగ్ కో ఆర్డినేటర్ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.



## కవులకు పెద్దదిక్కు రుక్మాంగదరెడ్డి

వెల్దండ జనవరి 30 (వు దయం ప్రతినిధి) కవి రచయిత రుక్మాంగదరెడ్డి కవులకు పెద్దదిక్కని సభలో పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు.శుక్రవారం నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక కల్వకుర్తి సాహితీ సమితి సంయుక్త ఆధ్వర్యంలోవెల్దండ మండల కేంద్రంలో ఆకృతి ఫంక్షన్ హాల్లో స్వర్గీయ కవి రుక్మాంగదరెడ్డి రెడ్డి గారి సంతాప సభకు వనపట్ల సుబ్బయ్య సభధ్యక్షత వహించారు వారు భౌతికంగా మన నుండి దూరమైన వారి సాహిత్యం మనల్ని.చైతన్యం చేస్తుందని కవితాకథా సాహిత్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై కవులు ముందుకు సాగాలని మాట్లాడారు.ఒకే రోజు ఒకే వేదిక మీద ఏడు పుస్తకాలను ఆవిష్కరించి చరిత్ర సృష్టించారని, వారు పద్యము రాసిన గద్యం రాసిన ప్రధానంగా సభలలో మాట్లాడిన ఉండేదని కంచు కంఠంతో సభను అలరించే వారిని గుర్తుచేసుకున్నారు.అనేక రచనలు చేసి పాలమూరు సాహిత్యానికి తన వంతు చేయూతనిచ్చారు. 1963 నుండి నేటి వరకు సుమారు 3 వేలకు పైగా పద్యాలు రచించారు. కథలు, నవలలు కూడా రాశారని అన్నారు. కపిలవాయి లింగమూర్తికి ప్రియ శిష్యులని తెలిపారు.పాలమురుకు చెందిన మరో ప్రముఖ కవి మల్లేపల్లి శేఖర్ రెడ్డికి మిత్రులు. ఎంతగా అంటే శేఖర్ రెడ్డి తన కుమారుడికి ఇతని పేరే పెట్టుకునేంతగా. శేఖర్ రెడ్డి రాసిన చివరి పుస్తకం రాఘవేంద్ర శతకాన్ని రుక్మాంగదరెడ్డి గారే ముద్రించారని తెలిపారు.సాహిత్యం లో ఎంతో మంది కవులను ప్రోత్సహించే వారిని వారి జ్ఞాపకాలను నిర్వహిస్తున్నారు వారి విద్యా బోధనలతో ఉన్నత స్థానాలకు వెళ్లినటువంటి విద్యార్థులు పాల్గొన్నారుకార్యక్రమంలోస్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ ,రైతు సమితి అధ్యక్షుడు కేవియన్ రెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ,బాలాజీ సింగ్ ,కుటుంబ సభ్యులు యెన్నం పురుషో

## మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తు అభ్యర్థులను గెలిపించాలిఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి



గద్వాల జనవరి 30 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపాలిటీలో జరుగుతున్న 37 వార్డులకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపియ్యాలంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఎన్నికల నామినేషన్ శుక్రవారం చివరిరోజు కావడంతో అభ్యర్థులు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే క్రిష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పట్టు వున్న అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికల్లో నిలబెట్టడం జరిగిందని, స్థానిక సమస్యలపై అవగాహన వున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గద్వాల అభివృద్ధికి పాటుపడాలని పిలిపునిచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పర్యవేక్షన...

### అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి




జగిత్యాల జనవరి 30 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి క్షేత్ర స్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు సిబ్బందికి భద్రతాపరమైన సూచనలు చేశారు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అభ్యర్థులు వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసిసి) కచ్చితంగా పాటించాలని నిబంధనలకు విరుద్ధంగా శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తో పాటు డిఎస్పి రాములు ఇన్స్పెక్టర్లు కరుణాకర్ అనిల్ కుమార్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంశీధర్ రావు చేతుల మీదుగా ఫిట్నెస్ 9 జిమ్ ప్రారంభం




సిద్దిపేట జనవరి 30 (వుదయం ప్రతినిధి) :హైదరాబాద్ నగరంలోని కొంపల్లి ప్రాంతంలో కెవిఆర్ అన్న గారి అభిమాని చిక్కా శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్నెస్ 9 జిమ్ సెంటర్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల వంశీధర్ రావు మాట్లాడుతూ యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. నేటి జీవనశైలిలో వ్యాయామం అత్యవసరమైందని, ఫిట్నెస్ కేంద్రాలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తాయని అన్నారు. కొంపల్లి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అత్యాధునిక వసతులతో కూడిన జిమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.జిమ్ యజమాని చిక్కా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ? స్థానిక యువతకు నాణ్యమైన ఫిట్నెస్ సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఫిట్నెస్ 9 జిమ్ సెంటర్ ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఆధునిక వ్యాయామ పరికరాలు, అనుభవజ్ఞులైన ట్రైనర్లతో ఈ జిమ్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని, ప్రతి వయసువారికి ఉపయోగపడే విధంగా సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కెవిఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హామీలు అమలు చేయలేకే కేసీఆర్ పై కక్షసాధింపు సయ్యద్ ఎక్బాల్ ఘాటు విమర్శ



జగదేవపూర్, జనవరి 30 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 వాగ్దానాలను అమలు చేయలేక, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఫోన్ ట్యాపింగ్' డ్రామాలు ఆడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఎక్బాల్ విమర్శించారు.సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.15 వేల భరోసా, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, మహిళలకు రూ.2,500 మరియు తులం బంగారం హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మండలంలో కనీసం యూరియా అందించలేక రైతులను రోడ్లెక్కిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి కోసమే కేసీఆర్ పై అక్రమ కేసులు పెడుతున్నారని, కేసీఆర్ ఒక పులి అని, మీ నోటీసులకు భయపడరని హెచ్చరించారు. విఫల పాలన సాగిస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు.

## 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శీలం జయలక్ష్మి వేణుగోపాల్ నామినేషన్ దాఖలు...

### మద్దతుదారులు స్థానిక ప్రజలతో భారీ ర్యాలీ.. వార్డు అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తాం...





కోరుట్ల జనవరి 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 24వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శీలం జయలక్ష్మి వేణుగోపాల్ లు కోరుట్ల పట్టణ వేములవాడ రోడ్డులో గల హనుమాన్ దేవాలయంలో నంది చౌరస్తా వద్దగల నందీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించి అనంతరం భారీ ర్యాలీగా ఎంపీడీవో బయలుదేరి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా నిర్వహించిన నామినేషన్ ర్యాలీలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు పాల్గొన్నారు అనంతరం శీలం జయలక్ష్మి వేణుగోపాల్ లో మాట్లాడుతూ వార్డు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అను నిత్యం కృషి చేస్తున్నామని వార్డులో తాగునీటి పారిశుద్ధ్య వీధి దీపాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా వార్డులో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయించడం జరిగిందన్నారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడమే కాకుండా రేషన్ కార్డు లేని వారందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేయిస్తామని తెలిపారు నామినేషన్ కార్యక్రమంలో శీలం జయలక్ష్మి వేణుగోపాల్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు స్థానిక వార్డు ప్రజలు మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## లోహిత్ సాయి హాస్పటల్ లో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం




సిద్ధిపేట, జనవరి 30 (వుదయం ప్రతినిధి)లోహిత్ సాయి సూపర్ స్పెషాలటి హాస్పటిల్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ అమిరిశెట్టి , మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం లోహిత్ సాయి హాస్పటల్ ఆవరణలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు ప్రారంభించారు. ఈ శిబిరంలో మల్లారెడ్డి నారాయణ హాస్పటల్ వైద్యులు డాక్టర్లు శ్రీవల్లి, మహేష్ కుమార్, మేఘన, వినయ్ కుమార్ లు సుమారు 500 లకు పైగా రోగులను పరీక్షించారు. అందులో 160 మందికి యుఎస్జీ స్కాన్స్, 30 మందికి మమోగ్రఫి, 10 మందికి పాప్స్మియార్ , 120 2డి ఎ కోన్ మందికి ఇతర పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ భాస్కర్, మేనేజర్లు చంద్ర శేఖర్, శ్రీధర్, శ్వేత సంతోష్, రమేశ్, మల్లారెడ్డి నారాయణ మేనేజర్ మల్లారెడ్డి, పీఆర్వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్లను సజావుగా సాగే విధంగా చూడాలి...

### ఎన్నికల ప్రవర్తన నియమావాళిని పాటించాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్



జగిత్యాల జనవరి 30 (వుదయం ప్రతినిధి) రాయికల్ మున్సిపాలిటీలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పరిశీలించారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసి నామినేషన్ ఫారాలు రిజిస్టర్లను పరిశీలించారు ఆయా వార్డులకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు నామినేషన్ల స్వీకరణ స్క్రూటిని అప్పీళ్ల పరిష్కారం గుర్తుల కేటాయింపు పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి వెంట వెంటనే రోజు వారీగా టీ పోల్ యాప్ లో అప్ లోడ్ చేయాలన్నారు అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని వారి సందేహాలు నివృత్తి చేయాలన్నారు ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించుటకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు ఈ పరిశీలనలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఆధార్ సెంటర్ ఆపరేటర్స్ తో సమావేశం...

### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత




జగిత్యాల జనవరి 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత జిల్లాలోని ఆధార్ సెంటర్ ఆపరేటర్స్ తో సమావేశం నిర్వహించారు యుఐడిఎఐ నిర్దేశించిన రుసుములను మాత్రమే తీసుకోవాలని ఎవరైనా అధిక రుసుము తీసుకున్నచో కఠిన చర్యలు తీసుకోబడునని సూచించారు ఆధార్ ప్రైజ్ చార్ట్స్ అండ్ సైన్ బోర్డ్స్ ఉండాలని ఆధార్ నమోదు సవరణలు చేసే సమయంలో నిర్దేశించిన డాక్యుమెంట్లను మాత్రమే అప్లోడ్ చేయాలని సూచించారు యుఐడిఎఐ ఆఫీస్ నిర్వహించే ఎన్ సి ఈ ఏ ఆర్ సర్వే లో అందరూ పాల్గొని ఫిబ్రవరి 5 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు ఇట్టి సమావేశంలో జగిత్యాల జిల్లా ఈడీఎం మమత టిజిటిఎస్ డిఎం చేతన్ జిల్లాలోని ఆధార్ సెంటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్షత చూపొద్దు

- డేమియన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్
- వ్యాధిపై అవగాహన సదస్సు
- ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం




**నెల్లూరు (వుదయం ప్రతినిధి) జనవరి 30వ తేదీ** కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా), డేమియన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ లెప్రసీ డే (ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం) సందర్భంగా కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు మరియు పండ్లు, బిస్కెట్స్, స్వీట్లు పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డేమియన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ ఎస్.సతీష్ పాల్గొని మాట్లాడుతూ కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తులను వివక్షతతో చూడరాదని, వారి గౌరవాన్ని కాపాడాలని అన్నారు. డేమియన్ ఫౌండేషన్ అర్బన్ లెప్రసీ అండ్ టీబీ సెంటర్ ప్రాజెక్ట్ మేనేజర్ గా గత 32 ఏళ్లుగా సమాజానికి అందిస్తున్న అంకితభావంతో కూడిన ఉచిత సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసినారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (పీఎంపీ) లు పాత్ర అత్యంత కీలకమైనదని మేము గుర్తిస్తున్నామని. ఈలక్ష్యంలో మాతో భాగస్వాములు కావాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నామని కోరారు. కుష్టు వ్యాధి నివారణ మరియు చికిత్సలో మేము ఈ క్రింది ఉచిత సేవలను అందిస్తున్నామనిఅన్నారు. అనుమానిత కేసుల నిర్ధారణ మరియు పూర్తి స్థాయి యండిటి (మల్టీ–డ్రగ్ థెరపీ) చికిత్స. లెప్రసీ రియాక్షన్స్, మొండి పుండ్ల నిర్వహణలో ప్రత్యేక సంరక్షణ తీసుకుంటున్నామని, వైకల్యం ఉన్న రోగులకు ఉచిత పునర్నిర్మాణ శస్త్రచికిత్స, ఆసుపత్రిలో 24 పడకల సౌకర్యం కలదు, తీవ్రమైన సమస్యలు ఉన్నవారికి ఇక్కడ ఉండి చికిత్స పొందే సదుపాయం ఉందన్నారు. కేవలం వైద్యమే కాకుండా, రోగులు గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన సామాజిక, ఆర్థిక మద్దతును కూడా అందిస్తున్నామని అన్నారు.

### చర్మంపై స్పర్శ లేని మచ్చలు

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఐ. శాంతి మాట్లాడుతూ ప్రధానంగా కుష్టు వ్యాధి లక్షణాలలో చర్మంపై స్పర్శ లేని మచ్చలు, ముఖము, చెవులు, ఎద, వీపు మీద నొప్పి లేని బొడిపెలు, కనురెప్పలు కనుబొమ్మలు వాలిపోవడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, వాపులు, ముక్కదూలం అనిగిపోవుట గాని, గాలి ఆడకపోవడం గాని జరుగుతుందని, బొటనవేలు, చిటికెనవేలు, మనికట్టు పనిచేయకపోవడం, కాలి వేళ్ళు నేలకు రాసుకోవడం, పాదాలలో చెప్పులు జారిపోవడం, పాదాలు, చేతులపై బొబ్బలు పుండ్లు రావడం జరుగుతుందని, కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రీ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ఈ క్రిములు తుమ్మడం వలన, దగ్గడం వల్ల వ్యాప్తి చెందుతాయని, వ్యాధి లక్షణాలు కనిపించుటకు మూడు నుండి ఐదు సంవత్సరాలు పట్టవచ్చు అని అన్నారు. అనంతరం సరస్వతమ్మ అనే కుష్టు వ్యాధి బాధితరాలిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అక్కడ అడ్మిట్ అయిన రోగులకు పండ్లు, బిస్కెట్లు, స్వీట్స్ పంపిణీ చేసినారు. కార్యక్రమంలో ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అనుముల జయప్రకాష్, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, ఫిజియోథెరపిస్ట్ పీటర్ పాల్, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, శ్రీధర్ రావు, శంకర్రావు, అపర్ణ, పేట్రీషియా ప్రైమ్ రాజ్, భవాని, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### మున్సిపల్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట, జనవరి 30 (వుదయం ప్రతినిధి):** మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని శ్రీనివాస్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... లక్షెట్టిపేట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే పాలనలో కాంగ్రెస్ మార్క్ చూపిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోనే ప్రభుత్వ స్కూల్, కాలేజ్ నిర్మించి ఆదర్శంగా నిలిచామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంతో తెలంగాణ అభివృద్ధి బులెటిన్ లో ప్రథమంగా అవడం మనకు గర్వకారణమని తెలిపారు. అమృత్ పథకం,పలు రోడ్లకు ఇప్పటికే నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని వివరించారు. వచ్చే రెండేళ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని వెల్లడించారు. వెంకట్రావు పేట్ సోలార్ ప్లాంట్ తో మొదటి గ్రామంగా నిలుస్తుందన్నారు. ఇప్పటికే 4 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో సాగునీరు అందేలా ప్రణాళికలు రూపొందించామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. వచ్చే ఎన్నికలకు ఏడాది ముందే ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసి రాష్ట్రంలోనే అభివృద్ధి పరంగా నియోజకవర్గంను రెండవ స్థానంలో నిలపుతామన్నారు. సన్నబియ్యం, రేషన్ కార్డ్స్ ఇస్తూ ప్రజలకు అండగా ఉన్నామన్నారు. మెప్మా ఐకేపీ ద్వారా కోటి మంది మహిళలకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఇండస్ట్రియల్ పార్క్, ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్, దండేపల్లి లో పాలిటెక్నిక్ స్కూల్ తో పాటు పలు పాఠశాలల్లో ఇప్పటికే రూ. 45 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. తలసరి ఆదాయంలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉందని వెల్లడించారు. ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తల కష్టఫలితమే నేడు తాను ఎమ్మెల్యేగా ఉండటానికి కారణమని ప్రతి కార్యకర్తకు ధన్యవాదములు తెలిపారు. అంతేకాకుండా మున్సిపాలిటీ ప్రజలు తమ ఓటును కాంగ్రెస్ కు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి తనదే బాధ్యత అంటూ భరోసానిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గా దొంత అంజలి, వైస్ చైర్మన్ గా చల్లా నాగభూషణం, ఇతర వార్డ్ కౌన్సిల్ అభ్యర్థులను ప్రకటించారు. పలువురిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అందరికీ త్వరలోనే న్యాయం చేస్తుందని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఆరీఫ్, ఆర్ జీ పీ ఎస్ అధ్యక్షులు తిరుమార్తులు, ఆర్టీఏ మెంబర్ శ్రీనివాస్, సర్పంచ్ లు నలమెల రాజు, సత్యన్న, మున్సిపాలిటీలో పలు గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రానికి గర్వకారణం అనంత రాముడు

### ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ



**విజయవాడ జనవరి 30 వుదయం న్యూస్ బ్యూరో:–** వందే మాతరం అంశంపై భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ మరియు మైగోవ్ వేదిక ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాస రచన పోటీలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఏకైక విద్యార్థిగా ఎంపికై నల్లిబోయిన అనంత రాముడు జాతి గౌరవాన్ని పెంచారని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ తెలిపారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఇంటికి అనంతరాముడు వచ్చి తాను సాధించిన సర్టిఫికెట్ ను గద్దె అనురాధకు చూపించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ అనంత రాముడిని అభినందించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జాతీయ గౌరవం సాధించిన ఆంధ్ర లయోలా కళాశాల (ఎ ఎల్ సి) విద్యార్థి నల్లిబోయిన అనంత రాముడు రాష్ట్రానికి గర్వకారణం కొనియాడారు. ఈ పోటీలో దేశవ్యాప్తంగా దాదాపు 30,000 మంది విద్యార్థులు పాల్గొనగా, కేవలం 78 మందికి అవకాశం దక్కిందని అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కరే ఎంపిక కావడం అందులో విజయవాడ ఈస్ట్ నియోజకవర్గానికి చెందిన అనంత రాముడు ఈ ఘనత సాధించడం ఎంతో సంతోషకరమన్నారు. "దేశభక్తి, జాతీయ భావం విద్యార్థుల్లో ఎంత బలంగా ఉందో ఈ విజయం నిదర్శనంగా నిలుస్తోందని, ఇలాంటి యువ ప్రతిభావంతులే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతారని అనంత రాముడి విజయం రాష్ట్రంలోని విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది" అని అన్నారు.అనంత రాముడిని గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన జాతీయ కార్యక్రమాలకు ఆహ్వానించటం ఆంధ్రప్రదేశ్ కు లభించిన మరో గౌరవమని పేర్కొంటూ, అతని భవిష్యత్ విద్యా ప్రయాణానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని గద్దె అనురాధ తెలిపారు.



# నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) జనవరి 30వ తేదీ :** ఆత్మకూరు పట్టణంలోని నాలుగవ వార్డు పరిధిలో జేఆర్ పేట నందు విద్యుత్ సమస్యలను నివారించే క్రమంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారిని కలిసి ట్రాన్స్ఫార్మర్ మంజూరు కొరకు విజ్ఞప్తి చేయగా వారి సహకారంతో ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు స్థానిక నివాసి 20వ వార్డు కౌన్సిలర్ నూరా భాస్కర్ రెడ్డి తెలిపారు.. ఈ ప్రాంతంలో లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి వేగవంతంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన విద్యుత్ శాఖ ఏడీఈ చిన్నస్వామి నాయక్, పట్టణ ఏఈ జమీల బేగం ఇతర విద్యుత్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.. మొదట ట్రాన్స్ఫార్మర్ కు పూజ కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం ట్రాన్స్ఫార్మర్ ను ఏడీఈ చిన్నస్వామి నాయక్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను కొనసాగించారు. ఈ కార్యక్రమానికి వీధివాసులు హాజరయ్యారు.. తమ ప్రాంతంలోని లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు విద్యుత్ అధికారులకు వీరు ధన్యవాదాలు తెలిపారు.. ఏడీఈ చిన్నస్వామి నాయక్ మాట్లాడుతూ ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలోని సుమారు 150 ఇళ్లకు లో వోల్టేజ్ విద్యుత్ సమస్య తీరిందని త్వరలో పట్టణంలోని మరో మూడు ప్రాంతాలలో నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



# వేలాల గట్టు మల్లన్న గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

**జైపూర్,జనవరి 30(వుదయం విలేకరి):** జైపూర్ వేలాల గ్రామం గట్టు మల్లన్న ఆలయం గుట్ట మీద శుక్రవారం చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆధ్వర్యంలో 17వ గిరి ప్రదక్షిణ నిర్వహించారు.ఆరుద్ర నక్షత్రం సందర్భంగా చేపట్టిన గిరి ప్రదక్షిణ ఉదయం 9గంటలకు ప్రారంభం కాగా వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు సామూహిక శివనామస్మరణ మధ్య గిరి ప్రదక్షిణ వైభవంగా నిర్వహించారు.

# స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు



**ప్రొద్దుటూరు, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రాతః కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు ఉదయం 06 గంటలకు విశేషముగా గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉపదేవత మృత్యుంజయ మహా హోమములు జరిగినాయి. ఈ కార్యక్రమములో ఆలయ ఈ.ఓ. మరియు సహాయ కమిషనర్ జి.వెంకట సుబ్బయ్య ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా కార్యక్రమములు ఘనంగా పూర్తి చేశారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుల వేధింపులకు మహిళ ఆత్మహత్య

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**వేంసూరు జనవరి 30 (వుదయం ప్రతినిధి )**గురువారం ఫిర్యాదుదారుడైన ఉప్పతల రాంబాబు తండ్రి గోపయ్య అడసర్లపాడు గ్రామం తరచుగా ఉప్పతల నాగమణి బెల్టు షాపు వద్ద మద్యం కొనుక్కొని త్రాగుతూ ఉంటాడని అదే క్రమంలో నిన్న అనగా 29 న ఫిర్యాదుదారుడు నాగమణి బెల్టు షాపులో మద్యం కొనుక్కొని త్రాగి ఇంటికి వచ్చినందుకు ఫిర్యాదుదారుని భార్య ఉప్పతల భవాని వయస్సు 40 సంవత్సరములు బెల్టు షాపు నడుపుతున్న నాగమణి దగ్గరకు వెళ్లి తన భర్తకు మద్యం ఎందుకు అమ్ముతున్నావు అని మందలించి వచ్చినదని అట్టి విషయము దృష్టిలో పెట్టుకుని సాయంత్రం నాగమణి నాగమణి తల్లి సాయమ్మ పెద్దమ్మలు తిరుపతమ్మ జయమ్మ అనువారు వెళ్లి ఫిర్యాదుదారుని భార్య భవానీని తిట్టి అవమానపరిచినారని మనస్థాపం చెంది రాత్రి తన ఇంటి గదిలో ఉన్న దూలమునకు చీరతో ఉరి వేసుకుని చనిపోయినదని ఫిర్యాదు చేయగా సదరు నాగమణి సాయమ్మ తిరుపతమ్మ జయమ్మ ల పై ఎస్ఐ కవిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. బెల్టు షాపుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

# సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు సర్పంచ్ వినతి



**బెజ్జూర్ జనవరి 30 (వుదయం ప్రతినిధి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని మూగవెల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ రామ్మోహన్ రావు కు సర్పంచ్ కొడప శంకర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమాయక గిరిజనుల భూములను ధరణిలో సుగులను ఆసరా చేసుకొని దళారులు ఇబ్బంది పెడుతూ దశాబ్దాలుగా సాగు చేస్తున్న కాస్తు దారులను మోసం చేసి భూములను కబ్జా చేసి విక్రయాలు చేసినట్లుగా తెలిపారు. ఇలాంటి వాటిని ఉపేక్షించకుండా ఎవరి కబ్జాలో భూమి ఉంటుందో వారికి న్యాయం చేయాలని ముఖ్యంగా ఆదివాసి గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని తహసీల్దారును కోరినట్లు తెలిపారు. మూగ వెల్లి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘ సభ్యుల పుస్తకనిర్వాహన సమావేశాలు నిర్వహించుటకు గాను నూతన వివో భవనం కోసం ప్రభుత్వ స్థలాన్ని చూపించవలసిందిగా తాసిల్దారును కోరినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ చౌక ధరల దుకాణం నిర్వహణ కోసం అద్దె గదిలో అరకొర వసతులతో ప్రజలకు ఇబ్బందికరంగా చౌక ధరలను అందించడం జరుగుతుందని, వర్షాలు వచ్చిన పలుసార్లు ప్రభుత్వ రాయితీ బియ్యం తీసుకు వెళ్లడానికి ప్రజలు ఇబ్బంది పడుతుండగా చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. వీటి నుండి ప్రజలకు మేలు చేయడానికి ఉపయోగకరంగా నూతన చౌక ధరల దుకాణ భవనాన్ని నిర్మించుకుంటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించవలసిందిగా వినతి పత్రంలో తెలిపినట్లు సర్పంచ్ కొడప శంకర్ పేర్కొన్నారు. అనంతరం నాయబ్ తహసిల్దార్ భీమ్లా నాయక్ చేతులమీదుగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారుల కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఆలం సీతారాం, మాజీ సర్పంచ్ కడప లక్ష్మి తదితరులు ఉన్నారు.

# మొక్కు తీర్చుకున్న వైఎస్ఆర్సీపీ నాయకులు

### టీటీడీ లడ్డులో వాడే నెయ్యిలో ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో..



**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) జనవరి 31 తేదీ** ప్రస్తుత కూటమి ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూలో వాడే నెయ్యిలో జంతువుల యొక్క కొవ్వు కలిసిందని గత జగన్ గవర్నమెంట్ ఈ అపచారం చేసిందని నింద మోపడం జరిగింది. ఈ విషయమై సుప్రీంకోర్టు తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డులో వాడే నెయ్యి లో ఎలాంటి జంతువులు కొవ్వు కలవలేదని తీర్పు ఇవ్వడంతో ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ వైఎస్ఆర్సిపి శ్రేణులు ఆత్మకూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో టెంకాయలు కొట్టి ముక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు, పవన్ కళ్యాణలు భక్తులకు క్షమాపణలు చెప్పాలి ఆలయాల మెట్లు ఇప్పుడు శుభ్రం చేయాలి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కలియుగ వైకుంఠంలో వెలసి ఉన్న దేవదేవుడైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అపవాదు వచ్చేలా ప్రఖ్యాతి చెందిన లడ్డు ప్రసాదంలో వైఎస్సార్సీపీ పాలనలో లడ్డు తయారిలో జంతువుల కొవ్వు కలిపారని చేసిన ఆరోపణలు అసత్యమేనని సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లో తేటతెల్లం అయిందని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో శుక్రవారం రాత్రి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుప్రీంకోర్టు నియమించిన సిబిఐ ఛార్జిషీట్ ను స్వాగతిస్తూ ధ్వజస్తంభం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టారు. కూటమి పాలనకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఆలయం వెలుపల పార్టీ నాయకులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర విభాగం కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు ఏఎస్ పేట ఎంపీపీ బోయిళ్ల పద్మజారెడ్డి, న్యాయవాదుల విభాగం జిల్లా అధ్యక్షుడు నందా ఓబులేసులు విలేకర్లతో మాట్లాడారు. నాతన ధర్మానికి ప్రతినిధిని అని చెప్పుకొనే పవన్ కళ్యాణ్ అదే సనాతన ధర్మానికి అపవాదం వచ్చేలా ఆరోపణలు చేశారని, నిజాలు తెలిశాక ఇప్పటికైనా వెంకటేశ్వర స్వామి అలిపిరి మెట్లు శుభ్రం చేయాలని వారు పేర్కొన్నారు. మరోసారి ఆరోపణలు చేయకుండా వారిద్దరు ఫినాయిల్ తో నోరు శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనందెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరి పులిమి రమేష్ రెడ్డి, అనంతసాగరం మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, గడ్డం శ్రీనివాసులు రెడ్డి, షేక్ రహీం, మీరామొహిద్దీన్, మస్తాన్ వలీ, మాలకొండయ్య, తోడేటి మణి, కొప్పోలు వెంకటేశ్వర్లు, నందవరం ప్రతాప్, ప్రసాద్, కలాం, విష్ణువర్ధన్ రెడ్డి, బాలచెన్నయ్య, ఖాదర్ మస్తాన్, శ్రీనివాసులునాయుడు, తోడేటి అశోక్, గడ్డం దిలీప్, షారూక్, అశోక్, రవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మీరు హామీ ఇవ్వండి.. నెరవేర్చే బాధ్యత నాది!

### ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సమావేశంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం వుదయం బ్యూరో జనవరి 30**వార్డుల్లోకి వెళ్ళండి.. జనం సమస్యలను గుండెలకు హత్తుకోండి.. పరిష్కరిస్తామని గట్టిగా హామీ ఇవ్వండి.. వాటిని నెరవేర్చే బాధ్యత తనది" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం అభ్యర్థులకు స్పష్టం చేశారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో 32 వార్డుల అభ్యర్థులు, ఇన్–చార్జులతో శుక్రవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ... మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటే, ఏదులాపురం రూపురేఖలను మారుస్తానని మంత్రి చెప్పారు. అభివృద్ధిలో ఏదులాపురాన్ని రాష్ట్రానికే ఒక దిక్సూచిగా, ఆదర్శ మున్సిపాలిటీగా నిలబెట్టే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు.

నియోజకవర్గ అభివృద్ధిలో ఏదులాపురాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులోనూ తాను స్వయంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తానని వెల్లడించారు. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, దూకుడుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వార్డు, జోనల్ ఇన్–చార్జులు, అభ్యర్థులు సమన్వయంతో ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను వివరిస్తూనే, అభివృద్ధి పట్ల వారికున్న నిబద్ధతను చాటిచెప్పాలన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు.

# ఒక ఊరికే లీడర.. ఆ లీడర్ పని గోవిందా!

### పెత్తనం పలుకుతున్నా.. పట్టించుకునే ఊరు కరువే

**జైపూర్, జనవరి 30(వుదయం విలేకరి)** జైపూర్ మండలంలో ఉన్న ఒకే ఒక్క గ్రామానికి పరిమితమైన నాయకత్వం కలిగిన వ్యక్తి, తాను మాత్రం అన్ని గ్రామాలకు నాయకుడినని భావిస్తూ పెత్తన ధోరణితో ముందుకెళ్తున్న తీరు ఇప్పుడు మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాటల్లో మాత్రం పెద్ద లీడర్... చేతల్లో మాత్రం ఖాళీ హస్తమే అన్న విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక్క ఊరిలోనే ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన ఆ నాయకుడు, ఇతర గ్రామాలపై కూడా ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నించడం హాస్యాస్పదంగా మారుతోందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏ ఊరిలో అడుగు పెట్టినా అక్కడి ప్రజలు పట్టించుకోని పరిస్థితి నెలకొనడంతో, అతని రాజకీయ ప్రభావం క్రమంగా క్షీణిస్తున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాను ప్రజలతో మాట్లాడే సంస్కారం లేదు కానీ వాళ్లపై మాటలతో విరుచుకు పడడం వాళ్లు చెప్పేది వినకుండా నేను చెప్పిందే మీరు వినాలి అనడంపై పూర్తిగ విఫలమవడం అతనిపై ప్రజల్లో నమ్మకం పూర్తిగా కోల్పోయిందని తెలుస్తోంది. ఒకప్పుడు తన వెంట నడిచిన కార్యకర్తలే ఇప్పుడు దూరం అవుతున్నారు, గ్రామ రాజకీయాల్లో నాయకత్వం అనేది పెత్తనం కాదని, సేవ అని గ్రహించని నాయకులకు ఇదే గతి అంటూ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఒక్క ఊరినే నడిపించలేని వ్యక్తి అన్ని ఊర్లకు నాయకుడినని చెప్పుకోవడం ప్రజాస్వామ్యానికి అవమానమని పలువురు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, మాటల మంటలు మాత్రమే మిగిలి.. పని మాత్రం గోవిందా అయిన ఈ నాయకుడి రాజకీయ భవితవ్యంపై అనుమానాలు మేఘాల్లా కమ్ముకుంటున్నాయి. రానున్న రోజుల్లో ప్రజలు ఎవరి వెంట నిలబడతారో, ఎవరి పెత్తనాన్ని తిరస్కరిస్తారో కాలమే నిర్ణయించాల్సి ఉంది.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి

**మధిర జనవరి 30, (వుదయం ప్రతినిధి )** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అహింసను ఆయుధంగా,సత్యాన్ని మార్గంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. వారి జీవితం మనకు ధైర్యం,సహనం, మానవత్వం నేర్పిన అమూల్యమైన పాఠమని, గాంధీ ఆదర్శాలను మన జీవితాల్లో ఆచరించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పులిబండ్ల చిట్టిబాబు,పత్తిపరపు సంగయ్య, ఆవుల కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్,జింకల కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్,మైలవరపు చక్రి, గౌసుద్దీన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి తదితరులు పాల్గొన్నారు

# అక్కపై తమ్ముడు,అతని భార్య విచక్షణ రహితంగా దాడి

### న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు

**బయ్యారం, వుదయం ,జనవరి 30 :** బయ్యారం మండలంలో రోజు రోజుకి కుటుంబ బంధాలు,బంధుత్వాలు మంట కలిసి పోతున్నాయి.అలాంటి సంఘటనే మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన వల్లేపల్లి పద్మ తన తల్లి దండ్రులు కొల్ల విజయ,సుశీల ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు.బ్రతికున్నన్ని రోజులు తమ కూతుళ్ళే సర్వసం అనుకుని జీవించిన దంపతులు వారు కనుమూసేసరికి, కొడుకు ప్రత్యక్షమయ్యాడు.ఈ నెల 29న అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఉండగా తన తమ్ముడు కొల్లా పూర్ణచంద్రరావు అతని భార్య అజిత ఇద్దరు కలిసి ఆమెపై విచక్షణ రహితంగా దాడి చేసినట్లు బాధితురాలు వల్లేపల్లి పద్మ తెలిపారు. ఇంట్లో ఉండొద్దని ఇంటి సామాన్లన్నీ బయటపడవేసి చేతులు కాళ్లు విరిచి విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు.ఈ దాడిలో పక్కటెముకలో కనపడని గాయాలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.

గతంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నట్లు,ఈ దాడి మరింత కుంగదీసిందని,భర్తకు దూరమై 42 సంవత్సరాలు తల్లిదండ్రుల వద్దనే జీవన జీవనం సాగిస్తున్న ఆమె పట్ల తమ్ముడు కర్కషంగా వ్యవహరించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది.తన తండ్రి చనిపోయే ముందు ఎవరికి ఎంతెంత ఇవ్వాలో ఆస్తి పంపకాల్లో వీలునామా రాసి పరమపదించారని దాని ప్రకారమే నడుచుకుంటానని,నాపై దాడి చేసిన వారి పట్ల చట్టపరంగా శిక్షించాలని వేడుకుంది.దీనిపై దాడి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**బయ్యారం, వుదయం,జనవరి 30 :** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన భవనాలు ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలను మంజూరు చేస్తుందని కోటగడ్డ సర్పంచ్ కాయం వరలక్ష్మి అన్నారు.బయ్యారం మండలం కోటగడ్డ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్,ఉపసర్పంచ్ సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు.ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రోడ్లు మెరుగుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేధా శ్రీనివాస్,వార్డు సభ్యులు సిరిగద్దె సందీప్,కాయం వెంకన్న,ఎర్రిపోతుల కుమార్, కాయం బుజ్జమ్మ, పసనాడి శిరీష, దొంతు పురుషోత్తం, సూరబాక అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



“కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో నేను జరిపిన సమావేశంలో ఎవరు ఏమి మాట్లాడారనే దానిపై కల్పిత కథనాలను నేను చదువుతున్నాను. ఆ గదిలో మేము ముగ్గురం మాత్రమే ఉన్నామని, మాలో ఎవరూ మీడియాతో అంత వివరంగా మాట్లాడలేదని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. నేను బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు మాత్రమే నా అధికారిక వ్యాఖ్యలు; మిగతాదంతా కేవలం ఊహాగానాలే. ప్రామాణిక రిపోర్టింగ్‌కు చెడ్డపేరు తెచ్చే ఇటువంటి బాధ్యతా రహిత జర్నలిజాన్ని నేను ఖండిస్తున్నాను.”

- కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్

## వేమన పద్యం

ఉప్పులేని కూర హీనంబు రుచులకు
పప్పులేని తిండి ఫలములేదు
యప్పులేనివాడె యధిక సంపన్నుడు
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# యు జి సి ఉత్తర్వుల పేచీ

సామాజిక వైరుధ్యాలు భగ్గుమని, శాంతిని బలితీసుకోకుండా చూసేందుకు తీసుకొనే చర్యలను మెచ్చుకొని తీరాలి.అయితే ఆ వైరుధ్యాలు ఎల్లకాలం కొనడగడానికే ఆ చర్యలు తోడ్పడితే అంతకంటే బాధ కలిగించే అంశం మరొకటి ఉండదు. వైరుధ్యాల నిప్పుల కుంపటిని ఆర్పకుండా, చన్నీళ్ళ చిలకరిపుల వంటి చర్యలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండకపోగా భవిష్యత్తులో అవి మరింత ప్రబలే ప్రమాదం పొంచి ఉంటుంది.ఉన్నత విద్యా సంస్థలలో సమానత్వ సాధనకు ఉద్దేశించి అమలుపర్చడానికి విశ్వావిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ ) జారీ చేసిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు నిలుపుదల చేయడం పట్ల దాదాపు అన్ని రాజకీయ పక్షాలు హర్షం వ్యక్తం చేశాయి. సుప్రీం ఉత్తర్వులు సామాజిక ఉద్రిక్తతలను శాంతపరుస్తాయని, వాటికి ఆస్కారం లేకుండా చేస్తాయని అభిప్రాయపడ్డాయి. ఒబిసి విద్యార్థి సంఘం మాత్రం సుప్రీం ఉత్తర్వులను వ్యతిరేకించింది.కులం, మతం, లింగం,అంగవైకల్యం ప్రాతిపదికగా చూపే వివక్షను, చిన్నచూపును హరించి ఉన్నత విద్యా సంస్థల విద్యార్థుల మధ్య సమభావన నెలకొల్పడం లక్ష్యంగా యూజీసీ ఒక ప్రత్యేక బిల్లు తెచ్చింది. వివక్ష పై ఎస్ సి, ఎస్ టి, బి సి విద్యార్థుల నుంచి వచ్చే ఫిర్యాదుల విచారణకు కమిటీలు, పర్యవేక్షణ బృందాలు, హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలని అందులో నిర్దేశించింది. దీనితో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ విశ్వవిద్యాలయాలలో అగ్రవర్ణ విద్యార్థుల నిరసన వెల్లువెత్తింది. ఈ బిల్లువల్ల అగ్రవర్ణ విద్యార్థులపై ఎదురు వేధింపులు జరుగుతాయని ఆందోళన వ్యక్తమైంది.యుజిసి ఉత్తర్వులు అగ్రవర్ణ, జనరల్ కేటగిరీ విద్యార్థులకు రక్షణ లేమిని సృష్టిస్తున్నాయనే ప్రచారం జరిగింది. అందుచేత సుప్రీం కోర్టు స్టే పై పాలక వర్గాల నుంచి హర్షం వ్యక్తమైంది. దేశం లో కులం , కుల వివక్ష, స్త్రీలపై వేధింపులు అనేవి కఠోర వాస్తవాలు. వీటిని తొలగించడానికి క్రమక్రమంగానైనా చర్యలు తీసుకోకపోతే సమసమాజం ఏర్పడడం కష్టతరం. యు జి సి ఉత్తర్వులు ఆ దిశగా ప్రభావవంతమైనవి. అన్నివర్గాల ఓట్ల మీద దృష్టితో, అగ్రవర్ణాలను వ్యతిరేకం చేసుకోరాదనే చూపుతో రాజకీయ పార్టీలు సుప్రీం కోర్టు స్టే ని కొనియాడి ఉండవచ్చు. సుప్రీం కోర్టు జోక్యం దేశ సాంస్కృతిక ఐక్యతను, సనాతన విలువలను కాపాడడంలో గణనీయమైన పాత్రను పోషిస్తుందని x లో ముందు పోస్ట్ చేసిన ఒక కేంద్రమంత్రి ఆ తర్వాత దానిని ఉపసంహరించారని వార్తలు వచ్చాయి.ఇది ప్రత్యేకించి గమనించదగినది. కింది వర్గాలపై అగ్రవర్ణ సనాతన సమాజం సాధించిన విజయంగా ఆ బిజెపి మంత్రి భావించరన్న మాట. దీనిని గమనిస్తే స్టే సమాజంలోని హెచ్చు తగ్గులను సరి చేయరాదని గట్టిగా కోరుకొంటున్న వారిని సంతృప్తి పరుస్తున్నదని అనుకోవలసి ఉన్నది. ఉన్నత విద్యాలయాల్లో బలహీన వర్గాల విద్యార్థుల పై వివక్ష అంతం కాగలదనే ఆశలకు ఇప్పట్లో ఆస్కారం లేదనే భావన .కలుగుతుంది.ఘర్షణల తో కూడిన వాతావరణం తల ఎత్తకుండా చూడడం మంచిదే కాని ఆ పేరిట వివక్ష మీద చేయి పడరాదని అనడం సమంజసమా? అనే ప్రశ్న కలవరపరుస్తుంది.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# గవర్నర్ల వాకౌట్లు : గతి తప్పిన వ్యవస్థ

కుక్క మనిషిని కరిస్తే సాధారణం, అదే మనిషి కుక్కను కరిస్తే పెద్ద వార్త. జర్నలిజం విద్యార్థులకు చెప్పే ఉదాహరణ ఇది. అదే మాదిరి చట్టసభల నుంచి ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు వాకౌట్ చేయటం పెద్ద వార్త కాదు, కానీ గవర్నర్లు అదే పని చేస్తే సంచలనం. కానీ మన మీడియా చర్మాలు మొద్దుబారటంతో దాని గురించి పెద్దగా పట్టించుకోవటం లేదు. పెద్దన్న నరేంద్రమోడీ పైనుంచి గమనిస్తున్నారన్న భయంతో రాజ్యాంగ పరిరక్షణకు మద్దతుదార్లం అని చెప్పుకొనే వారు కూడా గొణుగుతున్నారు తప్ప నోరు విప్పటం లేదు. మన దేశంలో అపహాస్యం పాలైన వాటిలో గవర్నర్ల వ్యవస్థ ఒకటి. తొలిసారిగా 1959 జూలై 31న రాష్ట్రగవర్నర్ సిఫార్సుతో ఆర్టికల్ 356ను ఉపయోగించి ఎన్నికలలో కేరళలో ఇఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలో అధికారానికి వచ్చిన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దు చేశారు. భూ సంస్కరణల చట్టం తెచ్చి అమలు జరిపేందుకు పూనుకున్న కారణంగా అక్కడ ఉన్న అన్ని రకాల కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులు ఏకమై విమోచన సమరం పేరుతో సాగించిన ఆందోళనను సాకుగా చూపి అక్కడ శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడిందనే సాకుతో ఆ దుండగానికి పాల్పడ్డారు. నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పెద్దలే సదరు ఆందోళన వెనుక ఉన్నారు. ఆ తరువాత పశ్చిమ బెంగాల్‌లో సిపిఐ(ఎం) నాయకత్వాన ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం బలనిరూపణకు సిద్ధం అవుతున్న తరుణంలో గవర్నర్ ధరమ్ వీర అధర్మంగా వ్యవహరించి ఆ ప్రభుత్వ రద్దుకు సిఫార్సు చేయటంతో రాష్ట్రపతి పాలన విధించారు. నాటి నుంచి నేటి వరకు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీని వ్యతిరేకించే పార్టీలు రాష్ట్రాలలో అధికారానికి వస్తే గవర్నర్ల ద్వారా కుట్రలు, కూలదోయించటంలో ఎవరూ తక్కువ తినలేదు, 2014 నుంచి మోడీ సర్కార్ నియమించిన గవర్నర్లు బరితెగించి వ్యవహరిస్తున్నారు. పార్టీ ఏజంట్ల మాదిరి గవర్నర్లు వ్యవహరిస్తున్నారని, ఎన్నికైన ప్రభుత్వాల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా వ్యవవరిస్తున్నారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విమర్శించారు. చట్టసభలను ఉద్దేశించి ఏడాది ప్రారంభంలో గవర్నర్లు ప్రసంగించాల్సిన అవసరం లేకుండా రాజ్యాంగ సవరణ చేయటమే పరిష్కారమని, ఇతర పార్టీలతో కలసి దీని గురించి రానున్న పార్లమెంటు సమావేశాలలో లేవనెత్తుతామని చెప్పారు. జనవరి 22(2026)న కర్ణాటక గవర్నర్ తహ్వార్‌చంద్ గెహలట్ కేవలం కొన్ని పేరాల ప్రసంగాన్ని మాత్రమే చదివి మిగతాది వదలి ఉభయ సభల సమావేశం నుంచి వాకౌట్ చేశారు.గవర్నర్‌తో పాటు ప్రతిపక్ష బిజెపి, జెడిఎస్ సభ్యులు కూడా అనుసరించారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ ప్రసంగాన్ని రాష్ట్ర మంత్రివర్గం తయారు చేస్తుందన్నది తెలిసిందే. దానిలో పదకొండు పేరాలను చదివేందుకు గవర్నర్ నిరాకరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని బదులు ఒక స్కీమును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఆ ప్రసంగంలో విమర్శించారు. ఇలాంటివే మరికొన్ని ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 176, 163 ప్రకారం రాష్ట్ర మంత్రివర్గం తయారు చేసిన ప్రసంగాన్ని విధిగా చదవటం తప్ప గవర్నర్‌కు మరొక అవకాశం లేదని, తన స్వంత అభిప్రాయాలను దానిలో చొప్పించే అధికారం లేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య గవర్నర్ చర్యను ఖండించారు. అంతకు ముందు తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి కూడా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే భాగాలు ఉన్నందున అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగంలో కొన్ని భాగాలను వదలి, కొన్నింటిని తాను చేర్చి చదివారు.తాము సూచించిన భాగాలను చేర్చకుండా ప్రసంగాన్ని రూపొందించారని లోక్‌భవన్ పేర్కొన్నది. కేరళకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ ద్రవ్యవిధానాన్ని, అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్రవేయని గవర్నర్ చర్యను విమర్శిస్తూ రాసిన భాగాలను గవర్నర్ విస్మరించినట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ చెప్పారు. అనవసరమైన, ఆధారం లేని అంశాలు మంత్రివర్గం రూపొందించిన ప్రసంగంలో ఉన్నాయని, వాటిని తొలగించాలన్న తమ సూచనను పట్టించుకోకుండా రెండవ సారి కూడా తొలి ముసాయిదానే పంపారని గవర్నర్ కార్యాలయం ఆరోపించింది. ఏ అంశం అవసరమో కాదో నిర్ణయించే విచక్షణ అధికారం గవర్నర్‌కు లేదు. అయితే గవర్నర్ ఏమి ప్రసంగించినప్పటికీ అసెంబ్లీ రికార్డులలో



మంత్రివర్గం రూపొందించిన ప్రసంగపాఠమే ఉండాలని ప్రభుత్వం కోరింది. గతంలో మాదిరే మంత్రివర్గం తయారు చేసినదే రికార్డులలో ఉంటుందని స్పీకర్ ఎఎన్ షంషీర్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ చర్య, విధానాలనే కాదు తొలిసారిగా గవర్నర్ చర్యను కూడా పశ్చిమబెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ మంత్రివర్గం రూపొందించిన ప్రసంగంలో విమర్శించింది.1967లో ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టిన తరువాత 1969లో ఎన్నికలు జరిపారు. తిరిగి వామపక్షాలతో కూడిన ఫ్రంట్ అధికారంలోకి వచ్చింది. అప్పుడు రూపొందించిన ప్రసంగంలో గవర్నర్ చర్యను తప్పు పట్టింది. తన చర్యను తానే విమర్శించినట్లు అవుతుంది గనుక ఆ పేరాను చదివేది లేదని ధరమ్ వీర తిరస్కరించారు. తరువాత కూడా బెంగాల్లో పునరావృతమైంది. గవర్నర్ బిడి పాండేను బంగ్లా డామన్ పాండే( బెంగాల్‌ను నాశనం చేస్తున్న పాండే)గా వామపక్షాలు వర్ణించాయి.1984లో గవర్నర్ ఏపి శర్మ కొల్‌కతా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా తాను ఎంపిక చేసిన వ్యక్తిని తప్ప రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జాబితా నుంచి నియమించేందుకు తిరస్కరించారు.ఇలాంటి అనేక చర్యలకు పాల్పడుతుండటంతో గవర్నర్ కార్యక్రమాలను బహిష్కరించాలని వామపక్ష సంఘటన నిర్ణయించింది. గవర్నర్ పదవిని రద్దు చేయాలని సర్కారియా కమిషన్‌కు నివేదిక పంపింది.2007లో నందిగ్రామ్ హింసాకాండ సందర్భంగా గవర్నర్ గోపాలకృష్ణ గాంధీ (మహాత్మా గాంధీ మనవడు) ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడారు. ఈ దొంకతిరుగుడెందుకు ప్రత్యక్ష రాజకీయాల్లో ప్లాంటే పోతుందిగా అని అప్పుడు సిపిఐ(ఎం) నేతలు గడ్డిపెట్టారు. అప్పుడు ప్రతిపక్ష నేతగా గవర్నర్‌ను సమర్థించిన మమతా బెనర్జీకి తరువాత బిజెపి నియమించిన గవర్నర్లు అదేపని చేస్తే భగ్గుమన్నారు, కొంత మందికి అంతే, తమదాకా వస్తే తప్ప తత్వం బోధపడదు. తరువాత కాలంలో ఉపరాష్ట్రపతి పదవికి ఎంపికై అర్ధంతరంగా రాజీనామా చేసిన బిజెపి అసంతృప్త నేత జగదీప్ థంకడ్ బెంగాల్ గవర్నర్‌గా ఉన్నపుడు బహిరంగంగానే పరస్పర విమర్శలు చేసుకున్నారు. మనదేశంలో గవర్నర్లను మూడు తరగతులుగా చూడాలి. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత 1967వరకు, ఆ తరువాత వ్యవహరించిన తీరులో స్పష్టంగా దిగజారుడు కనిపిస్తుంది. బ్రిటీష్ వారి కాలంలో గవర్నర్ అంటే ప్రభుత్వ ప్రతినిధి, సర్వాధికారి. మనదేశంలోని ప్రోవిన్స్‌లకు అధిపతులుగా ఉన్నారు.ప్రజాప్రభుత్వాలు లేవు, స్వాతంత్ర్యానికి ముందు 1935 నుంచి పరిమితంగా ప్రావిన్సు(రాష్ట్ర) ప్రభుత్వాల ఏర్పాటుకు అవకాశమిచ్చినా వాటికి పెద్దగా అధికారాలు లేవు, గవర్నర్లే సర్వస్వం. తరువాత రెండు దశాబ్దాలలో దేశంలో ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలే లేవు(1957లో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తప్ప, దాని గురించి ముందే చెప్పుకున్నాం) గవర్నర్లుగా నియమితులైనవారు స్వాతం త్ర్య ఉద్యమంలో పాల్గొన్న తరం వారే అత్యధికులు కనుక రాజ్యాంగ విలువలను పాటిం చారు. గవర్నర్ల గురించి జనానికి పెద్దగా తెలియదంటే అతిశయోక్తి కాదు. తొలిసారిగా కాంగ్రెస్ అనేక రాష్ట్రాలలో ఓడిపోయిన 1967 నుంచి ఇప్పటి వరకు చూస్తే రాజకీయ పార్టీలలో తమకు పోటీగా వస్తున్నారని పక్కకు తప్పించిన నేతలు, సామాజిక సమీకరణల్లో భాగంగా కొందరిని గవర్నర్‌లుగా నియమిస్తున్నారు. వారు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉంటే వారి చేత నియమాకాలు పొందినవారు కావటంతో పార్టీల ఏజంట్లుగా సిగ్గువిడిచి ప్రవర్తిస్తున్నారు. రాజ్యాంగాన్ని రచించే సమయంలో గవర్నర్ల వ్యవస్థ గురించి పెద్ద చర్చే జరిగింది. గవర్నర్లు వద్దని, కావాలని వాదించిన వారు ఉన్నారు. రాజీమార్గంగా రాష్ట్రంలో రాజ్యాంగ అధిపతిగా గవర్నర్‌ను ఏర్పాటు చేస్తూ మంత్రివర్గ సలహామేరకు పని చేయాల్సి ఉంటుందని పరిమితి విధించారు. ఇదే సమయంలో కొన్ని విచక్షణాధికారాలను కూడా కల్పించారు. ఇప్పుడు ఆ పేరుతో అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడుతున్నారు. అయితే ఎస్ఆర్ బొమ్మయ్- కేంద్ర ప్రభుత్వ కేసులో సుప్రీం కోర్టు ఒక ముఖ్యమైన తీర్పు ఇచ్చింది. గవర్నర్ల చర్యలు కోర్టు సమీక్షలకు లోబడి ఉంటాయన్నదే అది.దానికి అనుగుణంగానే కొన్ని రాష్ట్రాలు సుప్రీం కోర్టును ఆశ్రయించి గవర్నర్ల చర్యలను సవాలు చేశాయి.అడ్డగోలుగా ఆర్టికల్ 356ను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయకూడదని, గవర్నర్లు రాజ్యాంగ నిబంధనలను పాటించాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. తరువాత 2005లో రామేశ్వర ప్రసాద్-కేంద్ర ప్రభుత్వ వివాదంలో గవర్నర్ల విచక్షణ అధికారం,రాష్ట్ర అసెంబ్లీ పనివిధానం గురించిన అంశం ముందుకు వచ్చింది. బీహార్ ముఖ్యమంత్రి అసెంబ్లీని లాంఛనంగా రద్దు చేయకముందే గవర్నర్ అసెంబ్లీ రద్దు, రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేశారు. ఉత్తరాఖండ్‌లో తలెత్తిన రాజకీయ సంక్షోభంలో గవర్నర్ జోక్యం చేసుకున్నారు. కేంద్రం-రాష్ట్రాల మధ్య వారధిగా ఉండాల్సిన గవర్నర్లు కేంద్ర పాలకపార్టీ ఏజంట్లుగా తయారయ్యారు.1984లో తెలుగుదేశం పార్టీలో తలెత్తిన సంక్షోభంలో గవర్నర్‌గా ఉన్న రామ్‌లాల్ ఎన్‌టి రామారావు ప్రభుత్వాన్ని కూలదోసి నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా చేసిన సంగతి తెలిసిందే. ఈ చర్యకు నిరసనగా తలెత్తిన ప్రజానిరసనతో తిరిగి ఎన్‌టిఆర్‌ను ముఖ్యమంత్రిగా ప్రతిష్టించాల్సి వచ్చింది. ఇలాంటి పరిణామం మరేరాష్ట్రంలోనూ జరగలేదు. సుప్రీం కోర్టు 2025 ఏప్రిల్ ఎనిమిదిన మైలురాయిగా నిలిచే తీర్పునిచ్చింది. తమిళనాడు ప్రభుత్వం ఆమోదించిన పది బిల్లులకు ఆమోదముద్ర వేసేందుకు తిరస్కరించటం గవర్నర్ రాజ్యాంగవిరుద్ధ చర్య అని ప్రకటించింది. తమిళనాడు ప్రభుత్వం 2020 నవంబరు నుంచి 2023 ఏప్రిల్ మధ్య పదమూడు బిల్లులను ఆమోదించగా వాటిలో పదింటిని ఆమోదించకుండా, తిప్పి పంపకుండా గవర్నర్ తనదగ్గరే అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ప్రకారం గవర్నర్లకు నాలుగు అవకాశాలు ఉన్నాయి. ఒకటి బిల్లులకు ఆమోదం తెలపటం, ఆమోదం నిలిపివేయటం, ద్రవ్య బిల్లుతప్ప ఇతర వాటిని తిరిగి పరిశీలించాలని కోరటం,తిరిగి వచ్చిన వాటిని ఆమోదించటం, రాష్ట్రపతి ఆమోదానికి పంపకుండా నిలిపివేయటం. అయితే ఆ నిబంధనలో ఎటూ తేల్చకుండా ఎంత కాలం కొనసాగించవచ్చు అన్నది ఎక్కడా లేదు. దాన్ని అవకాశంగా తీసుకొని గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారు.తమిళనాడు గవర్నర్ చర్య ఉద్దేశ్య పూర్వకంగా బిల్లులను అడ్డుకున్నట్లున్నదని, రాజ్యాంగ పద్దతిని ఉల్లంఘించటమే అని కోర్టు పేర్కొన్నది. ఎలాంటి మార్పులు లేకుండా రెండవసారి పంపిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపకుండా ఉండటం తగదని, నిలిపివేయకూడదని రాజ్యాంగం పేర్కొన్నదని విధిగా పంపాలని పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యకు గవర్నర్ రవి పాల్పడ్డారని స్పష్టం చేసింది. బిల్లు వచ్చిన నెలరోజుల్లో ఆమోదం తెలపాలి, ఆమోదం తెలపని వాటిని కారణం తెలుపుతూ మూడు నెలల్లోగా తిప్పి పంపాలి.రెండవసారి వచ్చిన బిల్లుకు నెలరోజుల్లో ఆమోదం తెలపాలి, మూడు నెలలకు మించి బిల్లులను నిలిపివేయరాదు. ఆర్టికల్ 201ప్రకారం రాష్ట్రపతి కూడా నిరవధికంగా ఆమోదం నిలిపివేయరాదు. ఒకవేళ బిల్లు రాజ్యాంగవిరుద్ధంగా ఉందనకుంటే రాష్ట్రపతి దాని గురించి తప్పనిసరిగాకపోయినప్పటికీ సుప్రీం కోర్టు సలహాను కోరవచ్చు అని కూడా కోర్టు చెప్పింది.ఈ తీర్పులు వచ్చిన తరువాత కూడా గవర్నర్లు మంత్రివర్గం రూపొందించిన ప్రసంగాలకు బద్దులై ఉండకుండా స్వంతపైత్యాలను జోడించటం చూస్తున్నాం. అందువలన ఈ అంశంపై కూడా రానున్న రోజుల్లో రాష్ట్రాలు మరోసారి సుప్రీం కోర్టు తలుపు తట్టటం మినహా మరొక మార్గం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను నీరుగార్చేందుకు క్షణ క్షణం ప్రయత్నిస్తున్న బిజెపి చర్యలను అడ్డుకొనేందుకు అటు న్యాయవ్యవస్థను ఆశ్రయించటంతో పాటు వ్యతిరేకంగా ప్రజాసమీకరణ కూడా అవసరం.



ఎం కోటేశ్వరరావు
8331013288

## జాతర



ఆదివాసుల జాతర
అద్భుతమైన జాతర
జనపదుల జాతర
జగమెరిగిన జాతర
మా మేడారం జాతర ....

కాకతీయ ప్రతాపరుద్రునితో
అలు పెరిగిన పోరాట పటిమతో
యుద్ధభూమిలో అదృశ్యమై
అడవి తల్లిగా మారి
అందరి పూజలు అందుకుంటున్న జాతర...

కొండకోనలలో
కుంకుమ భరణిగా కనువిందు చేసి
కాంతులని వెదజల్లే మాతగా
ముచ్చటగా మేమంతా
రెండేళ్లకొకసారి జరుపుకునే జాతర....

జంపన్న వాగులో
జలకాలాటలలో
పిల్లా పెద్ద తన్మయత్వంలో
తనువులు మనుసులు
పవిత్రం చేసుకునే జాతర....

ప్రపంచమంతా ఒక్కటైనట్లు
అంబరాన్నంటే భక్తి భావం
ఎడ్లబండ్ల పై ప్రయాణాలు
చెట్ల కింద భోజనాలు
మన వనదేవత దీవెనలతో వేదికైన జాతర....

బెల్లాన్ని బంగారంగా
భావించి సమర్పిస్తే
బంగారం లాంటి
భవిష్యత్తు నిచ్చే తల్లులుగా
సమ్మక్క సారలమ్మలు
కొలువై మా కలలను తీర్చే
జాతర...

మైమరిచిపోయే జాతర
మా మేడారం జాతర



డా.వీణ మడపతి
9885585565

# కన్నుమూసి తెరిచేలోగా కనుమరుగు

వాహనాల సాంకేతిక స్థితి కూడా ఒక ప్రధాన అంశం. సరైన నిర్వహణ లేకపోవడం వల్ల బ్రేక్ ఫెయిల్యూర్, టైరు పేలడం, లైట్లు పనిచేయక పోవడం వంటి కారణాలతో జరిగే ప్రమాదాలు గణనీయంగా ఉన్నాయి. వాణిజ్య వాహనాల్లో ఓవర్ లోడింగ్ వల్ల జరిగే ప్రమాదాలు సుమారు 10 శాతం వరకు ఉంటున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. డ్రైవర్లకు సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల నిద్రలేమి, అలసట కారణంగా జరిగే ప్రమాదాలు ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎక్కువగా నమోద వుతున్నాయి. రోడ్డు ప్రమాదాల పూర్వాపరాలను పరిశీలిస్తే, వాహనాల సంఖ్య వేగంగా పెరుగుతుండటం ఒక కీలక అంశం. గత రెండు దశాబ్దాల్లో దేశంలో నమోదైన వాహనాల సంఖ్య మూడు నుంచి నాలుగు రెట్లు పెరిగింది.

రోడ్డు ప్రమాదాలు నేటి భారత సమాజంలో అత్యంత తీవ్రమైన ప్రజా సమస్యగా మారాయి. ఇవి కేవలం ఒక్క వ్యక్తి లేదా ఒక కుటుంబానికి మాత్రమే సంబంధించిన విషాదాలు కావు; సమాజం మొత్తాన్ని ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా దెబ్బతీసే విపత్తులు. అభివృద్ధి, సాంకేతిక పురోగతి, వాహనాల సంఖ్య పెరుగుదల ఒకవైపు జరుగుతుండగా, భద్రతా సంస్కృతి మాత్రం అదే స్థాయిలో పెరగక పోవడమే రోడ్డు ప్రమాదాల తీవ్రతకు మూల కారణంగా మారింది. ప్రతి రోజు జరిగే ప్రమాదాలు మనకు అలవాటుగా మారిపోవడం ఈ సమస్య ఎంత లోతుగా వేళ్లూనుకు పోయిందో సూచిస్తోంది. గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారు ఐదు లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారిక నివేదికలు చెబుతున్నాయి. వీటిలో దాదాపు ఒకటిన్నర లక్షల మంది ప్రాణాలు కోల్పోతుండగా, లక్షల మందికి పైగా గాయాలపాలవుతున్నారు. అంటే సగటున ప్రతి గంటకు దాదాపు 17 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారన్న మాట. ప్రపంచంలో రోడ్డు ప్రమాద మరణాల్లో భారత్ ముందున్న దేశాల్లో ఒకటిగా ఉండటం అత్యంత ఆందోళనకరం. మరణించిన వారిలో సుమారు 60 శాతం మంది 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు గలవారే కావడం వల్ల, కుటుంబాలకు ఆధారమైన యువతే ఎక్కువగా బలవుతుండటం దేశానికి తీరని నష్టంగా మారుతోంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మానవ తప్పిదమే అత్యధిక శాతంలో ఉంది. గణాంకాల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 75 నుంచి 80 శాతం వరకు మానవ నిర్లక్ష్యం, నియమాల ఉల్లంఘనే కారణం. అతివేగం ఒక్కటే సుమారు 40 శాతం ప్రమాదాలకు కారణమవుతోంది. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు సుమారు 8 నుంచి 10 శాతం వరకు ఉంటున్నాయి. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ లేదా మెసేజ్‌లు చూస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు ప్రతి ఏడాది పెరుగుతున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం విషయంలో



కూడా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో మరణించిన వారిలో సగానికి పైగా హెల్మెట్ ధరించక పోవడం వల్ల తల గాయాలతోనే ప్రాణాలు కోల్పోతున్నారు. నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల తీవ్ర గాయాలపాలయ్యే వారి సంఖ్య కూడా అధికంగానే ఉంది. చిన్నపిల్లలను సురక్షితంగా కూర్చోబెట్టే చైల్డ్ సేఫ్టీ సీట్లు వినియోగించక పోవడం వల్ల పిల్లల మరణాలు, గాయాలు పెరుగుతున్నాయి. మానవ తప్పిదంతో పాటు రోడ్డు మౌలిక సదుపాయాల లోపాలు కూడా ప్రమాదాలకు దోహద పడుతున్నాయి. దేశవ్యాప్తంగా జరిగే ప్రమాదాల్లో సుమారు 25 శాతం వరకు రోడ్డు డిజైన్ లోపాలు, గోతులు, తగిన సంకేతాల లేమి, సరైన లైటింగ్ లేకపోవడం వంటి అంశాలు కారణమవుతున్నాయి. హైవేలు, జాతీయ రహదారులపై గుర్తించిన “బ్లాక్ స్పాట్లు” వేల సంఖ్యలో ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ బ్లాక్ స్పాట్ల వద్దే ప్రతి ఏడాది వేలాది ప్రమాదాలు, వందలాది మరణాలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సరైన రోడ్డు భద్రతా చర్యలు లేకపోవడం వల్ల అక్కడ ప్రమాదాల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది.

వాహనాల సాంకేతిక స్థితి కూడా ఒక ప్రధాన అంశం. సరైన నిర్వహణ లేకపోవడం వల్ల బ్రేక్ ఫెయిల్యూర్, టైరు పేలడం, లైట్లు పనిచేయక పోవడం వంటి కారణాలతో జరిగే ప్రమాదాలు గణనీయంగా ఉన్నాయి. వాణిజ్య వాహనాల్లో ఓవర్ లోడింగ్ వల్ల జరిగే ప్రమాదాలు సుమారు 10 శాతం వరకు ఉంటున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. డ్రైవర్లకు సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల నిద్రలేమి, అలసట కారణంగా జరిగే ప్రమాదాలు ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎక్కువగా నమోద వుతున్నాయి. రోడ్డు ప్రమాదాల పూర్వాపరాలను పరిశీలిస్తే, వాహనాల సంఖ్య వేగంగా పెరుగుతుండటం ఒక కీలక అంశం. గత రెండు దశాబ్దాల్లో దేశంలో నమోదైన వాహనాల సంఖ్య మూడు నుంచి నాలుగు రెట్లు పెరిగింది. అయితే అదే స్థాయిలో రహదారుల విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థలు, డ్రైవర్ శిక్షణ మెరుగు పడలేదు. పట్టణాల్లో ట్రాఫిక్ ఒత్తిడి పెరిగి పోగా, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నాణ్యత సమస్యగా మారింది. ఈ అసమతుల్యతే ప్రమాదాల పెరుగుదలకు దారితీస్తోంది. ప్రమాదాల తర్వాతి పరిస్థితులు మరింత బాధాకరంగా ఉంటాయి. గణాంకాల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారిలో సుమారు 30 శాతం మంది సరైన సమయంలో వైద్యం అందకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారు. “గోల్డెన్ అవర్”లో చికిత్స అందితే ప్రాణాలు దక్కే అవకాశమున్న అనేక కేసులు ఆలస్యాల వల్ల మృత్యువాత పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ట్రామా కేర్ కేంద్రాల కొరత, అంబులెన్స్ సేవల ఆలస్యం ఈ పరిస్థితిని మరింత తీవ్రం చేస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల వల్ల దేశానికి జరిగే ఆర్థిక నష్టం కూడా అపారమే. నిపుణుల అంచనాల ప్రకారం రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జిడిపిలో సుమారు 3 నుంచి 4 శాతం వరకు నష్టం జరుగుతోంది. ఇది లక్షల కోట్ల రూపాయల విలువైన నష్టం. వైద్య ఖర్చులు, పని దినాల నష్టం, కుటుంబాలపై పడే ఆర్థిక భారం, సామాజిక భద్రతా వ్యవస్థలపై ఒత్తిడి కలిపి దేశ అభివృద్ధిని వెనక్కి లాగుతున్నాయి.

ఈ పరిస్థితిని మార్చాలంటే ప్రభుత్వ, సామాజిక, వ్యక్తిగత స్థాయిల్లో సమగ్ర చర్యలు అవసరం. రహదారుల నిర్మాణంలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, బ్లాక్ స్పాట్లను శాస్త్రీయంగా సరిచేయడం, ట్రాఫిక్ నియమాల అమలును కఠినంగా చేయడం అత్యవసరం. డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రక్రియను కఠినతరం చేసి నిజమైన శిక్షణ పొందిన వారికే అనుమతులు ఇవ్వాలి. సీసీటీవీ, ఆటోమేటెడ్ స్పీడ్ డిటెక్షన్ వంటి సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలి. సమాజ స్థాయిలో రోడ్డు భద్రత ఒక ఉద్యమంలా మారాలి. పాఠశాల స్థాయి నుంచే ట్రాఫిక్ అవగాహనను పాఠ్యాంశంగా చేర్చాలి. మీడియా నిరంతరం గణాంకాలు, నిజ సంఘటనల ద్వారా ప్రజల్లో బాధ్యతా భావాన్ని పెంచాలి.



సంగనభట్ల
9440595494



# జాతీయం-అంతర్జాతీయం



## బడ్జెట్ ఉపన్యాసాలు ఎవరు సుదీర్ఘం?



**బడ్జెట్ రోజున మార్కెట్ సమయం:**
బడ్జెట్ రోజున స్టాక్ మార్కెట్ సాధారణ వ్యాపార గంటలనే అనుసరిస్తుంది. ఈక్విటీ మార్కెట్లు ఉదయం 9.30నిమిషాలకు ప్రారంభమై, మధ్యాహ్నం 3.30 గంటకు మూతపడతాయి. ఈక్విటీ, డెరివేటివ్‌లు సహా అన్ని ప్రధాన విభాగాలు సాధారణ మార్కెట్ రోజులానే పని చేస్తాయి. కేంద్ర బడ్జెట్ ప్రకటనలకు వాస్తవ సమయంలో పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, సంస్థలు స్పందించేందుకు ఈ ప్రత్యేక ట్రేడింగ్ సెషన్ తోడ్పడుతుంది.

**న్యూఢిల్లీ, జనవరి 30 :**
ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీనవరుసగా తొమ్మిదవ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. కాగా, ఆమె 2020లో సుదీర్ఘమైన ఉపన్యాసాన్ని ఇచ్చారని రికార్డులు చెప్తున్నాయి. దాదాపు 2 గంటల 42 నిమిషాల పాటు ఆమె అనర్గళంగా ప్రసంగించారు. అలాగే, హీరూభాయ్ ఎం పటేల్ పది నిమిషాల్లో తన ఉపన్యాసాన్ని ముగించగా, మన్మోహన్ సింగ్ పదాల పరంగా పెద్దదైన ఉపన్యాసం చేశారు. దేశానికి సంబంధించిన బడ్జెట్ కనుక, సాధారణంగా ఈ ఉపన్యాసాలు సుదీర్ఘంగానే ఉంటాయి, అయితే కొందరు ఆర్థిక మంత్రులు క్లుప్తంగా తమ ఉపన్యాసాన్ని ముగించిన సందర్భాలూ ఉన్నాయని చరిత్ర చెప్తోంది. స్వతంత్ర భారతదేశంలో బడ్జెట్ సందర్భంగా ఆర్థికమంత్రులు ఇచ్చిన క్లుప్తమైన, సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇచ్చినవారు ఎవరో తెలుసుకోవడం ఆసక్తికరమైన విషయం.

**సుదీర్ఘ ఉపన్యాసం:**
పార్లమెంటు చరిత్రలోనే సుదీర్ఘమైన కేంద్ర బడ్జెట్ ఉపన్యాసాన్ని 2020లో నిర్మలా సీతారామన్ ఇచ్చారు. కేంద్ర బడ్జెట్ 202021ప్రవేశపెడుతూ ఆమె చేసిన ఉపన్యాసం రెండు గంటల 42 నిమిషాలు సాగింది. ఇప్పటి వరకూ నమోదైన వాటిలో ఇదే అత్యంత పొడవైన బడ్జెట్ ఉపన్యాసం. కాగా, తన సుదీర్ఘ ఉపన్యాసం మధ్యలో సీతారామన్ అనారోగ్యం పాలు కావడంతో, చివరి రెండు పేజీలను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చదివి పూర్తి చేశారు.

**క్లుప్తమైన బడ్జెట్ ఉపన్యాసం:**
కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి అతి క్లుప్తమైన ఉపన్యాసాన్ని చేసింది హీరూభాయ్ ఎం.పటేల్ చేశారు. ఆయన ఉపన్యాసం 800 పదాలతో కూడింది, అది 10 నిమిషాల లోపు పూర్తయింది. ఆ సమయంలో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో పటేల్ మంత్రిగా ఉన్నారు.

**పదాల సంఖ్య పరంగా అతిపొడవైన ఉపన్యాసం:**
పదాల సంఖ్య పరంగా అతి పొడవైన కేంద్ర బడ్జెట్ ఉపన్యాసాన్ని మన్మోహన్ సింగ్ చేశారు. 1991లో ఆయన ఈ ఉపన్యాసం చేశారు, ఇందులో 18,650 పదాలు ఉన్నాయి. ఆయన అప్పుడు పి.వి. నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా సేవలందిస్తున్నారు. పదాల సంఖ్య పరంగా రెండవ అతి పొడవైన ఉపన్యాసాన్ని 2018లో అరుణ్ జైట్లీ చేశారు. ఆయన బడ్జెట్ స్పీచ్‌లో 18,604 పదాలు ఉన్నాయి.

## సైబర్ మోసాల అణచివేతకు సంచార్ సాథీ

### 1.52 మొబైల్ కనెక్షన్లు బ్లాక్






**న్యూఢిల్లీ, జనవరి 30:**
దేశంలో విస్తృత స్థాయిలో డిజిటల్ యాప్‌ల వాడకం పెరిగిన నేపథ్యంలో పెరుగుతున్ననేరాలు, చోరీలను అరికట్టేందుకు తీసుకువచ్చిన సంచార్ సాథీ యాప్ విజయవంతమైనదని కమ్యూనికేషన్లు, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పార్లమెంటులో వెల్లడించారు. ముందస్తుగానే ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవలసిందిగా సూచిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గత పార్లమెంటు సమావేశాలలో దీనిపై తీవ్రమైన చర్చ జరిగింది. ఆ తర్వాత ఈ యాప్‌కు విస్తృతమైన ప్రజాదరణ లభించి 2 కోట్లకు పైగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు మంత్రి తెలిపారు. ప్రభుత్వ సైబర్ రక్షణ పరికరాలలో అత్యంత విస్తృతంగా ఉపయోగిస్తున్న యాప్ ఇదే. ఈ యాప్ తోడ్పాటుతో దాదాపు 1.52 కోట్ల చట్టవ్యతిరేక, అనుమానాస్పద కార్యకలాపాలతో సంబంధం ఉన్న మొబైల్ కనెక్షన్లను బ్లాక్ చేశామని మంత్రి చెప్పారు. అంతేకాక, మరొక 2 కోట్ల మొబైల్ నెంబర్‌లను ధృవీకరణ ప్రక్రియ అనంతరం డిస్ కనెక్ట్ చేశామని, దీనితో పాటుగా మోసపూరిత సిమ్‌లతో ముడిపడి ఉన్న 27 లక్షల వాట్సాప్ ఖాతాలతో పాటు ఇతర డిజిటల్ కమ్యూనికేషన్ వేదికలను కూడా బ్లాక్ చేసినట్టు ఆయన వివరించారు.

మోసపూరిత సిమ్‌లతో ముడిపడి ఉన్న 27 లక్షల వాట్సప్ ఖాతాలతో పాటు ఇతర డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లను కూడా బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. సంచార్‌సాథీ పోర్టల్ 20 కోట్ల హిట్‌లను నమోదు చేసిందని, దాని మొబైల్ అప్లికేషన్ 2 కోట్ల డౌన్‌లోడ్‌లను దాటిందని చెప్పారు. సైబర్ మోసాలను ఎదుర్కొనే బలమైన ఆయుధంగా సంచార్ సాథీ యాప్ పని చేస్తోందన్నారు. గతంలో విదేశీ కాలర్ల నుంచి 1.35 కోట్ల నకిలీ కాల్స్ రికార్డు అయ్యేవని, ప్రస్తుతం అటువంటి కాల్స్ పై నిఘా, అవి ఎక్కడ నుంచి వస్తున్నాయో కనుగొనడంతో దాదాపు 95శాతం మేర తగ్గాయని మంత్రి వివరించారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వం ప్రజల వ్యక్తిగత జీవితాలపై నిఘా పెడుతోందనే ఆరోపణల్లో నిజం లేదని మంత్రి పేర్కొన్నారు. పరిణామం చెందుతున్న టెలికాం చట్టంలోని లోని ఒక కీలకమైన అంశం, మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్స్ (ఎఫ్ఎఫ్ ఆర్ ఐలు) వేదిక వినియోగం. ఇది అధిక ప్రమాదకర లావాదేవీలను బ్యాంకులు, ఆర్థిక సంస్థలు నిజ సమయంలో గుర్తించడానికి సహాయపడుతుంది. ప్రస్తుతం దాదాపు 800-900 బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, అన్ని రాష్ట్రాల దర్యాప్తు సంస్థలతో పాటు ఈ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నాయి. ఈ వేదిక ముందస్తు హెచ్చరికలను జారీ చేయడానికి, చర్యలను సమన్వయం చేయడానికి వీలు కల్పిస్తుంది, తద్వారా ఫిషింగ్, సిమ్ స్వాప్ మోసం, గుర్తింపు దొంగతనం వంటి కేసులలో ప్రతిస్పందన సమయాన్ని తగ్గిస్తుంది, అని ఆయన వివరించారు.

## బాలికలకు ఉచిత శానిటరీ ప్యాడ్స్

### రాష్ట్రాలను ఆదేశించిన సుప్రీం కోర్టు





**న్యూఢిల్లీ, జనవరి 30**
యుక్తవయసులో ఉన్న బాలికల ఆరోగ్యాన్ని, ఆత్మగౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో నెలసరి ఆరోగ్యం అన్నది ప్రాథమిక హక్కని శుక్రవారం నాడు సుప్రీం కోర్టు తన చారిత్రాత్మక తీర్పులో పేర్కొంది. రాజ్యాంగం ఆర్టికల్ 21 కింద కల్పించిన జీవించే హక్కులో ఇది అంతర్భాగమని స్పష్టం చేస్తూ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, పాఠశాలలకు పలు ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలల్లో విద్యార్థినులకు ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించాలని, కనీస పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషను విచారించిన సుప్రీంకోర్టు ఈ తీర్పు వెలువరించింది.

**పర్యావరణహితమైన ఉచిత శానిటరీ పాడ్స్**
ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నబాలికలకు పర్యావరణ హితమైన శానిటరీ నాప్కిన్లను ఉచితంగా అందచేయాలని అన్ని రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాలకూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఆరు నుంచి 12వ తరగతి వరకూ చదువుతున్న బాలికలకు ఈ ఆదేశాలు సమానంగా వర్తిస్తాయి. కేంద్రం రూపొందించిన పాఠశాలకు వెడుతున్న బాలికలకు నెలసరి పారిశుధ్య విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశిస్తూ, నెలసరిలో అవసరమయ్యే ఉత్పత్తుల అందుబాటు అన్నది గౌర్హాజరీని, డ్రాపౌట్లను నివారించేందుకు అత్యవసరమని పేర్కొంది.

**పాఠశాలల్లో ప్రత్యేకమైన, పరిశుభ్రమైన, దివ్యాంగులకు అనుకూలమైన టాయిలెట్లు**
జస్టిసెస్ జె.బి.పార్థివాలా, ఆర్ మహదేవన్‌తోకూడిన ధర్మాసనం అవి ప్రభుత్వ లేదా ప్రైవేటు అయినా, అన్ని పాఠశాలల్లోనూ క్రియాత్మకమైన, పరిశుభ్రమైన, బాలబాలికలకు వేర్వేరు టాయిలెట్లు ఉండేలా చూడాలని కఠినమైన ఆదేశాలను జారీ చేసింది.

**ఆదేశాల అమలులో విఫలమైతే ప్రైవేటు పాఠశాలలకు గుర్తింపు రద్దు**
ఈ ఆదేశాలకు కట్టుబడకపోతే, ఈ ఆదేశాలతో వారి గుర్తింపు రద్దు అవుతుందని కోర్టు ప్రైవేటు పాఠశాలలను హెచ్చరించింది. ఉచిత శానిటరీ ప్యాడ్‌లు, తగిన పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడటంలో విఫలమైతే ప్రభుత్వాలు జవాబుదారీ అవుతాయని కూడా ఇది స్పష్టం చేసింది.

**కోర్టు గదులకు అతీతంగా సమాజంతో మాట్లాడిన తీర్పు**
తీర్పును వెలువరిచే ముందు దానిని రచించిన జస్టిస్ పార్థివాలా, ఈ నిర్ణయం విధాన రూపకర్తలు, చట్టపరమైన వాటాదారుల కోసం మాత్రమే కాకుండా, బాలికలు సహాయం కోరడానికి వెనుకాడే తరగతి గదులు, వనరుల కొరతతో ఇబ్బంది పడే ఉపాధ్యాయుల మౌనపు పరిణామాల గురించి తెలియని తల్లిదండ్రుల కోసం కూడా ఉద్దేశించినదని అన్నారు. నెలసరి అనేది సిగ్గుపడటానికి, వెలివేయడానికి లేదా విద్యకు అంతరాయం కలగడానికి ఎప్పుడూ కారణం కాకూడదని కోర్టు నొక్కి చెప్పింది.

## ప్రపంచ సవాళ్ల పరిష్కారానికి బహుళధృవ ప్రపంచం అవసరం

### యుఎస్- చైనా ఆధిపత్యం కాదుః ఆంటోనియో గుటిరెస్



**ఉదయం, జనవరి 30**
ప్రపంచ సమస్యలను ఏ ఒక్క శక్తి లేదా ప్రత్యర్థి కూటములు గానీ పరిష్కరించలేవు, దీనికి బహుళ ధ్రువ ప్రపంచ సహకారం, ఐక్యరాజ్యసమితి సంస్కరణలు అవసరమని ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటిరెస్ అన్నారు. కేవలం ఒక్క దేశపు నిర్ణయాలను రుద్దడం ద్వారా లేదా, ఈ ప్రపంచాన్ని ప్రత్యర్థి బ్లాకులలోకి విభజించడం ద్వారా ప్రపంచంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించలేమని గుటిరెస్ అభిప్రాయపడ్డారు. యునైటెడ్ స్టేట్స్‌ను, చైనాను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలుగా వీటిని వ్యాఖ్యానిస్తున్నారు. తాను పదవి చేపట్టిన పదవ సంవత్సరం, తన కాలపరిమితిలో చివరి సంవత్సరాన్ని ప్రారంభిస్తూ గుటిరెస్ విలేకరులతో మాట్లాడారు. శాంతిని, సుస్థిరతను, అభివృద్ధిని ప్రోత్సహించడంలో పాల్గొనేందుకు పలు దేశాలు పాల్గొనేటువంటి బహుళధృవ ప్రపంచం అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ప్రపంచ సమస్యల పరిష్కారానికి విస్తృత సహకారం అవసరమని పట్టి చూపుతూ, అమెరికా, చైనా కేంద్రంగా రెండు ధ్రువాలతో కూడిన భవిష్యత్తు గురించి ఆయన హెచ్చరించారు. అటువంటి పరిస్థితి ప్రమాదకరంగా మారవచ్చని వాదించారు.

**ఐక్యరాజ్య సమితి సంస్కరణల అవసరాన్ని నొక్కి చెప్పిన గుటిరెస్**
భారత్ ఇయుఒప్పందం సహా ఇటీవల జరుగుతున్న వాణిజ్య ఒప్పందాలు బహుళధృవ ప్రపంచ ఆదానప్రదానలకు సానుకూల ఉదాహరణ అని ఆయన అన్నారు. ఐక్యరాజ్య సమితి పాత్ర గురించి మాట్లాడుతూ, అంతర్జాతీయ శాంతి, భద్రత అన్నవి ఐక్యరాజ్య సమితి, దాని భద్రతా మండలి ప్రాథమిక బాధ్యత అని గుటిరెస్ అన్నారు. ఈ సంస్థను మరింత ప్రభావవంతంగా, విస్తృత ప్రాతినిధ్యంతో కూడినదిగా చేసేందుకు చాలాకాలంగా ఆగిన సంస్కరణలను చేపట్టాలన్నారు. సాధారణంగా ఐక్యరాజ్య సమితి బలహీనతల గురించిన విమర్శలు, సంస్కరణలను వ్యతిరేకించే, సంస్థ నిర్ణయాత్మకంగా వ్యవహరించడాన్ని పరిమితం చేసే దేశాల నుంచే ఉంటుందని ఆయన అన్నారు. అంతర్జాతీయ చట్టం క్షయించడం, పెరుగుతున్న భౌగోళికరాజకీయ విభజనలు, బహుపాక్షిక సంస్థలపై వత్తిడి అన్నవి ఇటీవలి అంతర్జాతీయ సంఘర్షణల సందర్భంగా పెరగడాన్ని గురించి గుటిరెస్ ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సభ్య దేశాల నుంచి నిధుల కోత సహా ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ఉమ్మడి విలువలను నిలబెట్టడానికి, న్యాయమైన, శాశ్వత శాంతిని సాధించడానికి, ఐరాస కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## క్యూబాకు చమురు విక్రయించే దేశాలపై యూఎస్ సుంకాలు

క్యూబా : క్యూబాపై అమెరికా పరోక్షంగా బెదిరింపులకు దిగింది. క్యూబాకు చమురు విక్రయించే దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగారు. క్యూబాకు చమురును విక్రయించే లేదా అందించే దేశాల నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు విధించబడుతుందన్న కార్యనిర్వాహక ఉత్తర్వుపై గురువారం ట్రంప్ సంతకం చేశారు. క్యూబాకు చమురు అందిస్తూ, నిరంతరం సంఘీభావం ప్రకటిస్తున్న మెక్సికోపై ఈ ఉత్తర్వులు ఒత్తిడి తీసుకురానుంది. ట్రంప్ ఉత్తర్వును క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ ఖండించారు. ఇది క్యూబా మరియు ఆ దేశ ప్రజలపై క్రూరమైన దురాక్రమణ చర్యగా పేర్కొన్నారు. ప్రాథమిక అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మరింత ప్రభావం చూపనుందని అన్నారు. క్యూబాకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ఖండించబడిన దిగ్బంధన పాలసీలోకి ఇతర దేశాలను చేరేలా ఒత్తిడి తీసుకువచ్చేందుకు అమెరికా బ్లాక్ మెయిల్ మరియు బెదిరింపులను ఆశ్రయించిందని అన్నారు. దశాబ్దాలుగా తీవ్రమైన ఆర్థిక యుద్ధం వైఫల్యం చెందడంతో అమెరికా క్యూబాపై దిగ్బంధనానిన కఠినతరం చేస్తోందని మరియు సార్వభౌమాధికారం గల రాష్ట్రాలను ఆంక్షలలో చేరమని బెదిరింపులకు యత్నిస్తోందని క్యూబా విదేశాంగశాఖ ఉప మంత్రి కార్లోస్ ఎఫ్.డి.కోసియో ఎక్స్‌లో పేర్కొన్నారు. సుంకం బెరింపుల ముప్పుతో క్యూబాకు తమ సొంత చమురును ఎగుమతి చేసుకునే హక్కును వదులుకోవాలా వద్దా అని ఆయా దేశాలు నిర్ణయించుకోవాలని పేర్కొన్నారు.

## యుజిసి సమానత్వ నిబంధనలపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ : సమాజాన్ని విడదీసేలా లేదా సమాజంలో అలజడి సృష్టించేలా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ఇటీవల విడుదల చేసిన కొత్త నిబంధనలు ఉన్నాయని పేర్కొంటూ, అత్యున్నత న్యాయస్థానం స్టే విధించింది. తదుపరి విచారణ వరకూ 2012 నాటి పాత మార్గదర్శకాలే కొనసాగించాలని స్పష్టం చేసింది. 'ఈక్విటీ రెగ్యులేషన్స్' పేరుతో యుజిసి ఈ నెల 13న విడుదల చేసిన కొత్త నిబంధనలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తి జస్టిస్ బాగ్చితో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా నిబంధనల అమలుపై స్టే విధిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ప్రభుత్వంతోపాటు యుజిసికి నోటీసులు జారీ చేసింది. తాజా నిబంధనలు స్పష్టంగా లేవని, ఇవి సమాజాన్ని విడదీసేలా, లేదా సమాజంలో అలజడి సృష్టించే ప్రమాదం ఉందని ధర్మాసనం పేర్కొంది. ప్రముఖ న్యాయ నిపుణులతో కూడిన కమిటీ నిబంధనలను పున:పరిశీలించాలని సూచించింది. '75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో మనం వర్గాలు లేని సమాజాన్ని నిర్మించామా? లేక సమాజాన్ని మళ్లీ తిరోగమనం వైపు తీసుకెళ్తున్నామా? తమ సంస్కృతిని పాటిస్తున్న దక్షిణాది వారిపై, ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులపై ఇంకా ర్యాగింగ్ చేస్తున్నాం. వారిపై కామెంట్ చేస్తున్నాం. ఇంకా రు ప్రత్యేక హాస్టళ్ల గురించి అడుగుతున్నారు. మన దేశంలో కులాంతర వివాహాలు జరుగుతున్నాయి. హాస్టళ్లలో అందరూ కలిసే ఉంటున్నారు. అమెరికాలోలాగా నల్ల జాతీయులకు, శ్వేత జాతీయులకు వేర్వేరు పాఠశాలలున్నట్లు.. మనం విభజన కలిగిన పాఠశాలలవైపు వెళ్లడం లేదు' అని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ అమలును నిలిపేసింది. తదుపరి ఆదేశాలిచ్చే వరకు 2012 నాటి పాత మార్గదర్శకాలే కొనసాగుతాయని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 19కి వాయిదా వేసింది.

## నటుడు జయరామ్‌ను విచారించిన సిట్

తిరువనంతపురం: నటుడు జయరామ్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ప్రశ్నించినట్లు అధికారిక వర్గాలు శుక్రవారం తెలిపాయి. శబరిమల బంగారం దుర్వినియోగం ఆరోపణలపై విచారణ చేపడుతున్న సిట్ ఇటీవల చెన్నైలోని నివాసంలో ఆయనను ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టితో కలిసి ఎన్నిసార్లు పూజల్లో పాల్గొన్నారు, వారి మధ్య ఆర్థిక లావాదేవీలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. శబరిమలలోని ద్వారపాలక (సంరక్షక దేవత) విగ్రహాలు, ఆలయంలోని శ్రీకోవిల్ (గర్భగృహం) తలుపు ఫ్రేమ్‌ల నుండి బంగారం మాయమైన రెండు కేసులను సిట్ దర్యాప్తు చేస్తోంది. 2019లో చెన్నైలో నిర్వహించిన పూజలో పొట్టి, జయరాంలు పాల్గొన్న వీడియోలు సోషల్‌డియాలో వైరల్‌గా మారడంతో నటుడిని సిట్ విచారిస్తోంది.

## రాహుల్ ప్రవర్తనపై మౌనం ఎందుకు?



**న్యూఢిల్లీ, జనవరి 30 :**
ఒక రాష్ట్ర సాంస్కృతిక సంప్రదాయాలను రాహుల్ గాంధీ అగౌరవపరచారని అభివర్ణిస్తూ, రాష్ట్రపతి గణతంత్ర దినోత్సవ విందులో కాంగ్రెస్ నాయకుడు సాంప్రదాయ గంచాను ధరించనప్పుడు ఆ పార్టీ ఎందుకు నోరు మెదపలేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అస్సాం కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు. దిబ్రుగూడ్‌లోని ఒక ప్రజా కార్యక్రమంలో పాల్గొంటూ, అస్సాం కండువా చుట్టూ నెలకొన్ని వివాదం నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీపై విమనర్శనాస్త్రాలకు పదను పెట్టారు. గంచా అని పిలిచే ఆ కండువాకు అస్సాంవ్యాప్తంగానేకాదు, ఈశాన్య ప్రాంతంలో కూడా సాంస్కృతిక ప్రాముఖ్యత ఉంది.

ఈశాన్య గంచాను కేవలం రాహుల్ గాంధీనే ధరించలేదంటూ, ఈశాన్య ప్రాంతంతో ఆయనకున్న శత్రుత్వమేమిటని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రవర్తనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవర్తనతో పోలుస్తూ, ఐక్యరాజ్య సమితిలో సహా అంతర్జాతీయ వేదికలపై ఆ ప్రాంతంపట్ల గౌరవ సూచకంగా ప్రధాని గంచాను దరించారని షా పేర్కొన్నారు.

వ్యక్తిగత చర్యలు ప్రాంతీయ సంప్రదాయాల మనుగడను నిర్ణయించలేవని నొక్కి చెప్తూ, రాహుల్ గాంధీ తనకు నచ్చని పని చేస్తారు, కానీ ఈశాన్య ప్రాంత సంస్కృతి వర్ధిల్లుతుందని అమిత్ షా పేర్కొన్నారు.

గణతంత్ర వేడుకల కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలూ ఆన్‌లైన్ లో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సహా బీజేపీ నాయకులు అంతా కూడా రాహుల్ గాంధీ చర్యలు అతడి ఈశాన్య వ్యతిరేక వైఖరికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు.

కాంగ్రెస్ మాత్రం ఈ ఆరోపణలను తిరస్కరిస్తూ, రాహుల్ మొదట దానిని ధరించారని, కూచున్న సమయంలో దాన్ని తీసివేశారని పేర్కొన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా అనేకమంది బీజేపీ నాయకులు పలు సందర్భాలలో గంచాను ధరించకుండానే కనిపించారని, అందుకు తానే ప్రత్యక్ష సాక్షినని, వేడుకల కార్యక్రమాన్ని బీజేపీ ఎంపిక చేసుకొని రాజకీయం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు.

అంతేకాదు, గణతంత్ర దినోత్సవ పరేడ్ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌ను మూడవ వరుసలో కూర్చోపెట్టి అవమానించారని ఎదురు దాడికి యత్నంచారు. తనను, రాహుల్‌ను మూడవ వరుసలో కూర్చోపెట్టి అవమానించే ప్రయత్నం ప్రభుత్వం చేసిందని, తమను సహాయ మంత్రుల పక్కన కూర్చోపెట్టారని, వారు తమకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు.

**వలసలపై కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకున్న అమిత్ షా**
అమిత్ షా తన విమర్శను సాంస్కృత వివాదానికి తీసుకువెళ్లి, తమ రాజకీయ వోటు బ్యాంకును స్థిరీకరించుకోవడానికి అస్సాం వంటి సరిహద్దు రాష్ట్రాలలో చట్టవ్యతిరేక వలసను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.

చట్టవ్యతిరేక వలసలను అనుమతించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన వోటు బ్యాంకును బలోపేతం చేసుకుందని ఆయన విమర్శించారు.

దిబ్రూగడ్‌ను రాష్ట్ర రెండవ రాజధానిగా గుర్తించాలన్న నిర్ణయాన్ని హిమంత బిశ్వ శర్మనాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేయడాన్ని ఆయన ప్రశంసిస్తూ, అక్కడ 250 ఎకరాలలో నూతన అసెంబ్లీ భవన సముదాయానికి పునాదులు వేసినట్టు చెప్పారు.


**దక్షిణ మధ్య రైల్వే**
మమ్మల్ని @SCRailwayindia అనుసరించండి
ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడగలరు

**టెండరు నం: GTL-EM-74-2025-26 తేది:29.01.2026** PUB/1838

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ మెయింటెనెన్స్/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**టెండరు నం:** GTL-EM-74-2025-26. **పని పేరు:** గుంతకల్ డివిజన్ - SSE & JE/ Pway/NDL మరియు ఇంజనీరింగ్ సిబ్బంది కొరకు స్టాఫ్ క్వార్టర్ టైప్-IV-1 యూనిట్ (ప్లింత్ ఏరియా 103 చ.మీ.) మరియు టైప్-III-10 యూనిట్లు (1 యూనిట్ ప్లింత్ ఏరియా 63 చ.మీ.) ప్రతిపాదిత నిర్మాణం కోసం ఎలక్ట్రికల్ ఏర్పాట్లు. **సుమారు విలువ:** రూ. 24,56,017.39/-

**ముగింపు తేది మరియు సమయం: 19.02.2026న 15.00 గం.**

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. ఏదేని సవరణ ఉంటే అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండరుదారులు టెండరు డాక్యుమెంట్‌ను **http://www.ireps.gov.in** నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

**గమనిక:** ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/బిడ్ వేయుటకు టెండరుదారు వ్యాలిడ్ DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండవలెను.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెయింటెనెన్స్, గుంతకల్**

**టెండరు ప్రకటన నం: G/E.29/Tr./Tender Notice/47/2025-26** PUB/1839

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ ట్రాక్షన్/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

**టెండరు నం:** GTL-TRD-29-eTN-78-2025-26. **పని పేరు:** GTL డివిజన్‌లో భద్రత దృష్ట్యా ప్లాట్‌ఫారమ్‌పై లైవ్ OHE భాగాన్ని నివారించడానికి OHE ఏర్పాట్లలో మార్పులు. **సుమారు విలువ:** రూ. 1,28,02,594/-, **బయానా:** రూ. 2,14,000/-

**టెండరు ముగింపు తేది మరియు సమయం:** 19.02.2026న 15.00 గం.లకు

**గమనిక:**
1. టెండరుదారులు టెండరు డాక్యుమెంట్‌ను www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in** కు లాగిన్ కాగలరు. ఏదైన సవరణ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్**
A2331

**తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ :https:// www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in**




## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**కడప, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వి బి జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు కడప గాంధీ విగ్రహం దగ్గర సామూహిక నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, బి కె యం జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుబ్బన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా పేదలకు దూరం చేసే పని బిజెపి ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్రప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించే విధంగా చట్టం రూపకల్పన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు బి కె యం జిల్లా అధ్యక్షులు వి వీరశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన అన్నారు ఉపాధి కూలీలకు 200రోజులు పని దినాలు కల్పించి రోజువారి కూలీ 800 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బి కె యం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పి మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించి వలసలు ఆపాలని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కుటుంబ జాబు కార్డుతో నిమిత్తం లేకుండా కనీస వేతనాలు ఇవ్వాలని జాబు కార్డు కలిగిన ప్రతి ఉపాధి కూలీకి సంవత్సరానికి కనీసం 12 వేల రూపాయలు ఇవ్వాలని పునరుద్ధరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె బాదుల్లా, జి మదిలేటి, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు విజయ లక్ష్మి, భాగ్యలక్ష్మి, కౌలు రైతుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు టీ మనోహర్ రెడ్డి బి కె యం నాయకులు నాగరాజు, భారత్యాప, పెంచలయ్య, కృష్ణ సుందరం, శ్రీను రైతు సంఘం నాయకులు శేఖర్ రెడ్డి, పాలెంపల్లి ఓబులేసు ,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో కిసాన్ మేళా

**ప్రొద్దుటూరు, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి శుక్రవారం మండలంలోని గోపవరం పంచాయితీ లో వున్న శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుపోషణ యాజమాన్య పద్ధతులు ఆధారంగా అనుబంధ రంగాల అధికారులందరూ కూడా వారి వారి శాఖల స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు వారి శాఖ తరఫున అందుబాటులో ఉన్న సేవలను పరిశోధనలను విస్తరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశు వైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జె.వి రమణ, ప్రత్యేక అతిథిగా ప్రొద్దుటూరు శాసనసభ సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, అతిథులుగా విశ్వవిద్యాలయ విస్తరణ విభాగపు సంచాలకులు డాక్టర్ శోభామణి, హైదరాబాదు నుంచి ఐసిఏఆర్ మానస పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బసవ రెడ్డి, కడప వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సతీష్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి రామ శివ దీక్షిత్, కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట ప్రధాన శాస్త్రవేత్త బాలకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ రాజు కిషోర్ అలాగే కార్యక్రమ చైర్మన్ మరియు పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులకు రైతులకు మేళాలు స్టాళ్లను ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులకు అందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైతులందరికీ కూడా ప్రతి శాఖ తరఫున అందుబాటులో ఉన్నటువంటి సేవల గురించి అందరూ వివరించారు. అదే విధంగా కార్యక్రమంలో కిసాన్ మేళా సందర్భంగా ప్రత్యేక పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అధిక శాతం ప్రజలు వ్యవసాయం, పాడి పరిశ్రమ పై ఆధారపడి జీవిస్తున్నారని, వారంతా ప్రజలకు ఆధారం అందిస్తున్నారని తెలిపారు. కాగా వ్యవసాయ రంగానికి కూడా పరిశోధనలకు అందించే వేర బడ్జెట్ లో కేటాయింపులు చేస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. అనంతరం ఎన్వీ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రమణ మాట్లాడుతూ రైతులు వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యాన వన, పట్టు పరిశ్రమ, మత్స్య పరిశ్రమలకు అందించే వివిధ పథకాల వివరాలు తెలుసుకుని నిర్ణయించి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం వున్న వనరుల సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని మరింత అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం పాల్గొన్న రైతులకు ఇన్ పుట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

### శాసనసభ్యులు గద్దె రామమోహన్

**విజయవాడ జనవరి 30 వుదయం న్యూస్ బ్యూరో :** – ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని, తన వంతు సహకారం అందజేస్తానని తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ తెలిపారు. శుక్రవారం నాడు 12వ డివిజన్, ఫారూక్ నగర్ వి.ఎం.సి. ఉర్దూ హైస్కూలులో 'ఉర్దూ స్టూడెంట్స్ అండ్ టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ' సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పాఠశాల పునరుద్ధరణ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సంస్థవారు తమ సొంత నిధులతో పాఠశాలకు రంగులు వేయించి అందంగా తీర్చిదిద్దారు. ఈ సంస్థ పిల్లలకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలిచిన వారికి శాసనసభ్యులు గద్దె రామమోహన్ బహుమతులు ప్రదానం చేశారు. సంస్థ ఇచ్చిన స్కాలర్‌షిప్పులను కూడ పిల్లలకు అందఅంజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఉర్దూ సంక్షేమ సంస్థను ఏర్పాటు చేసిన బేగ్ గారు మొదటి నుంచి ఉర్దూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఎన్నో విధాలుగా సహకారం అందజేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వాలు పాఠశాల పిల్లలకు యూనిఫారాలు ఇవ్వక మునుపు నుంచే బేగ్ గారు ఉర్దూ పాఠశాలల పిల్లలకు అవసరమైన పుస్తకాలు, దుస్తులు, బెంచీలు, స్కాలర్‌షిప్పులు అందజేసేవారని చెప్పారు. ఆయన ఎంతో మంచి మనసుతో పిల్లల విద్యను ప్రోత్సహించేవారన్నారు. వారి సంతానం కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయని కొనియాడారు. ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి తానుకూడా తనవంతు కృషి చేస్తానని, సి.ఎస్.ఆర్. నిధులు, ప్రభుత్వ నిధులు తీసుకురావడానికి సహకారం అందజేస్తానని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఛైర్మన్ షుబ్లి మాట్లాడుతూ సంస్థ పనితీరును కొనియాడారు. ఉర్దూ భాష అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. కార్యక్రమములో ఉర్దూ సంస్థకు చెందిన హుసేన్, హాఫీజ్, రఫీ, స్థానిక కార్పొరేటర్ సాయి బాబు, మసీదు పెద్ద నసీర్ మౌలి, పాఠశాలల డి.ఐ షకీల, ఎం.ఇ.ఒ. విజయలక్ష్మి పాల్గొన్నారు.

## అగ్గారపు నితిన్ కృష్ణ ఏఎసీఓగా ఎంపిక





**ప్రొద్దుటూరు, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** పట్టణంలోని ఆర్యులశాల వీధికు చెందిన అగ్గారపు శ్రీనివాసులు కుమారుడు అగ్గా రపు నితిన్ కృష్ణ ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్2 ఫలితాల్లో విజయం సాధించి సాధారణ పరిపాలన శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా సెలెక్ట్ అయ్యారు. తండ్రి స్థానిక వ్యాపారవేత్త, మాజీ కౌన్సిలర్, రాష్ట్ర పద్మశాలీయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు. తమ కుమారుడు రాష్ట్ర ప్రభుత్వం సాధరణ పరిపాలనా విభాగంలో ఏఎసీగా సెలెక్ట్ అవ్వడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం అగ్గారపు నితిన్ కృష్ణను శ్రేయోభిలాషులు, బంధు, మిత్రుల, ఆత్మీయుల నడుమ ఘనంగా సన్మానించారు. ఈ విషయమై స్థానిక ప్రజలు, బంధు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
- రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ





**తిరుపతి, జనవరి 30, వుదయంప్రతి నిధి:** తిరుపతి జిల్లా రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై వచ్చిన అవినీతి ఆరోపణలు, వివాదాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ శుక్రవారం కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సేవల వేగం, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. చాలా మంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ మార్కెట్ విలువ ధ్రువపత్రాల మంజూరు భారం రహిత ధ్రువపత్రాలు జారీ విషయంలో ఆలస్యాలు ఉన్నట్లు కొన్ని ఫిర్యాదులు అందాయన్నారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సబ్ రిజిస్ట్రార్ మరియు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సేవల అందజేతను వేగవంతం చేయాలన్నారు. పత్రాల ప్రాసెసింగ్ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. సామాన్య ప్రజలకు అనవసర ఇబ్బందులు కలగకుండా రోజువారి ప్రజలు తిరిగి అందించాలన్నారు. సేవల అందజేతలో ఏవైనా సాంకేతిక లోపాలు లేదా సిస్టమ్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజలకు అవినీతి రహిత, పారదర్శక, నిరంతరాయ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో అత్యధిక ఆదాయం సమకూర్చే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రేణిగుంట ఒకటని పేర్కొన్నారు. గత కొంత కాలంగా ఈ కార్యాలయంపై వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా పరిగణించి అవసరమైన ప్రక్షాళన చర్యలు చేపట్టిందని తెలిపారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బందిపై సస్పెన్షన్ చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించారు.

### రాష్ట్రంలో అగ్రశ్రేణి ఆదాయం సమకూర్చే కార్యాలయం

ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పత్రాలను సకాలంలో స్వీకరించి వేగవంతంగా ప్రాసెస్ చేసే విధానాలు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆ ఆదేశాల అమలులో భాగంగానే ఈ ఆకస్మిక తనిఖీ నిర్వహించామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా, ప్రజలకు అనుకూలమైన, సులభతరమైన విధానాలతో మెరుగైన సదుపాయాలు మరియు మంచి వాతావరణంలో సేవలు అందించాలన్నారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రాష్ట్రంలో అగ్రశ్రేణి ఆదాయం సమకూర్చే కార్యాలయం కావడంతో ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండే విధంగా విశాలమైన మరియు అనుకూలమైన భవనం కోసం పరిశీలన చేయాలని కూడా సూచించారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ గదిలో అనధికార వ్యక్తుల ఉనికిని గమనించిన కలెక్టర్ ఈ విధమైన చర్యలు కొనసాగితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని సబ్ రిజిస్ట్రార్‌ను హెచ్చరించారు. కార్యాలయ పరిధిలో కేవలం అధికారిక సిబ్బందికే అనుమతి ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవినీతి రహిత ప్రజాహిత సేవలు అందించడం జిల్లా పరిపాలన యొక్క ప్రధాన కర్తవ్యమని జిల్లా యంత్రాంగం పునరుద్ఘాటించింది. కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

### ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ జనవరి 30 వుదయం న్యూస్ బ్యూరో:** – ప్రజలు తెలియజేసిన సమస్యలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు హాజరై వారి సమస్యలను తెలియజేశారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్‌ను నిర్వహించి ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్యను ఆన్‌లైన్ చేసి వారి ఫిర్యాదును ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళుతున్నామని చెప్పారు. నియోజకవర్గం స్థాయిలో పరిష్కారమయ్యే వాటికి స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు లాంట వాటికి ప్రభుత్వ పథకాలను అనుసరించి త్వరలో ప్రభుత్వమే పరిష్కారం చూపుతుందని వివరించారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాల గురించి, గత వైకాపా ప్రభుత్వం అరాచకాల గురించి ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు. టిటిడి శ్రీవారి లడ్డూలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని సిట్ నిర్ధారించిన విషయాన్ని ప్రజలకు సవివరంగా తెలియజేయాలని కోరారు. కల్తీ జరిగిందని, కోట్ల రూపాయలు దారి మళ్లాయని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ నిర్ధారించినప్పటికీ వైకాపా నాయకులు బుకాయిస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు
- చిలంకూరులో ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**చిలంకూరు, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** ఎర్రగుంట్ల మండలం చిలంకూరు గ్రామం ప్రభుత్వ ఆసుపత్రి నీ శుక్రవారం కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తనిఖీ చేశారు. వైద్యశాలలోని ల్యాబ్, ఫార్మసీ నీ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. కానీ గ్రామ ప్రజలు అక్కడ ఉన్నటువంటి సిబ్బంది గ్రామ ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చినప్పుడు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ నిర్లక్ష్యంగా చికిత్స చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఆసుపత్రి పరిసర ప్రాంతంలో అపరిశుభ్రంగా ఉంటుందని, హాస్పిటల్ ఆవరణంలో ఆల్కహాల్ సీసాలు అలాంటివి వేస్తున్నారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు చిలంకూరు ప్రభుత్వ ఆసుపత్రి పై దృష్టి పెడతారా లేదా అని గ్రామ ప్రజలు వేచిచూస్తున్నారు.

## ఒకరి తప్పు.. మరొకరి జీవితానికి శాపంగా మారకూడదు

- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి
- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన ర్యాలీ
- రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పిలుపు

**కావలి, జనవరి 30, వుదయం న్యూస్:** ఒకరి తప్పు మరొకరి జీవితానికి శాపంగా మారకూడదని, అందుకే భారతీయ ట్రాఫిక్ చట్టాలను తెలుసుకొని, రవాణా శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి రవాణా శాఖ ఆధ్వర్యంలో 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం కావలిలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఉదయగిరి బ్రిడ్జ్ సెంటర్ నుంచి సెల్ఫీ పాయింట్ వరకు జరిగిన ఈ ర్యాలీని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ అధికారులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ గౌరవాన్ని పెంచే విధంగా మన ప్రవర్తన ఉండాలన్నారు. మన దేశాన్ని, మన కావలిని, మన తల్లిదండ్రులను ప్రేమిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. త్వరలో 18 సంవత్సరాలు నిండబోయే విద్యార్థులు ఇప్పటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రోడ్డును జీబ్రా క్రాసింగ్ వద్దే దాటాలని, వాహనం నడిపేటప్పుడు సిగ్నల్స్ పాటించాలని, యూ-టర్న్ తీసుకునే సమయంలో సరైన ఇండికేటర్లు ఇవ్వాలని, రోడ్డు వారీగా నిర్ణయించిన వేగ పరిమితులను తప్పనిసరిగా అనుసరించాలని వివరించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మురళీధర్, రవాణా శాఖ అధికారులు సుందరరావు, కరుణాకర్, లక్ష్మి భాయి, కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.






## జాతిపితకు కాంగ్రెస్ పార్టీ నేతల నివాళి

**కడప, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** కడప నగరంలోని రెండవ గాంధీ విగ్రహం వద్ద ఉన్న జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి శుక్రవారం స్థానిక 31 డివిజన్ ఇంచార్జ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్ముడి విగ్రహం వద్ద చేరుకున్న వారు గాంధీ అమర్ రహే, మహాత్మా గాంధీ జిందాబాద్ అంటూ నినాదాలు చేసి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ దేశం కోసం మహాత్మా గాంధీ ఎంతో త్యాగం చేశారని ఇప్పటికి ఆయన అడుగుజాడల్లో ప్రజానీకం నడుస్తున్నారన్నారు మహాత్మా గాంధీ జీవితమంతా ఆదర్శవంతమైన అన్నారు తదానంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ దేశం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను బలిదానం చేశారన్నారు అయితే దేశాన్ని ఏకతాటిపై తీసుకొచ్చినా ఘనత మహాత్మా గాంధీ దేని అన్నారు సత్యం అహింస వంటి వాటి ఆచరణతో మనిషి ప్రశాంతంగా జీవించవచ్చునని మహాత్మా గాంధీ నిరూపించారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జీలు కమల్ బాషా, అమిత్, దినకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

### దస్తుమియా అండ్ సన్స్ " షేక్ ఖాదర్ వలీ, మై హోమ్ అప్లయర్స్ ఆధ్వర్యంలో అందజేత

**ప్రొద్దుటూరు, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** కూరగాయల మార్కెట్ నందు శుక్రవారం ఏపీ స్టేట్ షేక్/షీక్ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ సొసైటీ చైర్మెన్ అయినా సందర్భంగా వీ.ఎస్ .ముక్తియార్ మరియు ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా దస్తుమియా అండ్ సన్స్ " షేక్ ఖాదర్ వలీ, మై హోమ్ అప్లయర్స్ ఆధ్వర్యంలో "దివ్యాంగులకు- దుప్పట్లు పంపిణీ" కార్యక్రమం జరిపించారు. వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ.. చలి కాలంలో దివ్యాంగులకు దుప్పట్లు- పంచడం చాలా ఆనందం అన్నారు. సమాజంలో ప్రొద్దుటూరులో చాలా మంది ధనికులు ఉన్నారు. "ఖాదర్ వలి " ని ఆదర్శంగా తీసుకోని ముందుకు వచ్చి దివ్యాంగులను ఆదు కోవాలని కోరారు. ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ దివ్యాంగులు ఎప్పుడైనా ఆరోగ్యం బాగా లేకపోత హాస్పిటల్ కు రావాలని ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని తెలిపారు.ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ "దొడియం అఫ్జల్ మాట్లాడుతూ " దివ్యాంగులలో చాలామంది పేదవారు ఉన్నారు. కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అబ్జల్, గౌరవ అధ్యక్షులు చలపతి రావు,అబ్దుల్ రషీద్, సావిత్రి, కృష్ణవేణి, శైలజ, కృపసాగర్, డిస్కో రమణ , తదితరులు పాల్గొన్నారు.

## డీబీసీ డబ్ల్యూ అవినీతిపై విచారణ జరపాలి

### ఆర్ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురాం రెడ్డి



**కడప /విజయవాడ జనవరి 30, (వుదయం ప్రతినిధి)** విజయవాడ స్థానిక కామారు సర్కిల్లో రేవల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురాం రెడ్డి , రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ , తిరుపతి జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థుల పట్ల సంక్షేమ వార్డెన్లు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారు. ఇది సంక్షేమ హాస్టల్ కారణం ఆ జిల్లా డి బి సి డబ్ల్యూ నెల మామూళ్ళు వసూళ్ళు చేయడమే అన్నారు. ఆ జిల్లా అధికారికి అనుకూలంగా ఉన్న వాళ్లకు రెండు మూడు హాస్టల్ ఇన్చార్జి ఇవ్వడం జరుగుతుందని అట్లాగే విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ సక్రమంగా అమలు అవుతుందా లేదా అని ఏ ఒక్కరోజు అధికారి పరిశీలకు వెళ్లినట్టు విద్యార్థులు చెప్పలేదని దీన్నిబట్టి ఆ అవినీతి అధికారి ఏ స్థాయిలో ఉన్నాడో రాష్ట్ర స్థాయి అధికారులు గమనించాలని వారు డిమాండ్ చేశారు. జెల్లోర్యింగ్ ఉద్యోగుల బదిలీల్లోనూ అధికారి డబ్బులు వసూలు చేశారని అన్నారు.తక్షణమే అధికారులు విచారణ జరిపితే అనేక విషయాలు బయటకు వస్తాయని. అలాగే ఆర్ఎస్యూ యాత్ర సందర్భంగా విద్యార్థుల అనేక సమస్యలు మా దృష్టికి తెచ్చారని ఆధారాలతో ఇవ్వడం జరుగుతుందని పరిశీలన చేసి అవినీతి చేస్తున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పందించి తిరుపతి జిల్లా డీబీసీడబ్ల్యూ అవినీతిపై విచారణ చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అభివృద్ధి పథంలో గోదావరి కృష్ణా కో ఆపరేటివ్ సొసైటీ

- రాష్ట్రవ్యాప్తంగా శాఖల విస్తరణే లక్ష్యం
- త్వరలో చిరు వ్యాపారుల కోసం "ఉజ్వల లోన్ "పథకం
- చల్లపల్లి బ్రాంచ్ రూ. 7 కోట్ల డిపాజిట్లు, రూ. 4 కోట్ల రుణాలు




**విజయవాడ జనవరి 30 వుదయం న్యూస్ బ్యూరో :** గోదావరి కృష్ణా కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని సొసైటీ చైర్మన్ జీవన్ వెంకట్రావు మేదూరి తెలిపారు. శుక్రవారం చల్లపల్లిలోని బ్రాంచ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2024 జనవరిలో చల్లపల్లిలో ప్రారంభమైన తమ శాఖ రెండేళ్ల ప్రయాణంలోనే ప్రజల నుండి మంచి ఆదరణ పొందిందన్నారు. అవనిగడ్డ, చల్లపల్లి ప్రాంతాల నుండి సుమారు 2,000 మంది సభ్యులుగా చేరారని, ప్రస్తుతం చల్లపల్లి బ్రాంచ్ పరిధిలో రూ. 7 కోట్ల డిపాజిట్లు సేకరించగా, సభ్యుల అవసరాల నిమిత్తం రూ. 4 కోట్ల మేర రుణాలు అందజేశామని వివరించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా "నారీ సంకల్ప్" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి 250 మంది మహిళలకు రుణాలు మంజూరు చేశామని, అలాగే "జీకే భవిష్య" పథకం ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 23 బ్రాంచ్‌లను ఏర్పాటు చేశామని, మొత్తం 18,000 మంది సభ్యులు, రూ. 120 కోట్ల డిపాజిట్లు, రూ. 90 కోట్ల రుణాలతో సంస్థ విజయవంతంగా నడుస్తోందన్నారు. సంస్థ ప్రగతిలో 170 మంది ఏజెంట్లు, 250 మంది ఉద్యోగుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మొత్తం తమ శాఖలను విస్తరించే యోచనలో ఉన్నామని, త్వరలోనే చిరు వ్యాపారులకు అండగా నిలిచేందుకు జీకే"ఉజ్వల లోన్ "పథకాన్ని ప్రారంభించి ఆర్థిక చేయూత నిస్తామని చైర్మన్ జీవన్ వెంకట్రావు మేదూరి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రీజినల్ హెడ్ శివరామ కృష్ణ, ఎన్టీఆర్ రీజినల్ హెడ్ వెంకటేష్, వర్టికల్ హెడ్ నిరీక్షణ్, క్లస్టర్ హెడ్ ఆంజనేయులు చల్లపల్లి బ్రాంచ్ మేనేజర్ కిషోర్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వేతనాలు మేనకూరు.. పని చేసేది మర్లపల్లి

### క్లాప్ మిత్రాలకు ఓ పంచాయతీ కార్యదర్శి నిర్వాకం




**నాయుడుపేట, జనవరి 30, వుదయం ప్రతినిధి:** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు గ్రామపంచాయతీలో ఓ వింత వైఖరి చోటుచేసుకుంది. మేనకూరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న క్లాప్ మిత్రాలను పంచాయతీ కార్యదర్శి మర్లపల్లి మరియు భీమవరం గ్రామాలలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ క్లాప్ మిత్రాలకు వేతనాలు మేనకూరు గ్రామపంచాయతీలోనే చెల్లిస్తున్నట్లు సమాచారం. మేనకూరు గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి మర్లపల్లి మరియు భీమవరం గ్రామపంచాయతీలపై కపట ప్రేమతో క్లాప్ మిత్రాల నిర్వాహకం చోటు చేసుకున్నట్లు చర్చ నడుస్తుంది. మేనకూరు గ్రామపంచాయతీలో నిధులు పుష్కలంగా ఉండడం అందులో పరిశ్రమల నుంచి పన్నులు అధిక రూపంలో వస్తుండడంతో పంచాయతీ కార్యదర్శి ఇష్టా రాజ్యంగా ఖర్చు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలోని వేరే గ్రామపంచాయతీలకు మేనకూరు గ్రామపంచాయతీ క్లాప్ మిత్రాలను పంపి పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం ప్రశ్నించిన ఎంపిడిఓపై పంచాయతీ కార్యదర్శి ఆక్రోశం వెళ్లబుస్తున్నట్లు చర్చ నడుస్తుంది. మేనకూరు గ్రామపంచాయతీ కార్యదర్శిని ఎంపిడిఓ ప్రశ్నిస్తే జిల్లా పంచాయతీ అధికారి అండదండలు ఉన్నాయని సమాధానం చెప్పే అవసరం లేదంటూ జులుం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ తరహాలో మేనకూరు గ్రామపంచాయతీ అధికారి వ్యవహరిస్తుంటే ఏమి చేయలేక ఉన్నతాధికారులు నిస్సహాయ స్థితిలో ఉంటున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ మేనకూరు గ్రామపంచాయతీ అధికారి ఆగడాలపై శాఖా పరమైన విచారణ చేపట్టి ఉన్నతాధికారులను ధిక్కరిస్తున్న విధానంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మద్యం కుంభకోణంలో అక్రమ ఆస్తుల జప్తుకు గ్రీన్ సిగ్నల్

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రశంసనీయం
- ప్రభుత్వాన్ని ప్రశంసించిన న్యాయవాది బి.పాల్ సుధాకర్



**కడప, జనవరి 30, (వుదయం ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019–2024 కాలంలో అమలైన మద్యం విధానంలో చోటు చేసుకున్న భారీ అక్రమాలు, అవినీతి, కమిషన్లు, కిక్‌బ్యాక్‌ల వ్యవహారంలో అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం న్యాయానికి దారి చూపే కీలక అడుగు అని అడ్వకేట్ బి. పాల్ సుధాకర్ ప్రశంసించారు. హోంశాఖ ద్వారా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి గుడి విజయ్ కుమార్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నెం.27 ప్రకారం, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మంగళగిరి సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ చర్యలు చేపట్టడం హర్షణీయమని తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ డీజీపీ నివేదిక ప్రకారం, క్రైమ్ నెం. 21 / 2024 కేసులో నిందితులపై మద్యం విధానం అమలులో మాన్యువల్ OFS జారీ, నిర్దిష్ట బ్రాండ్లకు లబ్ధి చేకూర్చడం, ధరల అక్రమ పెంపు, ప్రభుత్వాధికారుల నిర్ణయాల ద్వారా కొందరికి అనుచిత ఆర్థిక లాభాలు కల్పించడం వంటి తీవ్రమైన ఆరోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో నేర ఆదాయంతో కొనుగోలు చేసిన అనేక స్థిర ఆస్తులు గుర్తించబడ్డాయి. ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (ఏ–1) తన అక్రమ ఆదాయంతో, తన భార్య దివ్య రెడ్డి పైరెడ్డి పేరిట హై విలువ గల విల్లాలు, ప్లాట్లు కొనుగోలు చేసి, మార్కెట్ విలువకు భిన్నంగా తక్కువ రిజిస్ట్రేషన్ విలువ చూపించి అక్రమ నగదును దాచినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిందని తెలిపారు.



## సింహపురి క్యాటరింగ్ ఆధ్వర్యంలో అన్నదానం

**నాయుడుపేట, జనవరి 30, వుదయం ప్రతినిధి:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం స్వర్ణముఖినదీ తీరాన వెలసియున్న శ్రీ ప్రసూనాంబ దేవి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో సింహపురి క్యాటరింగ్ అధినేత ఎన్ సి ఆనంద్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భీష్మ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. గత అనేక సంవత్సరాల నుంచి ఆనంద్ కుటుంబ సభ్యులు భీష్మ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. సందర్భంగా ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జి సుధీర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ స్వామి, ఆలయ అర్చకులు వరదరాజులు, ఆలయ సేవకులు శీనయ్య, భక్తులు గురుచంద్రశేఖర్ మరియు ఆనంద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

## ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- పట్టణమంతా ఎన్నికల హోరు వాడవాడలా మంత్రి ప్రచారం
- కాంగ్రెస్‌లోకి ఒడ్డెర యువజన సంఘం నాయకులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించినమంత్రి అడ్లూరి



**ధర్మపురి జనవరి30 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి పట్టణ అభివృద్ధికి అవకాశం కల్పించాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు.శుక్రవారం ధర్మపురి పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన వాడవాడల తిరిగి ఓటర్లను కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత రెండేళ్లుగా ధర్మపురి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టినట్లు తెలిపారు.
పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తం 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాలను మంత్రి పరిశీలించారు.ధర్మపురి పట్టణానికి చెందిన ఒడ్డెర యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓల్లెపు శంకర్ రాజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒడ్డెర యువజన సంఘం ధర్మపురి మండల అధ్యక్షుడు తాపల్ల శంకర్ ఆధ్వర్యంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకర్ రాజుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.శంకర్ రాజుతో పాటు యువ నాయకులు సంపంగి రవి, ఉప్పుల శివ, దండ్ల రాజేశ్, సంపంగి శేఖర్, సంపంగి సంజీవ్, రాజేశ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక వాస్తవిక కల్పన నవల

## గీతం కీలకోపన్యాసంలో పేర్కొన్న జేఎన్ యూ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్



**సంగారెడ్డి జిల్లా, రుద్రారం, జనవరి30(వుదయం ప్రతినిధి):**

భారతీయ నవల, సామాజిక వాస్తవికత, సామూహిక అనుభవంతో వేళ్లూనుకుందని, ముఖ్యంగా ఆధునిక వాస్తవిక కల్పనగా న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక–రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిలో శుక్రవారం ఆయన కీలకోపన్యాసం చేశారు.సాహిత్యం అనే భావనను ఒక పరిమిత అభ్యాసంగా పేర్కొంటూ, ఇది స్థిర నిర్వచనాలను నిరోధించి, ఉన్నత వర్గాల మధ్య ఉంటుందని అన్నారు. సాహిత్యం గత శతాబ్దంన్నర కాలంలో పరిణామం చెందుతూ, ప్రజాక్షేత్ర విశ్వాసంపై ఆధారపడి, అనామక పాఠకులను ఉద్దేశించిందని చెప్పారు. భౌతిక, సామాజిక, సౌందర్యేతర పరిస్థితుల ద్వారా రూపొందించిన ఆధునిక నిర్మాణంగా ఇది ఉద్భవించిందన్నారు. సాహిత్యం యొక్క ఈ అవగాహన సమకాలీన కాలంలో గణనీయమైన పరివర్తనకు గురవుతోందని స్పష్టీకరించారు. మలయాళ సాహిత్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ముఖ్యంగా సి.అయ్యప్పన్, దళిత రచయిత రచనలను ఆయన ప్రస్తావించారు. 'పగటిపూట', 'రాత్రి పూట' కథనాల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. ఈ రచనలు కేరళలో, ముఖ్యంగా కుట్టనాడ్ వంటి ప్రాంతాలలో కుల అణచివేత, సౌందర్య బానిసత్వం, సామాజిక బాధల చరిత్రలను ఎలా ప్రేరేపిస్తాయో ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఈ కథనాలు సమూహం యొక్క పరిశుభ్రమైన, లేదా జాతిపరమైన ప్రాతినిధ్యాలను ఎలా ప్రతిఘటిస్తాయో, సమ్మిళితత్వం, సామాజిక ఊహ యొక్క ఆధిపత్య భావనలను సవాలు చేసే సంక్లిష్టమైన, మూర్తీభవించిన సామాజిక అనుభవాలను ఎలా ఎలుగెత్తి చాటుతాయో శ్లేషించారు.తొలుత, డాక్టర్ జోమీ అబ్రహం, అతిథిని పరిచయంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ వివరణతో ముగిసింది. జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రశ్నించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



## మార్చి 01లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్

# దరఖాస్తు సమర్పించాలి

*జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత*

**పెద్దపల్లి, జనవరి -30(వుదయం ప్రతినిధి) -**

మార్చి 01 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ & ఎయిడెడ్ పాఠశాలలోని గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు న్యూ స్కీం పథకం క్రింద, 9 నుంచి 10వతరగతి వరకు రాజీవ్ విద్యా దీవెన పథకము క్రింద గిరిజన విద్యార్థిని,
విద్యార్థులకు ప్రి–మెట్రిక్ స్కాలర్షిప్ ఈ–పాస్ లాగిన్ లో మార్చి 01 లోపు రిజిస్ట్రేషన్ చేసి హార్డ్ కాపీలను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం కరీంనగర్ గారికి త్వరితగతిన సమర్పించాలని, ఇతర వివరాలకు 9502664044 ఫోన్ నెంబర్ నందు సంప్రదించ గలరని గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎల్ఓసి అందజేత :ఎమ్మెల్యే జిఎంఆర్

*4 లక్షల రూపాయల విలువైన ఎల్ ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్*



**సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు. జనవరి 30(వుదయం ప్రతినిధి):**

ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ కి చెందిన కడాలి రాజేశ్వరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ధర్మపురిలో వనదేవతల వైభవం



- గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క.. సారాలమ్మ..
- భక్తుల పూనకాలు శివసత్తుల ఊగి సలాటలతో మార్మోగిన జాతర ప్రాంగణం

**ధర్మపురి, జనవరి 30 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి భక్తిపారవశ్యంలో మునిగి తేలింది.సమ్మక్క–సారలమ్మ జాతరలో భాగంగా శుక్రవారం అత్యంత కీలక ఘట్టం ఆవిష్కృత మైంది. తల్లులిద్దరూ గద్దెపైకి కొలువుదీరడంతో భక్తజనం పోటెత్తింది. మండలంలోని పరిసర గ్రామాల నుంచే కాకుండా, పట్టణంలోని నలుమూలల నుంచి వందలాది మంది భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం జనసంద్రంగా మారింది.పూనకాల తో హోరెత్తిన వాతావరణంఅమ్మవార్ల రాకతో జాతరలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిప డింది. డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవార్లను గద్దెపైకి చేర్చారు. ఈ క్రమంలో భక్తులు అమ్మ సమ్మక్క, తల్లీ సారలమ్మ అంటూ వేసిన నినాదాలతో ధర్మపురి పరిసరాలు మార్మోగాయి. పూజారి బైర బోయిన వెంకటయ్య పర్యవేక్షణలో భక్తులకు అమ్మవార్ల ఆశీర్వచనాలు అందజేశారు.తమ కోర్కెలు తీర్చాలని వేడుకుంటూ భక్తులు అమ్మవార్లకు బంగారం, ఒడిబియ్యం పోసి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.
మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వన దేవతలకు ఒడిబియ్యం పోసి, పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు.చైర్మన్ ఓల్లేపు శంకర్ రాజు ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేకంగా తాగునీటి సౌకర్యం, నీడ కోసం పందిళ్లు,ఇతర కనీస వసతులను ఏర్పాటు చేశారు. జాతలోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రాం నరసింహ రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై మహేష్ తన సిబ్బందితో కలిసి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తూ భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.
భక్తుల సౌకర్యార్థం మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.ముగింపు రోజు వరకు భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని జాతర కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# ఎన్నికల వార్తలపై నిఘా ఉంచాలి

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ,బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్ జనవరి 30(వుదయం ప్రతినిధి)**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న రాజకీయ వార్తలపై పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని డీపీఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (MCMC) కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దేవసహాయం తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ,-------- రోజువారీగా దినపత్రికలు, స్థానిక టీవీ ఛానళ్లలో ప్రసారమయ్యే వార్తలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రచారం అవుతున్న అంశాలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానిత పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వాటి వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు.సోషల్ మీడియాలో ప్రచారమయ్యే తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మీడియా సెంటర్‌కు సంబంధించిన అన్ని రకాల రికార్డులు, డాక్యుమెంటేషన్‌ను పక్కాగా నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కిరణ్ కుమార్, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది వెంకటయ్య, శ్రీను, శివ, రాము పాషా తదితరులు ఉన్నారు.

# ముందస్తు చర్యలు

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు,నీటి సమస్యల నివారణకు ఫిబ్రవరి 2వ నుండి ప్రత్యేక డ్రైవ్,గ్రామాల్లో నీటి సరఫరా వ్యవస్థపై నిశిత పరిశీలన

**నాగర్ కర్నూల్ ,జనవరి 30 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, మిషన్ భగీరథ యస్సి జగన్ మోహన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి జిల్లాలు త్రాగునీటి వేసవి ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు.తాగునీటి సరఫరా పై మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలు, ఎంపీ ఓలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,-------- రానున్న వేసవిలో నాగర్ కర్నూల్ జిల్లాలోని 754 హ్యాబిటేషన్లలోని 209326 కుటుంబాలకు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ఒక ఇంటికి 100 లీటర్ల తాగునీరు, పట్టణ ప్రాంతాల్లో ఒక ఇంటికి రోజుకు 150 లీటర్ల తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న 1216 ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు .అవసరం ఉన్నా దగ్గర ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలకు, వాటర్ వర్క్స్, గ్రామ పంచాయతీ పరిధిలో, మున్సిపల్ పరిధిలో టోల్ ఫ్రీ, కాల్ సెంటర్ నెంబర్లు ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మండలాల పరిధిలో గల నివాస ప్రాంతాలకు సరిపడా నీటి నిలువలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్న అంశం మీ అందరికీ అవగాహన ఉండాలని, అవగాహన ఉంటే సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించడానికి వీలవుతుందని అన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దాలని, తాగునీటి వ్యవస్థకు ఇబ్బంది తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు సరి చూసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య రాకుండా నిబద్ధతతో పని చేయాలని



సూచించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు.
ఫిబ్రవరి 2వ తేదీ లోపు జిల్లాలోని అన్ని గ్రామాల్లో మంచినీటి మరియు పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేసి, నీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశిస్తూ, అన్ని మండలాల ఎం.పీ.ఓలు మరియు మిషన్ భగీరథ ఏ.ఈలు మండల స్థాయి బృందాలుగా ఏర్పడి, ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, గ్రామ సెక్రటరీలతో కలిసి ప్రతి వీధిలో పర్యటించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఉన్న తాగునీటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా విజయ్ శ్రీ, మిషన్ భగీరథ ఈఈ గ్రీడ్ సుధాకర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

## పుర ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టండి ఎంపీ డీకే అరుణ

**నారాయణపేట టౌన్ జనవరి 30 (వుదయం ప్రతినిధి)**




కేంద్రం ఇచ్చిన నిధులతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమని మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి కి పట్టం కట్టాలని పాలమూరు పార్లమెంట్ సభ్యులు డి.కే.అరుణఅన్నారు.శుక్రవారం నారాయణపేట లో బిజెపిరాష్ట్రనాయకులు నాగురావు నామాజీ ,కే.రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఇంఛార్జి శ్రీకాంత్ తో కలిసి విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ లలో కేంద్రం ద్వారా వచ్చిన నిధులు, ప్రజల నుంచి వచ్చిన పన్నుల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందనీఅన్నారు.అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి చిల్లీ గవ్వ ఇవ్వలేదనివిమర్శించారు.మాటలు మాత్రం కోట్లు చేతల్లో చిల్లీ గవ్వలేదని అన్నారు.అభివృద్ధి చేస్తామని కోట్లాది నిధులు ప్రకటిస్తు న్నారని ఓట్ల కోసం జూటా మాటలు ఆడుతు న్నారని అన్నారు.కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని చెప్పా ల్సిన కక్కుర్తి హడావిడి మంత్రులకు ఎందుకనీ ప్రశ్నించారు.కేంద్రానికి పన్ను లు కడితే ఇస్తుందనీ ఆ నిధు లే రాష్ట్రానికి వస్తున్నాయని అని కొందరు మాట్లాడుతున్నారనీ అన్నారు.తెలంగాణ దేశంలో ఉందా లేదా అని అడుగుతున్నానని అన్నారు.ప్రజలు కడుతున్న పన్నుల నుంచి కాకుండా కాంగ్రెస్ నేత ల ఇండ్ల నుంచి ఆస్తులుఅమ్మి రాష్ట్ర ప్రభుత్వం నడుపుతు న్నారాచెప్పాలన్నారు.ఓట్ల కోసం జూటా మాటలు మానుకోవాలనీ హితవు పలికారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న పార్టీ బీజేపీ అన్నారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యం లేకుండా ఇస్తుందనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడంలో ఆలస్యం చేస్తుందనీఅభివృద్ధి కుంటు పడుతుందనీ విమర్శించారు.కేంద్రం ఇచ్చే నిధులు మేము చెప్పుకుంటాం రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన నిధులు మీరు చెప్పి దమ్ముంటే ఓట్లు అడ గండి అని సవాల్ చేశారు. రాజకీయాలు కాదు, అభి వృద్ధి కోసం పార్టీలకు అతీ తంగా కలసి పని చేయాలన్నారు.నారాయణపేట జిల్లా లో బీజేపీ కి మంచి ఆదరణ ఉందనీ ప్రజల విశ్వాసం కాపాడు కుంటామని అన్నారు.ఈసమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి,కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,ఎన్నికల ఇంఛార్జి శ్రీకాంత్,కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,నాయకులు మిర్చి వెంకటయ్య,శంకు ఉమేష్ ,సత్య రఘుపాల్ , పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ పాల్గొన్నారు.

# కొడకండ్ల కెనాల్‌కు నీటి విడుదల

## మంత్రి ఉత్తమ్‌కు ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్, జనవరి 30 (వుదయం ప్రతినిధి)**

ఎండిపోతున్న పంట పొలాలను కాపాడేందుకు కొడకండ్ల కెనాల్ ద్వారా సాగు నీటిని విడుదల చేయడం పట్ల గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే స్పందించిన సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
వేగంగా కదిలిన గజ్వేల్ పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులను గురువారం నర్సారెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ ఈఎన్సీ శివ చరణ్ తేజ మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, 24 గంటల వ్యవధిలోనే (శుక్రవారం) కొడకండ్ల కెనాల్ వద్ద నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారులు వెంటనే నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని స్పష్టం చేశారు
. అయితే, రబీ సాగు పూర్తయ్యే వరకు నీటి లభ్యత ఉండేలా రైతులు జాగ్రత్త వహించాలని, నీటిని వృధా చేయకుండా కేవలం పంట పొలాలకు మాత్రమే వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల స్థానిక రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

## సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 30(వుదయం జిల్లా ప్రతినిధి):**



మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామంలో నేడు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు నేడు (శనివారం) కుదురుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 9గంటలకు ప్రజలకు బ్యాంకింగ్, పొదుపు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించేందుకు బ్యాంకుల సేవలపై ఆర్థిక అక్షరాస్యత సదస్సులు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. పొదుపు, సరైన పెట్టుబడులు, ఆస్తుల రక్షణ మరియు డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సదస్సుల్లో
అవగాహన కల్పిస్తారని అన్నారు ఈ సమావేశం లో మహాదేవపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ తోపాటు జానపద కళాకారులు పాల్గొంటారని గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని సర్పంచ్ కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

*గజ్వేల్ రవాణా విభాగ నిరీక్షకులు మురళి*

**గజ్వేల్, జనవరి 30 (వుదయం ప్రతినిధి)**




రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని, రవాణా నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని గజ్వేల్ రవాణా విభాగ నిరీక్షకులు యం. మురళి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం సురక్షిత ప్రయాణ అవగాహన కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గోవిందాపురం గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం శిబిర విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు నిబంధనలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్లే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఒక చిన్న ప్రమాదం ఒక కుటుంబాన్ని మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా తలకవచం ధరించాలని, సీటు పట్టీ ధరించాలని, అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, అలా చేస్తూ పట్టుబడితే పదివేల రూపాయల జరిమానా విధిస్తామని, రెండోసారి పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. గ్రామం జాతీయ రహదారిపై ఉన్నందున రోడ్డు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనం నడిపే సమయంలో వాహన పత్రాలు మరియు భీమా కలిగి ఉండాలని తెలిపారు. పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ వాహన చోదక పత్రం తీసుకోవాలని, విద్యార్థి దశ నుంచే నిబంధనలు పాటించడం ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో సేవా పథకం సమన్వయకర్త రాజు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయుడుపాలెం సెక్షన్ కు ఉత్తమ పనితీరు అవార్డు

**వేంసూరు, వుదయం**




మండల పరిధిలోని రాయుడుపాలెం సెక్షన్ కు గడచిన 2025 సంవత్సరం గాను ఉత్తమ ప్రతిభ అవార్డును కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ సీఎండి టి జి ఎన్పి డిసిఎల్ వరంగల్ వారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డును ప్రకటించారు.ఇట్టి అవార్డును పాత ఐదు జిల్లాలు అనగా ఖమ్మం వరంగల్ నిజామాబాద్ కరీంనగర్ మరియు ఆదిలాబాద్ జిల్లాలో గల మొత్తం 358 సెక్షన్లలో రాయుడుపాలెం సెక్షన్ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. నిరంతరాయమైన విద్యుత్ సరఫరా, ట్రాన్స్ఫర్ ఫెయిల్యూర్స్ తగ్గించుట, రెవెన్యూ కలెక్షన్స్, కొత్త లైన్లు, ప్రమాదకరమైన లైన్లు మార్చడం, మిడిల్ పోల్స్, డ్యామేజి పోల్స్,33 కెవి కొత్త లైన్లు, పని తీరు సరిగా లేని మీటర్లు మార్చుట,లో ఓల్టేజ్ సమస్యలను అధిగమించుట,వినియోగదారుల సమస్యల పరిష్కారం, సబ్ స్టేషన్ ల ఆధునీకరణ,మరియు కొత్త సర్వీస్ కనెక్షన్స్ రిలీజ్ మొదలగు వాటి అనుగుణంగా ఇట్టి అవార్డును ప్రకటించారు.ఇట్టి అవార్డును శుక్రువారం నాడు సిబ్బంది సమక్షం లో ఏఈ అనిల్ కుమార్ సెక్షన్ కు అంకితం చేసినారు.ఈ కార్యక్రమం లో సబ్ ఇంజనీర్,లైన్ ఇన్స్పెక్టర్, లైన్మన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# కళలను ప్రోత్సహించాలి:ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబి రెడ్డి




**మధిర, వుదయం:**

కళలను ప్రోత్సహించాలని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు సాక్షి డివిజనల్ స్టాఫ్ రిపోర్టర్ అట్లూరి సాంబి రెడ్డి అన్నారు.శుక్రవారం బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపంలో మాటూరు పేట శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ వ్యవస్థాపకులు గడ్డం సుబ్బారావు ఆధ్వర్యంలో తెలుగు రెండు రాష్ట్రాల స్థాయి ఏకపాత్రాభినయం, సన్నివేశాల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అట్లూరి సాంబి రెడ్డి మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలను ప్రోత్సహించేందుకు శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ వ్యవస్థాపకులు గడ్డం సుబ్బారావు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. అంతేకాకుండా కళలు ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావచ్చు అన్నారు. మధిర ప్రాంతం కళలకు పుట్టినిల్లు అన్నారు.వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన ఏక పాత్రాభినయం సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొన్న కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ శాఖ మాజీ చైర్మన్, రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, గడ్డం సుబ్బారావు, మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పాగి బాలస్వామి న్యాయ నిర్ణీతలుగా పాకాలపాటి రోశయ్య చౌదరి, తాటికొండల నరసింహారావు,గడదాసు రవీంద్ర న్యాయ నిర్దేతలగా వ్యవహరించారు.

# 31వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసిన యెర్నేని కుసుమ బాబు



**కోదాడ, వుదయం**

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో 31వ వార్డు నుంచి మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు శుక్రవారం భారీ జన సమూహంతో మున్సిపాలిటీ కార్యాలయానికి తరలి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆశీస్సులు, మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గతంలో సర్పంచ్‌గా చేసిన అభివృద్ధి పనులే తన బలమని తెలిపారు. నామినేషన్‌కు ముందు ఆమె దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పురపాలక ఎన్నికలపై అడిషనల్ డీజీ మల్టీజోన్—2 సమీక్ష ఎస్పీలకు కీలక ఆదేశాలు




**గద్వాల, వుదయం**

పురపాలక ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అడిషనల్ డీజీ, డి.ఎస్. చౌహాన్, మల్టీజోన్–II శుక్రవారం అన్ని జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ (విసీ) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణపై పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ దశల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యం, నగదు పంపిణీపై కఠిన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు విషయంలో ఎక్కడా సడలింపు ఉండరాదని స్పష్టం చేస్తూ, ప్రతి జిల్లాలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని కాపాడాలని ఎస్పీలకు సూచించారు. ఈ సందర్భంగా జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పురపాలక ఎన్నికల సందర్భంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి అడిషనల్ డీజీ, మల్టీ జోన్–II కి వివరించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తో పాటు అదనపు. ఎస్పీ కె. శంకర్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై కె.టి.మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ పై రాజకీయ కక్ష సాధింపు ఆపాలి..

## ప్రభుత్వ రాజకీయ కుట్రలను తిప్పి కొడతాం

## బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్

**దమ్మపేట, వుదయం:**




తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ కుతంత్రాలను నిరసిస్తూ దమ్మపేట మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మందలపల్లి X రోడ్డు (హైవే) పై భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఆరు గ్యారెంటీలు, 420 దొంగ హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, గత పది నెలలుగా పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజల దృష్టి మళ్లించడానికి బీఆర్ఎస్ అధినాయకత్వంపై అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని మండిపడ్డారు. 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ సాధించి, పదేళ్ల పాలనలో రాష్ట్ర రూపు రేఖలు మార్చిన అచ్చమైన తెలంగాణ వాది కేసీఆర్ అని కొనియాడారు. హరీష్ రావు, కేటీఆర్ తర్వాత ఇప్పుడు సాక్షాత్తు కేసీఆర్‌కు సిట్ (సిట్) నోటీసులు ఇవ్వడం వెనుక రాజకీయ కక్ష తప్ప మరేమీ లేదని ఆయన స్పష్టం చేశారు. విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, త్వరలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ సమాజం బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఈ రాజకీయ నాటకాలను స్వస్తి పలికి, అక్రమ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరావు,మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు,,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు, జలగం వాసు, దేవరపల్లి అజయ్, ఆళ్ల జంగం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానిది "డైవర్షన్ పాలిటిక్స్" తప్ప మరొకటి కాదు..ఏమిరెడ్డి నర్సిరెడ్డి

**వుదయం, శాలిగౌరారం:**




రాష్ట్ర ప్రభుత్వానిది "డైవర్షన్ పాలిటిక్స్" తప్ప మరొకటి కాదని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం..తెలంగాణ రాష్ట్ర సాధకుడైన కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం ముమ్మాటికీ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేధిస్తున్నదని, ఎన్ని నోటీసులు ఇచ్చినా, అక్రమ కేసులు పెట్టిన రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని అన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ గడిపర్తి శ్రీనివాసరావు

**వేంసూర్, వుదయం**



మండల పరిధిలోని జయలక్ష్మి పురం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ రూ 9, లక్షల నిధులతో తొమ్మిది మీటర్లకు సీసీ రోడ్డు పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ గడిపర్తి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.

# 2వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వీరపునేని రాధికా బాబి



**సత్తుపల్లి, వుదయం**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీస్సులతో సత్తుపల్లి మున్సిపాలిటీ 2 వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వీరపునేని రాధికా బాబి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారని బాబి తెలిపారు.

# తొగ్గుడెం మినీ మేడారం భక్తులతో కిటకిటలాడిన జాతర..

**వుదయం, పినపాక**



నియోజకవర్గం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం తొగ్గూడెం గ్రామంలో నిర్వహించిన మినీ మేడారం సమ్మక్క సాలమ్మ జాతర కు తరలివస్తున్న మా దైవం అంటూ కులదైవం అంటూ ఆచారాలను పాటిస్తూభక్తిశ్రద్ధల నడుమ కొనసాగింది. సంప్రదాయ ఆచారాల ప్రకారం గద్దెలపైకి సమ్మక్క తల్లిని తీసుకురావడం ఈ పవిత్ర ఘట్టాన్ని దర్శించుకునేందుకు పరిసర గ్రామాలతో పాటు దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జాతర ప్రాంగణం భక్తుల జయజయ ధ్వానాలతో మార్మోగగా, సమ్మక్కసాలమ్మ తల్లులకు భక్తులు మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు, ముక్కులను చెల్లిస్తూ అభిషేకాలు, నైవేద్యాలు సమర్పించారు.
అమ్మవారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో పరవశించారు.
ఈ పవిత్ర జాతర సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని గద్దెల వద్ద సమ్మక్క–సారలమ్మ కులదేవతకి ప్రత్యేకంగా మొక్కులు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జాతరకు వచ్చిన భక్తులను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. జాతరను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే హాజరుతో జాతర మరింత వైభవంగా, ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో నరేష్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్, మైనార్టీ అధ్యక్షులు రహీం భాష, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు.

# మేడారం కులదేవతకు నిలువెత్తు బంగారం వచ్చిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, వుదయం**



మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరలో పినపాక నియోజకవర్గ పాయం వెంకటేశ్వర్లు భక్తి శ్రద్ధలతో పాల్గొని సమ్మక్కసారలమ్మ కుల దేవత కు నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే పాయం అనంతరం జాతర సందర్భంగా హాజరైనమంత్రి సీతక్కని మరియు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోపేరం వెంకటేశ్వర్లు జానంపేట ఉప సర్పంచ్ దాట్ల రాజేష్, కొరస బాలకృష్ణ, ఏడుళ్ళ యేసు బాబు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్న ప్రసాద వితరణ




**మధిర, వుదయం**

మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు దోసపాటి కళ్యాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్న దానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు.కటకం న ర సింహారావు, క స్తూరిబాయి, శాఖమూడి రంగారావు,రమాదేవి కుమార్తె హాసిని పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమంనిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు,అన్నదాన కమిటీ చైర్మన్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు, గ్రేటర్ వాసవి క్లబ్అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా రంగా రూప నామినేషన్

**మధిర, వుదయం**

మధిర మున్సిపాలిటీలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా రంగా రూప శుక్రవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్న రంగా రూపకు కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా నినాదాలతో మద్దతు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని రంగా రూప తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వన మా కిరణ్ కుమార్, టీవీ రెడ్డి, కోట నాగరాజు, వంగవీటి రాజశేఖర్, నేరెళ్ల శ్రీనివాసరావు, మైల వరపు శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం పర్యాటక భవిష్యత్తుకు దిశానిర్దేశం

## ఖిల్లా రోప్‌వే పనులపై మంత్రి తుమ్మల ఫోకస్

**ఖమ్మం, వుదయం**



ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్ష

ఖమ్మం పర్యాటక రంగాన్ని కొత్త మలుపు తిప్పే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తున్న చారిత్రక ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరానికి పర్యాటక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.
సచివాలయంలో కీలక భేటీ
శుక్రవారం హైదరాబాద్‌లో రోప్‌వే నిర్మాణ బాధ్యతలు చేపట్టిన రోప్‌వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తైన దశలు, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగింది.పనుల స్థితిగతులపై సమీక్ష రోప్‌వే నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలకు సవివరంగా వివరించారు. భూసేకరణ, సాంకేతిక అంశాలు, నిర్మాణ పనుల షెడ్యూల్‌పై సమగ్ర నివేదిక సమర్పించారు. పనులు మరింత వేగంగా సాగేందుకు అవసరమైన అంశాలను మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నారు.పర్యాటక శాఖ మంత్రి మరియు అధికారులతో ఫోన్‌లో సమీక్ష ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు టూరిజం కమిషనర్ వల్లూరి క్రాంతితో ఫోన్‌లో మాట్లాడారు. ఖిల్లా రోప్‌వే నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి, పనులు ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులు పునాది స్థాయిలో వేగవంతం అయ్యేలా చూడాలని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రోప్‌వే కంపెనీ ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ చిన్నచిన్న సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎక్కడా పనులు ఆగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఖమ్మం పర్యాటకానికి కీలక ప్రాజెక్టు చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఖమ్మం ఖిల్లా ప్రాంతానికి రోప్‌వే నిర్మాణం పూర్తయితే పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. రోప్‌వే ద్వారా ఖిల్లా ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, దీంతో ఖమ్మం నగర ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని తెలిపారు.ప్రభుత్వం నుంచి పూర్తి సహకారంఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా నిలిచే ఈ రోప్‌వే నిర్మాణానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వ పరంగా అందిస్తామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. రోప్‌వే కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీకి పూర్తి భరోసా కల్పిస్తూ, పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసి పనిచేస్తుందని తెలిపారు.ఉపాధి అవకాశాలు – స్థానిక అభివృద్ధి
ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు పూర్తయితే పర్యాటకుల సంఖ్య పెరగడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. హోటళ్లు, రవాణా, గైడ్ సేవలు తదితర రంగాలకు డిమాండ్ పెరిగే అవకాశముందని చెబుతున్నారు. ఖమ్మం నగరాన్ని పర్యాటక పటంలో ప్రత్యేకంగా నిలబెట్టే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు భవిష్యత్తులో జిల్లాకు కీలక ఆర్థిక వనరుగా మారుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన

**ఖమ్మం, వుదయం బ్యూరో**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతి పిత మహాత్మా గాంధీ గారి 78 వ వర్ధంతిని కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది.ఈరోజు ది 30-01-2026 న జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతిపిత మహాత్మా గాంధీ 78 వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించనైనది ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనమండలి మాజి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి,మరియు ముఖ్య నాయకులు శ్రేణులతో కలిసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహం చేయడమే అని అ స్పృశ్యత కు వ్యతి రేకంగా గాంధీ పెద్ద యుద్ధం చేసిన మహానుబావుడని కొనియాడారు. అన్ని జాతులు మతాలు కలగలిసి సమైక్యంగా అనే విలువలతో ప్రపంచ వ్యాప్తంగా నైతిక రాజకీయానికి మార్గదర్శి అని , గాంధీ ఐడియాలజీ లేకుండా దేశం ఇంతటి ప్రశాంతతను పొందేది కాదని, మార్టిన్ లూథర్ కింగ్ అమెరికాలో నల్ల జాతీయులు హక్కులు సాధించిన, నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాకు తెచ్చినా మాత్మని అహింసా మార్గమే వారు ఆదర్శంగా తీసుకున్నారని, గాంధీ లేకుండా దేశ స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర సంవత్సరములు గడిచాక గాంధీని హత్య చేసిన గాడ్సేని కీర్తిస్తూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు భారతజాతి నైతికత మీద దాడి జీవించాలనే ఆకాంక్ష కోసం ఆయన చెల్లించిన మూల్యం–ప్రాణం,ప్రజాస్వామ్యంలో హింసను, హత్య చేసిన వారిని కీర్తించడం అంటే ప్రజాస్వామ్య స్ఫూర్తి ని దెబ్బతీయడమే అని అన్నారు. మనం అందరం గాంధీ చూపిన మార్గంలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వాడేబోయిన నరసింహారావు, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య..

**భద్రాద్రి కొత్తగూడెం, వుదయం**




జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా పారదర్శక వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పూర్తి బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సూచించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఏఈఓలు తహసీల్దార్లు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఎఫ్ఎస్‌టీ స్టాటిక్ సర్వెలెన్స్ టీములు ఎస్ఎస్‌టీ వీడియో సర్వెలెన్స్ టీములు వివిఎస్‌టీ వీడియో వ్యూయింగ్ టీములు వివీటీ లతో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు 8 స్టాటిక్ సర్వెలెన్స్ టీములు 8 వీడియో సర్వెలెన్స్ మరియు వీడియో వ్యూయింగ్ టీములు జీఎస్టీ అధికారులు 8 మంది అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్లు ఏఈఓలు 10 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను కట్టుదిట్టంగా అమలు చేస్తూ ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగితే తక్షణమే చర్యలు తీసుకునే విధంగా అన్ని బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కఠిన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు మద్యం బహుమతులు తదితర ప్రలోభకర అంశాల పంపిణీని అడ్డుకునేందుకు ఎఫ్ఎస్‌టీ ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు ప్రచార సామగ్రి ర్యాలీలు సభలు పత్రికా ప్రకటనలు సోషల్ మీడియా ప్రచారం వంటి అన్ని అంశాలపై సమగ్ర అవగాహనతో పర్యవేక్షణ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఖర్చును ఖచ్చితంగా నమోదు చేసి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఖర్చుల ఖాతాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల విధుల్లో ఉన్న అన్ని బృందాలు ప్రతిరోజూ నిర్వహించిన తనిఖీలు స్వాధీనాలు నమోదైన కేసులు తదితర వివరాలతో కూడిన రోజువారీ నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని చేపట్టిన ప్రతి చర్యను ఖచ్చితంగా నమోదు చేసి స్వాధీనాల వివరాలను అధికారిక రికార్డుల్లో పొందుపరచాలని ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఎటువంటి చిన్న నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తహసీల్దార్లు ఎన్నికల నిర్వహణకు నియమిత వివిధ బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ముమ్మరంగా బార్ కౌన్సిల్ ఎన్నికల ఓటింగ్

**కోదాడ, వుదయం:**



తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో భాగంగా కోదాడ పోలింగ్ కేంద్రం నెం. 6 9 లో ముమ్మరంగా ఓటింగ్ కొనసాగింది. మొత్తం 117 మంది ఓటర్లలో 115 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ పోలింగ్ కేంద్రానికి ప్రధాన రిటర్నింగ్ ఆఫీసర్‌గా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పరిశీలకులుగా మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్ వ్యవహరించారు. పోలింగ్ ఏర్పాట్లను బార్ అసోసియేషన్ నిర్వహించగా, పలువురు సీనియర్ న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా పని చేయాలి

- సాధారణ పరిశీలకుడు ప్రశాంత్ కుమార్
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం

**కామారెడ్డి, జనవరి 30 (వుదయం) :**



ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు గాను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీవోలు, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు సాధారణ పరిశీలకుడు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ హాజరై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల విశ్వసనీయతను కాపాడడంలో పీవో, ఏపీవోల పాత్ర అత్యంత కీలకమైనదని వారి నిబద్ధత, పారదర్శకతతో ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు ఎదురయ్యే వివిధ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణలో భాగంగా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈఓ ఎస్.రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, పీవో, ఏపీవోలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి
- నామినేషన్ స్వీకరణ కేంద్రం సందర్శన

**కామారెడ్డి, జనవరి 30 (వుదయం) :**

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గత బుధవారం నుంచి మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ జరుగుతున్నదని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ తేదీ 31వ తేదీ కాగా, తదుపరి ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇప్పటి వరకు అందిన నామినేషన్ల సంఖ్య, నియమించిన ఆపరేటర్ల వివరాలు, అభ్యర్థుల సంఖ్య, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల ఏర్పాటు, శిక్షణ తరగతుల నిర్వహణ, వెబ్‌కాస్టింగ్ సదుపాయం, ప్రింటింగ్ ప్రెస్ వివరాలు, బ్యాలెట్ బాక్సుల సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీవో వీణ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసీల్దార్ జనార్దన్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## దయాళ్ సేవలు మరువలేనివి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 30 (వుదయం)**

కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా గత ఆగస్టులో రిటైర్డ్ అయిన శ్రీరామ్ విద్యా ప్రాంగానికి చేసిన సేవలు మరువలేనివని భావితరాల వారు ఆ సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా ప్రభుదయాలను ప్రత్యేకంగా అభినందిస్తూ పంపిన ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం కలెక్టరేట్ లో అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖలో మరువలేని సేవలు అందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతలగా తీర్చిదిద్ది వారికి సరైన మార్గదర్శకత్వం వహించిన వీరి సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.తదుపరి రాష్ట్ర విద్యాశాఖ వారు ప్రతినెల రిటైర్ అయ్యేటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు పంపే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెలలో పదవీ విరమణ పొందబోతున్న ఏడుగురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు రాష్ట్ర విద్యాశాఖ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్,సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు,ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.



## అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

- ఎస్పీ రోహిత్ రాజు
- నామినేషన్ కేంద్రాన్ని సందర్శన

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 30 (వుదయం):**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అభ్యర్థులు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు.గుంపులు గుంపులుగా రావడం నినాదాలు చేయడం ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ మెటల్ డిటెక్టర్లు,బారికేడ్లు,ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.జిల్లాలో శాంతియుత,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు.



## నామినేషన్ల ప్రక్రియ పక్కాగా ఉండాలి

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు
- ధర్మపురి కేంద్రాన్ని పరిశీలన
- జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు

**ధర్మపురి, జనవరి 30 (వుదయం):**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఈ ప్రక్రియను పారదర్శ కంగా నిర్వహించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీ చరణ్ సుదామారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ధర్మపురి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల స్వీకరణ తీరు, రిజిస్టర్ల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న అధికా రులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు.అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలు, ధ్రువీకరణ పత్రాలను రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి. నామినే షన్ కేంద్రాల వద్ద అభ్యర్థులకు సందేహ నివృత్తి కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలి. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్, నిరంత రం అప్రమత్తంగా ఉంటూ నిబంధనల ఉల్లంఘనలపై నిఘా ఉంచాలి.పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్ణయించిన వ్యయ పరిమితికి లోబడే ఖర్చు చేయా లని అబ్జర్వర్ సూచించారు. ఇందుకోసం అభ్యర్థులు ప్రత్యే కంగా బ్యాంక్ ఖాతా ప్రారంభించా లని, ప్రతి పైసా లెక్క చూపాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశం చారు. ఈ తనిఖీల్లో ఆర్డీవో, స్పెష ల్ ఆఫీసర్ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, డిఎస్పీ రఘు చందర్, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష




**వరంగల్, జనవరి 30 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

పురపాలక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన విధి విధానాలు, ఎన్నికల ఖర్చుల నియంత్రణపై చర్చించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రేట్ చార్ట్‌ను ఖరారు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో పార్టీ అభ్యర్థి లక్ష రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు. అలాగే చేసిన ప్రతి



ఖర్చును లెక్కల రూపంలో నమోదు చేసి, సంబంధిత అధికారులకు సమర్పించాల్సిందిగా సూచించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, డీపీవో కల్పన, బీఎస్పీ పార్టీ తరఫున హరిశంకర్, వైఎస్సార్‌సీపీ తరఫున రజినీకాంత్, బీఎస్పీ పార్టీ తరఫున అనిల్ కుమార్, ఏఐ ఎం ఐ ఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలన...**

వర్ధన్నపేట వుదయం ప్రతినిధి: వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి వర్ధన్నపేట మున్సిపల్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు.జిల్లాలోని వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల కేంద్రాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. టీ. పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహశీల్దార్ విజయ్, ఎంపీడీవో వెంకటరమణ ,నోడల్ ఆఫీసర్ నరసింహామూర్తి, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.

# లెప్రసీ వ్యాధిగ్రస్తులపై వివక్షతను చూపొద్దు

### అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్మోహన్ రావు

**హనుమకొండ, జనవరి 30 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

సమాజంలో లెప్రసీ పట్ల అవగాహనలో కలిగించడంతోపాటు చిన్నచూపుకు గురవుతున్న లెప్రసీ రోగులను ప్రజలు వివక్షత చూపెట్టకుండా ప్రేమను చూపించి ఆదరించాలని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ డిఎంహెచ్ఓ, జిల్లా కుష్టు నిర్మూలనాధికారి డా. మధన్ మోహన్ రావు అన్నారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనా దినం (జనవరి 30) సందర్భంగా శుక్రవారం నగరంలోని పోచమ్మకుంట పట్టణ ఆరోగ్యకేంద్రంలో డా.దీప్తి అధ్యక్షతన జరిగిన స్పర్శ్ లెప్రసీ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేటి నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు లెప్రసీ ఫోర్ట్ నైట్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్నీ పాఠశాలలలో, గ్రామాలలో పట్టణ మురికి వాడలలో లెప్రసీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ ఇంకా ఈ కాలంలో వివక్షత భయంతో లెప్రసీ టీబీ, హెచ్ఐవి గురించి కొందరు మొదటి దశలోనే పరీక్షలు చేసుకుని చికిత్సకు వెనుకాడుతున్నారని, ఆలస్యం చేస్తున్నారని వారికి ప్రభుత్వం



ఉచితంగా అందించే ఈ ఖరీదైనవమందుల నాణ్యతను తెలియజేసి పూర్తిగా చికిత్స తీసుకునేలా ఫాలోఅప్ చేయాలన్నారు.

జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సందెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంటింటికీ లెప్రసీ గూర్చి అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు. సమాజంలో విభిన్న సమావేశాల్లో దీని గురించి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ. డీఎంహెచ్ఓ డా.ప్రదీప్‌రెడ్డి, పిటిసిఓ డా. హిమబిందు, పిఓ ఎంసిహెచ్ డా. రుబీనా, పిఓ డిటిటి డా. ప్రభుదాస్ లెప్రసీ గూర్చి అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సందెల శ్రీనివాస్,జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, హెచ్ఈఈఓ చంద్రశేఖర్, ఎస్ఓ ప్రసన్నకుమార్, డిపిఎంఓ రవీందర్, సిహెచ్ ఓ మాధవరెడ్డి సిఓ సరిత , హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఎఎన్ఎం లు, ఆశాలు, కెయుసి నుండి ఎంఎస్ డబ్ల్యూ విద్యార్థులు, ప్రజలు, కాకతీయ యూనివర్సిటీ సైకాలజీ విద్యార్థులు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించిన బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, జనవరి 30 (వుదయం) :**

కోదాడ నియోజకవర్గ పరిధి చిలుకూరు మండలం మాధవగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి మొక్కులు చెల్లించి, గ్రామ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకోవడంతో మాధవగూడెం గ్రామం భక్తిశ్రద్ధలతో కిటకిటలాడింది. సంప్రదాయ పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



## సమాజానికి ఆదర్శం

- పర్యావరణ పరిరక్షణకు అడ్వకేట్ కృషి
- 28 ఏళ్లుగా సైకిల్‌పైనే ప్రయాణం
- ప్రేరణ పొందుతున్న పట్టణ ప్రజలు

**సిద్దిపేట, జనవరి 30 (వుదయం)**

పర్యావరణ పరిరక్షణకు నిదర్శనంగా నిలుస్తూ, సమాజానికి ఆదర్శంగా మారారు సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామానికి చెందిన అడ్వకేట్ రఘుపతిరెడ్డి. గత 28 సంవత్సరాలుగా ప్రతిరోజూ సిద్దిపేట పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ నుంచి కోర్టు వరకు సుమారు 6 కిలోమీటర్ల దూరాన్ని సైకిల్‌పైనే ప్రయాణిస్తూ పర్యావరణ పరిరక్షణకు తనవంతు సేవ అందిస్తున్నారు. న్యాయవృత్తిలో బిజీగా ఉండే అడ్వకేట్ అయినప్పటికీ, సౌకర్యాల వైపు మొగ్గు చూపకుండా సైకిల్‌ను తన జీవనశైలిగా మలుచుకున్నారు. తన వద్ద బైక్, కారు ఉన్నప్పటికీ వాటిని వినియోగించకుండా పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో సైకిల్‌పైనే కోర్టుకు వెళ్లడం ఆయన ప్రత్యేకత. ఈ సందర్భంగా అడ్వకేట్ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ, "సైకిల్ ప్రయాణం వల్ల ఆరోగ్యం బాగుంటుంది. ఆకలి సరిగ్గా వేస్తుంది, నిద్ర కూడా ప్రశాంతంగా పడుతుంది. ముఖ్యంగా కాలుష్యం తగ్గించడంలో మనవంతు బాధ్యతగా భావించి ఈ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను. సైకిల్ అంటే నాకు ప్రేమ" అని తెలిపారు. ప్రతిరోజూ కోర్టుకు సైకిల్‌పై వెళ్తున్న రఘుపతిరెడ్డిని చూసి యువత, న్యాయవాదులు, పట్టణ ప్రజలు సైతం ప్రేరణ పొందుతున్నారు. ఆధునిక జీవనశైలిలో వాహనాలపై ఆధారపడుతున్న ఈ రోజుల్లో, సైకిల్ ప్రయాణంతో ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమతుల్యం చేస్తూ ఆయన చూపుతున్న మార్గం ఆదర్శనీయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణాన్ని కాపాడాలంటే పెద్ద కార్యక్రమాలు అవసరం లేదని, చిన్న ప్రయత్నమే పెద్ద మార్పుకు దారి తీస్తుందని అడ్వకేట్ రఘుపతిరెడ్డి నిరూపిస్తున్నారు.



## పోలీస్ శాఖకు గర్వకారణం

- గ్రూప్-3లో ఆడిటర్‌గా ఎంపికైన కానిస్టేబుల్ సందీప్‌రెడ్డి
- శాలువాతో సత్కరించి, విధులకు రిలీవ్ చేసిన
- సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్

**సిద్దిపేట, జనవరి 30 (వుదయం)**

పట్టుదల ఉంటే ఎంతటి కఠినమైన లక్ష్యాలనైనా సాధించవచ్చని సిద్దిపేట టూ టౌన్ కానిస్టేబుల్ ఎర్రవల్లి సందీప్ రెడ్డి నిరూపించారు. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే, ఇటీవల విడుదలైన టీఎస్పీఎస్సీ గ్రూప్–3 ఫలితాలలో ఆయన ఆడిటర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ ఈరోజు సందీప్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో అత్యంత బాధ్యతాయుతమైన విధుల్లో ఉంటూ, క్రమశిక్షణతో చదివి ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల ఇన్‌స్పెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. సందీప్ రెడ్డి కృషి తోటి సిబ్బందికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. అనంతరం సిద్దిపేట పోలీస్ యూనిట్ నుండి ఆయనను ఉన్నత ఉద్యోగ బాధ్యతల నిమిత్తం విధులకు రిలీవ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొని సందీప్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. తన ప్రిపరేషన్, విధి నిర్వహణలో తనకు వెన్నుదన్నుగా నిలిచిన పై అధికారులకు, తోటి కానిస్టేబుల్స్‌కు సందీప్‌రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 'అరైవ్ అలైవ్' పోటీ విజేతలకు బహుమతులు

- పార్టిసిపేషన్ సర్టిఫికెట్ల పంపిణీ
- అందజేసిన జిల్లా కమిషనర్ రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట, జనవరి 30 (వుదయం)**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన 'అరైవ్ అలైవ్' సోషల్ మీడియా వీడియోల పోటీ విజేతలను కమిషనర్ రష్మీ పెరుమాళ్ గురువారం బహుమతులు ప్రకటించారు. కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పోటీలో మొదటి స్థానం సాధించిన మన సిద్దిపేట అడ్డా ఇన్‌స్టాగ్రామ్ పేజ్ ప్రతినిధులను మరియు రెండో స్థానంలో నిలిచిన 'ఫ్లాష్ ఫ్రేమ్ 35' విజేతలను ఆమె అభినందించి, బహుమతులు అందజేశారు. అలాగే, పోటీలో పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ద్వారా ఒక సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని, ముఖ్యంగా యువతను రోడ్డు భద్రతా నియమాలపై చైతన్యపరచడంలో ఈ షార్ట్ వీడియోలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కేవలం జరిమానాలు మాత్రమే పరిష్కారం కాదని, ప్రతి డ్రైవర్‌లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పట్ల అవగాహన ఉండాలని ఆమె సూచించారు.



యువత తమ సృజనాత్మకతను కేవలం వినోదానికే పరిమితం చేయకుండా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ఒక సాధనంగా మలుచుకోవాలని కోరారు. కేవలం రోడ్డు భద్రతతోనే ఆగకుండా.. మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలు, మద్యపాన వ్యసనం వల్ల కలిగే నష్టాలు, పోలీస్ సేవలపై కూడా వినూత్నమైన వీడియోలు రూపొందించి ప్రజలను చైతన్యపరచాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, శ్రీధర్ గౌడ్, లక్ష్మి బాబు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముగిసిన మున్సిపల్ నామినేషన్ల గడువు

### కోదాడలో పోటెత్తిన అభ్యర్థులు

**కోదాడ, జనవరి 30 (వుదయం) :**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన శుక్రవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం అభ్యర్థులు, మద్దతుదారులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే వివిధ పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలతో వచ్చి నామినేషన్లు సమర్పించారు. గడువు ముగిసే వేళ నామపత్రాల దాఖలుకు పోటీ పెరగడంతో కార్యాలయ ఆవరణలో కోలాహలం నెలకొంది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నేటితో నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

**నాగర్ కర్నూల్, వుదయం**

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్



గర్భవతులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించి అమ్మాయా, అబ్బాయా అని చెప్పినచో నిర్వాహకులపై మరియు వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్ అన్నారు శుక్రవారం నాడు జిల్లాలోని కల్వకుర్తి పట్టణంలోని ప్రైవేటు స్కానింగ్ సెంటర్స్ , హాస్పిటల్స్ను డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో కూడా అమ్మాయిలపై వివక్ష వలన కొందరు స్కానింగ్ ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకుని అబార్షన్స్ చేయించుకోవడం వలన నాగర్ కర్నూల్ జిల్లాలో 1000 మంది అబ్బాయిలకు 894 అమ్మాయిలకు జన్మనిస్తున్నారని తెలిపారు. దీని వలన లింగ నిష్పత్తిలో చాలా వ్యత్యాసం ఏర్పడుతుంది. ప్రస్తుతం అమ్మాయిలు అబ్బాయిలతో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాలలో రాణిస్తున్నారు. కావున అమ్మాయిలపై వివక్ష తగదని డి ఎం హెచ్ ఓ గారు తెలిపారు. ప్రైవేటు స్కానింగ్ సెంటర్స్ లో నిర్వహిస్తున్న స్కానింగ్ పరీక్షలను, రికార్డులను, ఫామ్ ఎఫ్ లను తనిఖీ చేశారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం బోర్డులను తప్పనిసరిగా స్కానింగ్ సెంటర్ లో ప్రదర్శించాలని వైద్యులకు తెలియజేశారు. లింగ నిదారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించుకున్న వారికి 3 మూడు సంవత్సరాల జైలు, 50,000 రూపాయల జరిమానా విధించబడును. స్కానింగ్ సెంటర్స్ ను నిబంధనల ప్రకారం నిర్వహించాలి, రేట్ల పట్టికను బయట ప్రదర్శించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలచారి ఇతర డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో AO గారికి వినతి పత్రం ఇవ్వడం

**సంగారెడ్డి, వుదయం**



నారాయణఖేడ్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల 25 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కి కారకులు అయిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలి.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలోని వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో 25 మందివిద్యార్థులకు పాయిజన్ జరిగింది. ఫుడ్ పాయిజన్ కారకులపై పూర్తివిచారణ జరిపి కఠినచర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి. విద్యార్థు నాణ్యమైన భోజనం అందించాల్సిన సిబ్బంది ఇష్టానుసారంగా వండి పెడుతున్నారు. ఉపాధ్యాయులు పిల్లలతో పాటు భోజనం చేయాలి అని నిబంధన ఉన్న ఉపాధ్యాయులు నిబంధన ఉల్లంఘేస్తున్నారు ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వలెనే ఈ ఘటన జరుగుతున్నాయి. ఈ ఫుడ్ పాయిజన్ కారకులకు వంట సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటంచేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా సాహితీ రాము నామినేషన్



**సంగారెడ్డి, వుదయం**

సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా సాహితీ రాము గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆయన నివాసం నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మద్దతు తెలిపారు.నామినేషన్ అనంతరం సాహితీ రాము మాట్లాడుతూ, వార్డు ప్రజల ఆశీర్వాదంతో పాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే తన గెలుపుకు కారణమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వార్డులో అభివృద్ధి శూన్యమైందని, ముఖ్యంగా రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని విమర్శించారు. తాను గెలుపొందితే వార్డులో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను కచ్చితంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ, ఎమ్మెల్సీ నిధులను సద్వినియోగం చేసుకుని కాలనీ అభివృద్ధికి బాటలు వేస్తామని తెలిపారు. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన తనకు ప్రజాసేవ చేయడమే లక్ష్యమని, అవకాశం ఇస్తే వార్డు సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సాహితీ రాము అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# పుర ఎన్నికలకు చివరి రోజు 81 నామినేషన్లు దాఖలు







**కల్వకుర్తి, వుదయం**

కల్వకుర్తి పురపాలక సంఘం ఎన్నికలకు చివరి రోజ శుక్రవారం 81 నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ షేక్ తెలిపారు ఇందులో బీజేపీ పార్టీ 25, కాంగ్రెస్ 25, AIMIM 3, టిఆర్ఎస్ 21, సిపిఐ 1 మరియు ఇండిపెండెంట్స్ 6 మొత్తం 81 నామినేషన్లు దాఖలైనట్లు మొత్తం 22 వార్డుల గాను 152 నామినేషన్ లు దాఖలు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా నామినేషన్ సెంటర్ లో ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుని వ్వకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

# కౌన్సిలర్ అభ్యర్థిగా పుట్ట నర్సింగరావు నామినేషన్

**జిన్నారం, వుదయం**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ తరపున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు కౌన్సిలర్అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నామినేషన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కాంగ్రెస్ పార్టీ జెండాలు, నినాదాలతో గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయం పరిసరాలు మార్మోగాయి. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న పుట్ట నర్సింగరావుకు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పుట్ట నర్సింగరావు మాట్లా డుతూ, “13వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను నా సమస్య గా భావించి పరిష్కారానికి కృషి చేస్తా ను. మౌలిక వసతుల అభివృద్ధి, తాగు నీరు, డ్రైనేజీ, రహదారులు, పేదల సంక్షేమమే నా లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల గడపకు తీసుకెళ్లడమే నా బాధ్యత” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ నాయకు లు, సీని యర్ కార్యకర్తలు, యువ నాయకు లు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీ 16వ వార్డు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

**జిన్నారం, వుదయం**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ పదవికి బిఆర్ఎస్ పార్టీ తరపున సద్ది విజయభాస్కర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మాజీ మండల అధ్యక్షురాలు, ఎంపీపీ సద్ది ప్రవీణ భర్తగా, అలాగే మాజీ వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా సేవలందించిన సద్ది విజయభాస్కర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. నామినేషన్ అనంతరం సద్ది విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదలే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వెలుగులు వంటి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# శ్రీ రామలింగేశ్వర చౌడేశ్వరి మందిరం 27వ వార్షికోత్సవం

**సంగారెడ్డి, వుదయం**



సదాశివపేట పట్టణంలోని హాట్కర్ పేట్లో గల శ్రీ రామలింగేశ్వర చౌడేశ్వరి మందిరం 27వ వార్షికోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వారి వెంట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధిగే రాజు, మండల అధ్యక్షులు పట్లోళ్ల నాగేశ్వర్, అమ్రాది మహేష్తో పాటు సమాజానికి చెందిన పలువురు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అతిథులను సత్కరించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# కంట్రోల్ రూమ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట, వుదయం**




మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె కంట్రోల్ రూమ్ యొక్క పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులు తో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అధికారులకు అందించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ కి ఏవీ అయినా ఫిర్యాదుల వచ్చినయ అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి సాయిబాబా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## POSH చట్టం అమలు తప్పనిసరి

## IC ఏర్పాటు చేయని సంస్థలపై చర్యలు : లలిత

**సంగారెడ్డి, వుదయం**



సంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ–ప్రైవేట్ రంగ సంస్థలు, పరిశ్రమల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం–2013 (POSH Act)ను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. లలిత తెలిపారు.ఈ చట్టం ప్రకారం ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (ఇంటర్నల్ కమిటీ – IC) ఏర్పాటు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన కమిటీ వివరాలను కేంద్ర మహిళా & శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని SHe-Box పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.IC ఏర్పాటు చేయని లేదా ఏర్పాటు చేసినప్పటికీ వాటి వివరాలను పోర్టల్లో అప్లోడ్ చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు ఈ అంశాన్ని గమనించి వెంటనే అంతర్గత ఫిర్యాదు కమిటీని ఏర్పాటు చేసి, పూర్తి వివరాలను ★SHe-Box పోర్టల్ (https://shebox.wcd.gov.in)★ లో నమోదు చేయాలని ఆమె కోరారు.సంబంధిత అధికారులు, సంస్థల యాజమాన్యాలు ఈ విషయంపై తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.

# చివరి రోజు జోరందుకున్న నామినేషన్ల పర్వం

**నారాయణపేట, వుదయం**





నారాయణపేట మున్సిపాలిటీలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసే వివిధ పార్టీల అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లకు చివరి రోజు కావడంతో నామినేషన్ల పర్వం జోర్ అందుకుంది. సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల పర్వం ఊపందుకుంది. నామినేషన్ల స్వీకరణకు మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేశారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థితో పాటు ఇద్దరు సాక్షులను మాత్రమే లోపలికి అనుమతి ఇచ్చారు. సీఐ శివశంకర్,ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మహాత్మునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

**నిజాంసాగర్, వుదయం:**



శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మహాత్మునికి ఘన నివాళులర్పించారు. జుక్కల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్య సాధనకు నాయకత్వం వహించి, సత్యం, న్యాయం, సమానత్వం, గ్రామ స్వరాజ్యం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహానీయుడని కొనియాడారు. పేదలు, గ్రామీణ ప్రజల అభ్యున్నతే గాంధీజీ కల అని గుర్తుచేశారు. గాంధీజీ ఆశయాలకు ప్రతీకగా తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ పేదలకు ఏడాదికి కనీసం 100 రోజుల ఉపాధి హామీ కల్పించి, వారి జీవన భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ధారించిందన్నారు.. ఈ చట్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిందని తెలిపారు.అయితే గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం – వీబీజీ రామ్జీను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఉపాధి హామీ వంటి ప్రజా అనుకూల చట్టాలను బలహీనపరిచే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**మహబూబ్ నగర్, వుదయం**




ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత, అర్హులైన వారు, ఫారం–12 అనగా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి,పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వేణు గోపాల్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పి.ఓ, ఏ.పి.ఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన నోడల్ అధికారి వివరించారు.జనవరి 30, 31 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించే సిబ్బంది శిక్షణ తరగతులలో కూడా ఫారం–12 అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఫారం–12 నింపి, ఎలక్షన్ విధుల ఉత్తర్వులతో పాటు,తమ ఈ పిక్ కార్డ్ కాపీ జత పర్చి , శిక్షణ తరగతులలోనే పోస్టల్ బ్యాలెట్ కోసం సమర్పించ వచ్చని లేదా ఫిబ్రవరి 3 వ తారీకు వరకు తమ మునిసిపల్ కార్యాలయం లో గాని, లేదా కలెక్టర్ కార్యాలయం నందు నోడల్ ఆఫీసర్ కార్యాలయం నందు సమర్పించ వచ్చని ఆయన తెలిపారు .ఎలక్షన్ సిబ్బంది, తమకు ఓటు హక్కు కలిగిన మునిసిపల్ కార్యాలయం లో, ఫిబ్రవరి 7 వ తేదీన ఏర్పాటు చేయు ఫెసిలిటేషన్ సెంటర్ లో కూడా ఓటు వేయ వచ్చని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు సిబ్బంది ఎలక్షన్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్స్, డ్రైవర్లు, ఇతర సెక్యూరిటీ సిబ్బంది,సర్వీస్ ఓటర్లు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వంటి రక్షణ దళాలలో పనిచేశేవారు పోస్టల్ బ్యాలెట్ కు అర్హులు అని ఆయన తెలిపారు.రిటర్నింగ్ అధికారి మీ దరఖాస్తును పరిశీలించిన తర్వాత, మీకు ఒక పోస్టల్ బ్యాలెట్ కిట్ను అందజేస్తారు. లేదా పోస్టు ద్వారా పంపిస్తారు.

# ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ అనుమానాస్పద లావాదేవీలపై గట్టి నిఘా

### జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

**సంగారెడ్డి, వుదయం**



జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఏఈఓల బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏం.సి.సి., ఎం.సి.ఎం.సి. నోడల్ అధికారులు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలు, ఏఈఓలు తదితరులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు (AEOలు) కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.ఎన్నికల ప్రచార ఖర్చులు ప్రతి అభ్యర్థి ఖాతాలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా డబ్బు, మద్యం, విలువైన వస్తువులు తదితరాలను అక్రమంగా పంపిణీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనుమానాస్పద లావాదేవీలు, బల్క్గా సరఫరా అవుతున్న వస్తువులు, నగదు కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యయ నియంత్రణలో భాగంగా ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గట్టి నిఘా కొనసాగించాలన్నారు.ఎన్నికల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ను పకడ్బందీగా అమలు చేయాలని, ఏ చిన్న ఉల్లంఘనకైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా అధికారులు సమిష్టిగా పనిచేసినప్పుడే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, ఎక్సైజ్ శాఖ అడిషనల్ సూపరింటెండెంట్, డిసిఓ కిరణ్ కుమార్, ఎం.సి.సి నోడల్ అధికారి జగదీష్, ఎం.సి.ఎం.సి నోడల్ అధికారి విజయలక్ష్మి, ఎల్డిఎం నర్సింగ్ రావు ,అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బృందాలు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఎన్నికలు పూర్తి

**నాగర్ కర్నూల్, వుదయం**

### నూతన ఛైర్మన్ గా ఆకుతోట సాయిబాబు



నాగర్ కర్నూల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికలు శుక్రవారం ముగిశాయి. జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా 15 మంది ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు నూతన ఛైర్మన్ గా ఆకుతోట సాయి బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ఛైర్మన్ గా సూరంపల్లి రాధాకృష్ణ, కోశాధికారిగా బోయినపల్లి కృష్ణారావు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా చీమర్ల రమేష్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా సోమిశెట్టి శ్రీధర్ జిల్లా డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య, జె. రాజ్ కుమార్, కొల్లం రవి కుమార్, మాణిక్యాల వెంకట్ దాస్, పోల బాలకృష్ణ, హకీం రాజేష్ , వుండ్యాల రాజమహేందర్ రెడ్డి, ముచ్చర్ల దినకర్ రావు, దామగట్ల కుమార్ జిల్లా మేనేజింగ్ కమిటీ, భూపతి రావు ఎన్నికయ్యారు. ఈ కమిటీ 2029, జనవరి వరకు కొనసాగుతుంది.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ తరఫున నామినేషన్ల దాఖలు

**జిన్నారం, వుదయం**



గుమ్మడిదల మున్సిపాలిటీలో వివిధ వార్డులకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యులు గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా తమ నామినేషన్లను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాగుమ్మడిదల మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, డీసీసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీ పట్నం మాణిక్యంఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్చార్జి, తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ ఎర్రోళ్ల శ్రీనివాస్,పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి శ్రీ ఆదర్శ్ రెడ్డి,గుమ్మడిదల మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి శ్రీ గోవర్ధన్ రెడ్డి,రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ శ్రీ తొంట అంజయ్య యాదవ్ ,మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.
నామినేషన్ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# నేటి తో ముగిసిన నామినేషన్ల పర్వం..

**రామకృష్ణాపూర్, వుదయం**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికలకు నేటితో నామినేషన్ల గడువు ముగియనున్న నేపథ్యంలో నామినేషన్లు వెయ్యడానికి అభ్యర్థులు భారీగా తరలి వచ్చారు. తొలిరోజు నామమాత్రంగా సాగిన ఈ ప్రక్రియ రెండో రోజుకు చేరుకునేసరికి ఒక్కసారిగా వేగం పుంజుకుంది. మూడవ రోజు అభ్యర్థులు నామినేషన్లు భారీగా వేశారు. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి లతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల అధికారులు, మందమర్రి సిఐ పి రమేష్ ,ఆర్కెపి ఎస్సై జే శ్రీధర్ లు పటిష్ట బందోబస్తే ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రం వద్దకు ఆర్డిఓ శ్రీనివాసులు వచ్చి పర్యవేక్షణ చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధన మేరకు అనుమతులు ఇచ్చారు.

# ఈసారి జీడీపీ వృద్ధి రేటు 7.2 శాతం



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సర్వేను గురువారం పార్లమెంట్‌లో సమర్పించారు. కేంద్ర బడ్జెట్ వెలువరించేందుకు ఒకరోజు ముందు సాంప్రదాయంగా వస్తున్న ఆర్థిక సర్వే ఈసారి రెండు రోజుల ముందు సభలో ఉంచారు. ఈసారి బడ్జెట్ ప్రకటన వారాంతం వస్తుండటంతో ఆర్థిక సర్వేను ముందుగానే ప్రవేశపెట్టారు. గడిచిన ఏడాది కాలానికి సంబంధించి దేశ ఆర్థికవ్యవస్థ పనితీరు, భవిష్యత్తు కోసం కీలకమైన అంచనాలు, విధాన పరమైన సూచనలను ఈ అర్వే అందిస్తుంది. రాబోయే కొత్త ఆర్థిక సంవత్సరంలో ఎదుర్కోవాల్సిన సవాళ్లను అంచనా వేస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఎకనమిక్ అఫైర్స్ విభాగం దీన్ని రూపొందిస్తుంది. 1950 నుంచి దీన్ని బడ్జెట్‌తో పాటే అందిస్తున్నప్పటికీ 1960 తర్వాత నుంచి బడ్జెట్ ప్రకటనకు ఒకరోజు ఉండగా సభ ముందుంచుతున్నారు. ఆర్థిక సర్వే దేశ ఆర్థికవ్యవస్థ ముందుకెళ్లేందుకు, గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన మార్పులను పరిగణలోకి తీసుకుని, సక్షిస్తూనే భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 6.8 శాతం నుంచి 7.2 శాతం పరిధిలో వృద్ధి చెందుతుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఇది ఇటీవల గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన 7.4 శాతం వృద్ధి కంటే కొద్దిగా తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గతేడాది ఆర్థిక సర్వే జీడీపీ వృద్ధిని 6.3 శాతం నుంచి 6.8 శాతం పరిధిలో అంచనా వేసింది. అయితే, అధిక వినియోగం, ప్రభుత్వ పెట్టుబడుల కారణంగా వాస్తవ జీడీపీ వృద్ధి అంతకుమించి ఉండే అవకాశం ఉంది. సుమారు 7 శాతం స్థిర వృద్ధితో, భారత్ వరుసగా నాలుగో ఏడాది కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని నిలబెట్టుకుంటుందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. ద్రవ్యోల్బణం వరుస త్రైమాసికాల్లో తక్కువగానే నమోదవుతోందని ఆర్థిక సర్వే పేర్కొంది. గతేడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య సగటు ద్రవ్యోల్బణం 1.7 శాతంగా ఉంది. ఇది సీపీఐ డేటా ప్రారంభం నుంచి ఇప్పటి వరకు భారత్ అత్యల్ప ద్రవ్యోల్బణ రేటును నమోదు చేసింది. దీనికి తక్కువ ఆహార ద్రవ్యోల్బణం ప్రధాన కారణం. అంతే కాకుండా, గతేడాదిలో ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే మనదేశం ద్రవ్యోల్బణాన్ని గణనీయంగా తగ్గించగలిగిందని ఆర్థిక సర్వే తెలిపింది. దేశంలో పెరుగుతున్న ఒబెసిటీ సమస్యను నిలువరించి, ప్రజారోగ్యం మెరుగుపడేందుకు ఆర్థిక సర్వే పలు కీలక ప్రతిపాదనలు చేసింది. అధిక కొవ్వు, చక్కెర కలిగిన అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ వినియోగంపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక సర్వే కీలక ప్రతిపాదనలు చేసింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు జంక్ ఫుడ్ యాడ్స్‌పై నిషేధం విధించే అవకాశాలను పరిశీలించాలని సూచించింది.

## బిజినెస్

# కొత్త రికార్డులతో బంగారం, వెండి దూకుడు



పెట్టుబడిదారుల నుంచి అధిక గిరాకీకి తోడు మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో బంగారం, వెండి ధరలు గురువారం చారిత్రాత్మక గరిష్టాలకు చేరాయి. ఫ్యూచర్ ట్రేడింగ్‌లో కిలో వెండి 6 శాతం పెరిగి రూ. 4 లక్షల మైలురాయిని దాటగా, బంగారం ధర రూ. 1.79 లక్షలుగా నమోదైంది. కొనుగోలుదారుల డిమాండ్ కారణంగా రూ. 11 వేలకు పైగా పెరిగి, పద్ గ్రాముల బంగారం ధర రూ. 1,78,850తో కొత్త గరిష్టాలను నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లోను బంగారం ఫ్యూచర్స్ తొలిసారి ఔన్స్‌కు 5,600 డాలర్ల కీలక మార్కును దాటి 5,627.50 డాలర్లను నమోదు చేశాయి. పారిశ్రామిక డిమాండ్ పెరగటం, అమెరికా డాలర్ బలహీనపడటమే వెండి రికార్డు ధరలకు కారణమని విశ్లేషకులు పేర్కొన్నారు. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, హైదరాబాద్ మార్కెట్లో స్వచ్ఛమైన బంగారం పది గ్రాములు రూ. 11,770 పెరిగి రూ. 1,78,850కి చేరింది. ఆభరణాల తయారీ లో ఉపయోగించే 22 క్యారెట్ల పసిడి 10 గ్రాములు రూ. 10,800 పెరిగి రూ. 1,63,950 వద్ద ఉంది. వెండి కిలో ఏకంగా రూ. 25 వేలు పెరిగి రూ. 4.25 లక్షలుగా నమోదైంది. గ్లోబల్ మార్కెట్లో వెండి ఔన్స్ ధర 120.56 డాలర్లుగా ఉంది. గురువారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విడుదల చేసిన ఆర్థిక సర్వేలో దేశ జీడీపీ వృద్ధి 6.8-7.2 శాతంగా ఉంటుందని అంచనా వేయడంతో స్టాక్ మార్కెట్లలో ర్యాలీ కనిపించింది. దీనికి తోడు కీలక ఎల్అండ్‌టీ లాంటి బ్లూ-చిప్ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు, గ్లోబల్ మార్కెట్లలోనూ ర్యాలీ కొనసాగడం, ఆసియా మార్కెట్ల లాభాలు కొనసాగడం వంటి అంశాల కారణంగా మన మార్కెట్లు వరుసగా మూడో రోజు సానుకూలంగా ముగిశాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 221.69 పాయింట్లు లాభపడి 82,566 వద్ద, నిఫ్టీ 76.15 పాయింట్లు పెరిగి 25,418 వద్ద ముగిశాయి.

# ఆర్‌బిఐ నియామకాలు..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాన్పూర్ శాఖలో ఖాళీగా ఉన్న మెడికల్ కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి తాజాగా ప్రకటన విడుదల చేసింది. మొత్తం మూడు పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయాలని నిర్ణయించింది. వైద్య రంగంలో అనుభవం ఉండి, కేంద్ర బ్యాంక్‌లో పనిచేయాలనుకునే అభ్యర్థులకు ఇది ఒక మంచి అవకాశమని చెప్పవచ్చు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది.ఈ పోస్టులకు



దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఓ౹౹* లేదా జనరల్ మెడిసిన్‌లో పీజీ పూర్తి చేసి ఉండాలి. విద్యార్హతతో పాటు సంబంధిత విభాగంలో కనీసం కొంత పని అనుభవం ఉండటం తప్పనిసరి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొఫైల్స్ పరిశీలించి, వారి అర్హతల ఆధారంగా షార్ట్ లిస్ట్ చేస్తారు. ఎంపికైన వారికి తదుపరి దశలో వ్యక్తిగత ఇంటర్వ్యూ నిర్వహించి తుది జాబితాను ప్రకటిస్తారు. ఆర్థికంగా ఈ ఉద్యోగం ఆకర్షణీయమైన వేతనాన్ని అందిస్తోంది. ఎంపికైన మెడికల్ కన్సల్టెంట్లకు గంటకు రూ.1,000 చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నారు. పని వేళలు మరియు ఇతర నిబంధనలు బ్యాంక్ నియమావళి ప్రకారం ఉంటాయి. వైద్య సేవలు అందించడమే కాకుండా, బ్యాంక్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలను వీరు పర్యవేక్షించాల్సి ఉంటుంది. కార్పొరేట్ తరహా వాతావరణంలో పనిచేయాలనుకునే డాక్టర్లకు ఇది సరైన వేదిక. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 12వ తేదీ లోపు సమర్పించాలి. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోరు.

# మైక్రోసాఫ్ట్ కు రూ.36 లక్షల కోట్ల నష్టం



టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ స్టాక్ మార్కెట్‌లో భారీ నష్టాలను చవిచూసింది. కొన్ని గంటల్లోనే కంపెనీ వాల్యుయేషన్‌లో 12 శాతం నష్టపోగా, దాని విలువ 400 బిలియన్ డాలర్లకు పైగా పడిపోయింది.భారతీయ కరెన్సీలో ఇది రూ.36 లక్షల కోట్లకు సమానం. స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒకే రోజులో ఇది రెండో అతిపెద్ద నష్టంగా నమోదైంది. గత ఏడాది జనవరిలో ఎన్విడియా 593 బిలియన్ డాలర్లను కోల్పోయింది. వాల్యుయేషన్ పతనానికి గ్లోబల్ మార్కెట్ ఒత్తిళ్లు, పెట్టుబడిదారుల లాభాల స్వీకరణ, భవిష్యత్ ఆదాయ అంచనాలపై అనిశ్చితి వంటి అంశాలు కారణమై ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టెక్ రంగంపై పెరుగుతున్న పోటీ కూడా ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. ఈ ఒక్కరోజు నష్టం ఉన్నప్పటికీ, మైక్రోసాఫ్ట్ యొక్క దీర్ఘకాలిక వ్యాపార బలం పటిష్టంగానే ఉందని కొందరు మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

# ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్ యూజర్లకు ఫిబ్రవరి 1 నుంచి ఆ సేవలు బంద్

ఈ కొత్త సంవత్సరం 2026లో అప్పుడే జనవరి నెల చివరికి వచ్చేశాం. కొత్త నెల ఫిబ్రవరి మొదలవనుంది. కొత్త నెల అంటే పలు కొత్త రూల్స్ సైతం అమలులోకి వస్తుంటాయి. ఫిబ్రవరి 1, 2026 నుంచి ఐసీఐసీఐ బ్యాంక్ సైతం తమ క్రెడిట్ కార్డులకు సంబంధించిన పలు నిబంధనలను మార్చుతున్నట్లు తెలిపింది. క్రెడిట్ కార్డు బెనిఫిట్స్‌లో పలు ప్రయోజనాలను ఇకపై ఆపేస్తున్నట్లు తెలిపింది. తమ బ్యాంక్ కార్డుల్లోని వివిధ కేటగిరీ కార్డులపై ఈ కొత్త రూల్స్ ప్రభావం చూపనున్నాయని తెలిపింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం. ఈ కొత్త నిబంధనల్లో భాగంగా ఇప్పటి వరకు ఎంపిక చేసిన కార్డుల ద్వారా అందిస్తున్న బుక్ మై షో కాంప్లిమెంటరీ మూవీ బెనిఫిట్స్ తొలగిస్తున్నట్లు స్పష్టం చేసింది. అయితే, వివిధ కార్డుల ద్వారా ట్రాన్స్‌పోర్ట్, ఇన్సూరెన్స్ చెల్లింపులపై అందించే రివార్డ్ పాయింట్లు కొనసాగుతాయని తెలిపింది. క్రెడిట్ కార్డును సినిమాలు, రోజు వారీ



రవాణా లేదా ఇన్సూరెన్స్ పేమెంట్ల కోసం ఉపయోగిస్తే కువచ్చే రివార్డ్ పాయింట్లలో కనిపించనున్నాయని తెలిపింది. ఐసీఐసీఐ బ్యాంక్ హెచ్‌పీసీఎల్ సూపర్ సేవర్ క్రెడిట్ కార్డు కస్టమర్లకు రూ.40 వేల వరకు ఇన్సూరెన్స్ పేమెంట్లు చేస్తే రివార్డ్ పాయింట్లు వస్తాయని తెలిపింది. అలాగే రూ.10 వేల నుంచి రూ.40 వేల వరకు ట్రాన్స్‌పోర్ట్ మెర్చంట్ కేటగిరీ ద్వారా ఖర్చు చేస్తే కస్టమర్లకు రివార్డ్ పాయింట్లు లభిస్తాయని తెలిపింది. ఐసీఐసీఐ బ్యాంక్ పలు కార్డులపై బుక్ మై షో కాంప్లిమెంటరీ మూవీ బెనిఫిట్స్ తొలగిస్తోంది. ఈ కొత్త రూల్స్ ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ ఇన్‌స్టాంట్ ప్లాటినం చిప్ క్రెడిట్ కార్డు, ఐసీఐసీఐ బ్యాంక్ ఇన్‌స్టాంట్ ప్లాటినం క్రెడిట్ కార్డులపై ఈ బెనిఫిట్ ఆపేస్తున్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. మరోవైపు.. జనవరి 15, 2026 నుంచే కొన్ని నిబంధనలను ఐసీఐసీఐ బ్యాంక్ మార్చింది. అన్ని రకాల రిల్ ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఛార్జీలను మార్చింది. ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్ ఖర్చులపై ఈ ఛార్జీలను సవరించింది. డ్రీమ్ 11, ర్మ కల్చర్, జంగ్లీ గేమ్స్, ఎంపీఎల్ వంటి వాటిపై ఖర్చు చేస్తే 2 శాతం ఛార్జ్ చెల్లించాలని కొత్త రూల్ తెచ్చింది.

# తిరిగి రష్యా చమురు కొనుగోలు చేయనున్న రిలయన్స్

ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కాంప్లెక్స్‌ను నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ మళ్లీ రష్యా చమురు కొనుగోళ్లను ప్రారంభించనుంది. కంపెనీకి చెందిన జామ్‌నగర్‌లోని కాంప్లెక్స్ తిరిగి ఫిబ్రవరి నుంచి రోజుకు 1,50,000 బ్యారెళ్ల రష్యా చమురును కొనుగోలు చేయనుందని కంపెనీ ఎగ్జిక్యూటివ్ గురువారం తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్‌నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో రిలయన్స్ ఈ కంపెనీలతో ఉన్న దీర్ఘకాలిక ఒప్పందాల కింద కొనుగోలు చేయడం కష్టంగా మారింది. రిలయన్స్ ఎగుమతులు, చెల్లింపులు, గ్లోబల్ వ్యాపారంలో సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. దీంతో డిసెంబర్ తర్వాత రిలయన్స్ రష్యా చమురు కొనుగోలు చేయడం నిలిపేసింది. తాజాగా రిలయన్స్ అమెరికా ఆంక్షల కింద లేని రష్యా కంపెనీల నుంచి



ముడిచమురు కొనుగోలు చేయనున్నట్టు చెబుతోంది. అయితే, దీనిపై కంపెనీ అధికారికంగా వివరాలను వెల్లడించాల్సి ఉంది. రష్యా చమురు ఇతర దేశాల చమురు కంటే చౌకగా ఉండటంతో కంపెనీ ఆంక్షలకు అనుగుణంగా అమెరికా నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న రష్యా కంపెనీల నుంచి కొనుగోళ్లు నిర్వహించనుంది. ఇక, రష్యా నుంచే కాకుండా సౌదీ అరేబియా, ఇరాక్, కెనడా దేశాల నుంచి కూడా చమురు కొంటోంది. అయితే, పెద్ద రష్యా కంపెనీలపై ఆధారపడటాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో వెనిజులా చమురును మళ్లీ కొనుగోలు చేయాలని కూడా రిలయన్స్ భావిస్తోంది. దీనికోసం అమెరికా ఆమోదం పొందడానికి కూడా ఇది ప్రయత్నిస్తోంది.

## క్రీడలు

# మళ్లీ యాక్టివేట్ అయిన కోహ్లీ ఇన్ స్టా అకౌంట్



టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ రాత్రి నుండి కనిపించకుండా పోయింది. 27 కోట్లకు పైగా ఫాలోవర్లు ఉన్న కోహ్లీ అకౌంట్ కనిపించకుండా పోవడంతో అభిమానులు, ఫాలోవర్లు కంగారుపడ్డారు.అయితే ఇప్పుడు ఆయన అకౌంట్ మళ్లీ యాక్టివేట్ అయింది. ఇప్పటి వరకు యూజర్ నాట్ ఫౌండ్ అని రాగా తిరిగి అకౌంట్ కనిపించడంతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు. అన్న వచ్చాడోచ్ అంటూ సోషల్ డియాలో మ్స్ షేర్ చేస్తున్నారు. ఇక కోహ్లీ ఇన్ స్టా కనిపించనంతసేపు తెగ కంగారుపడిపోయారు. ట్విట్టర్ లో కనిపిస్తున్నా ఇన్ స్టాలో ఎందుకు మాయం అయ్యాడని ఆందోళన చెందారు. ఇన్ స్టాలో అనుష్కను ట్యాగ్ చేస్తూ వదినా అన్న అకౌంట్ కు ఏమైంది అంటూ ప్రశ్నించారు. ఇక అకౌంట్ తిరిగి రావడంతో టెక్నికల్ గ్లిచ్ కారణంగా విరాట్ ఇన్ స్టా మాయమైందా.. అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే జరిగితే ఇతరుల ఖాతాలు కూడా కనిపించకుండా పోవాలి కదా అనే ప్రశ్నలు సైతం తలెత్తుతున్నాయి.

# యూపీ వారియర్జ్‌పై 8 వికెట్ల తేడాతో ఆర్సీబీ ఘన విజయం



మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. వరుసగా రెండు ఓటముల తర్వాత ప్లేఆఫ్స్ సకరణాలు సంక్లిష్టంగా మారే ప్రమాదాన్ని ఎదుర్కొన్న స్మృతి మంధాన సేన, కీలకమైన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది.వడోదరలోని బీసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో యూపీ వారియర్స్ పై 8 వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించి, టోర్నీ చరిత్రలో రెండోసారి ఫైనల్ చేరింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన ఆర్సీబీ, యూపీకి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన యూపీ వారియర్జ్‌కు ఓపెనర్లు కెప్టెన్ మెగ్ లానింగ్ (30 బంతుల్లో 41), దీప్తి శర్మ మంచి శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని నడిన్ డి క్లర్క్ విడదీసింది. లానింగ్ ఔన తర్వాత యూపీ ఇన్నింగ్స్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఒకవైపు దీప్తి శర్మ (43 బంతుల్లో 55) ఒంటరి పోరాటంతో అర్ధశతకం పూర్తి చేసినా, మరో ఎండ్‌లో సహకారం కరువైంది. అ జోన్స్ (1), హర్లీన్ డియోల్ (14), క్లో ట్రయాన్ (6) వంటి కీలక బ్యాటర్లు విఫలమవడంతో యూపీ వేగంగా వికెట్లు కోల్పోయింది.ఆర్సీబీ బౌలర్లలో దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ నడిన్ డి క్లర్క్ అద్భుతంగా రాణించింది. కేవలం 22 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి యూపీ పతనాన్ని శాసించింది. ఆమె ధాటికి యూపీ బ్యాటింగ్ ఆర్డర్ నిలవలేకపోయింది. గ్రేస్ హారిస్ రెండు వికెట్లు, లారెన్ బెల్, శ్రేయాంక పాటిల్ చెరో వికెట్ తీయడంతో యూపీ వారియర్జ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు మాత్రమే చేయగలిగింది.144 పరుగుల సాధారణ లక్ష్య ఛేదనలో ఆర్సీబీ ఓపెనర్లు గ్రేస్ హారిస్, కెప్టెన్ స్మృతి మంధాన ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి ఓవర్ నుంచే యూపీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా గ్రేస్ హారిస్ విధ్వంసకర బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. కేవలం 37 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 75 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 108 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. హారిస్ ఔన తర్వాత క్రీజులోకి వచ్చిన జార్జియా వోల్ (16)తో కలిసి మంధాన ఇన్నింగ్స్‌ను నడిపించింది. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన మంధాన, తర్వాత గేరు మార్చి కేవలం 27 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా 54 పరుగులు చేసింది. దీంతో ఆర్సీబీ కేవలం 13.1 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి, ఫైనల్‌కు అర్హత సాధించింది.

# టీ20 వరల్డ్ కప్-2026లో భారత్‌కు వాళ్లిద్దరే బలం



త్వరలోనే జరగబోయే టీ20 ప్రపంచ కప్‌లో పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా టీమిండియాకు ప్రధాన బలమని భారత మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అభిప్రాయపడ్డాడు. తాజాగా జియో స్టార్‌తో రోహిత్ మాట్లాడుతూ..'బుమ్రా, అర్ష్‌దీప్ ఉండటం బిగ్ పాజిటివ్. బంతిని స్వింగ్ చేస్తూ త్వరగా వికెట్లు తీసే అర్ష్‌దీప్ జట్టుకు భారీ బలం. అతను కొత్త బంతితో, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేస్తాడు. ఆరంభించడం, ముగించడం చాలా కీలకం. ఆ రెండూ అతను చేయగలడు. కొత్త బంతితో అర్షదీప్ లెఫ్ట్ హ్యాండర్లను స్లిప్‌లో చిక్కుకునేలా స్వింగ్ చేశాడు. అదే రైట్ హ్యాండర్ల అయితే ప్యాడ్లను టార్గెట్ చేస్తాడు.'అని అర్ష్‌దీప్ నైపుణ్యాల గురించి చెప్పాడు. టీ20 వరల్డ్ కప్-2024లో సౌతాఫ్రికాతో ఫైనల్‌లో అతని ఫర్ఫామెన్స్‌ను గుర్తు చేశాడు. 'ఫైనల్‌లో అద్భుతంగా రాణించాడు. బాగా బ్యాటింగ్ చేస్తున్న డికాక్‌ను అవుట్ చేశాడు. 19వ ఓవర్‌లో 2 లేదా 3 రన్సే చేసి సౌతాఫ్రికాపై ఒత్తిడి తీసుకొచ్చాడు. ఈ ప్రపంచకప్‌లోనూ అతను భారత్ తరపున కీ రోల్ పోషిస్తాడు'అని తెలిపాడు. మరోవైపు, హార్దిక్ పాండ్యా జట్టుకు సమతుల్యతను తీసుకొస్తాడన్నాడు. బౌలర్‌గా, ఫినిషర్‌గా అతను కీలక పాత్ర పోషిస్తాడని దీమా వ్యక్తం చేశాడు. '5,6,7 స్థానాల్లో బ్యాటింగ్ చేయడం కష్టం. అందుకే హార్దిక్ పాత్ర కీలకం. అతని బౌలింగ్ గురించి అందరికీ తెలుసు. కీలక సమయాల్లో బౌలింగ్ చేస్తాడు. కొత్త బంతితో, మిడిల్‌లో, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగలడు. ఆరుగురు బౌలర్లతో ఆడటమే కాకుండా బ్యాటింగ్ లోతును పెంచడానికి అతను ఉపయోగపడతాడు.'అని చెప్పుకొచ్చాడు. ఇక, స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలను తుది జట్టులో తీసుకోవడం కెప్టెన్ సూర్యకుమార్, కోచ్ గంభీర్‌లకు బిగ్ చాలెంజ్ అని చెప్పాడు. వాళ్లిద్దరూ ఆడాలంటే భారత్ ఇద్దరూ పేసర్లను మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందని, అది సవాల్‌తో కూడుకున్నదన్నాడు. తానైతే ఇద్దరిని ఆడిస్తానని, బ్యాటర్లు వారిని అర్థం చేసుకోలేరని చెప్పాడు.

# టీ20 వరల్డ్‌కప్‌కు సుందర్ ఫిట్ అయితేనే ఆ ప్లాన్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు అతని అందుబాటు సందేహంలోనే ఉండగా, ఫిబ్రవరి 4న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ టెస్ట్ నిర్వహించనున్నారు. జనవరి 11న న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో వాషింగ్టన్ సుందర్ సైడ్ స్ట్రెయిన్‌కు గురయ్యాడు. అప్పట్లో గాయం తేలికపాటిదే అనుకున్నప్పటికీ, కోలుకోవడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పడుతోంది. దీంతో వరల్డ్ కప్



తొలి మ్యాచ్‌కు ముందే అతను ఫిట్ అవుతాడా లేదా అన్న దానిపై సెలెక్టర్లు వేచి చూస్తున్నారు. పండ్ల ఈగలు + బొద్దింకలు + దోమలు అన్నింటికీ కర్పూరం ఉంటే చాలు, ఇంట్లోకి వచ్చే పురుగులన్నీ మాయం, ఎలా వాడాలో తెలుసా? మ్స ఆఫ్ ఇండియా కథనం ప్రకారం.. వాషింగ్టన్ ఫిట్‌నెస్‌పై అధికారిక మెడికల్ రిపోర్ట్ వచ్చే వరకు బ్యాకప్ ప్లాన్స్‌ను అమలు చేయకూడదని సెలక్షన్ కమిటీ నిర్ణయించింది. జనవరి 30 వరకు జట్టులో మార్పులు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, టోర్నమెంట్ టెక్నికల్ కమిటీ ఆమోదిస్తే పోటీ మధ్యలో కూడా గాయపడిన ఆటగాడి స్థానంలో రీప్లేస్‌మెంట్‌ను తీసుకునే అవకాశం ఉంటుంది. భారత జట్టు ఫిబ్రవరి 3న ముంబైలో తొలిక్ నింగ్ సెషన్‌కు చేరుకోనుంది. ఫిబ్రవరి 4న దక్షిణాఫ్రికాతో జరిగే వార్మప్ మ్యాచ్‌కు ముందు వాషింగ్టన్ ఫిట్‌నెస్ టెస్ట్ ఫలితం కీలకంగా మారనుంది. సుందర్ గాయం గురించి బీసీసీఐ అధికారికంగా వివరాలు వెల్లడించకపోయినా, వాషింగ్టన్‌కు వెన్నెముక దగ్గర, పక్క భాగంలో మసిల్ టియర్ ఉన్నట్లు వర్గాలు చెబుతున్నాయి. ఈగాయం సహజంగా మానాల్సి ఉండటంతో అతన్ని ఇంకా రిటర్న్ టు ప్లే ప్రక్రియలోకి తీసుకురాలేదని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. బుధవారం జరిగిన ప్రాక్టీస్‌లో వాషింగ్టన్ గట్టి డ్రిల్స్ చేయలేదని సమాచారం.

# ఫైనల్‌కు బెంగళూరు మహిళలు



ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో యుపి వారియర్స్ ఓటమిపాలవ్వగా.. ఈ మ్యాచ్‌లో నెగ్గిన బెంగళూరు జట్టు 12పాయింట్లతో అగ్రస్థానంతో ముగించి నేరుగా ఫైనల్‌కు చేరింది. కోటాంబిలోని బిసిఎ స్టేడియంలో గురువారం జరిగిన గ్రూప్ లీగ్ చివరి మ్యాచ్‌లో బెంగళూరు జట్టు 8వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన యుపి వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 143పరుగులు చేయగా.. అనంతరం బెంగళూరు జట్టు 13.1 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 147 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఓపెనర్లు గ్రేస్ హ్యారిస్ (75; 37బంతుల్లో 13ఫోర్లు, 2సిక్సర్లు), కెప్టెన్ స్మృతి మంధాన(54నాటౌట్; 27బంతుల్లో 8ఫోర్లు, 2సిక్సర్లు) అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో బెంగళూరు జట్టు గ్రూప్ దశలో ఆడిన 8మ్యాచుల్లో 6విజయాలతో 12పాయింట్లతో అగ్రస్థానంతో ముగించింది. ఇక 2, 3 స్థానాలకు ఎలిమినేటర్ బెర్త్ కోసం మూడు జట్లు రేసులో నిలిచాయి. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన యుపి ఓపెనర్లు మెగ్ లాన్నింగ్ (41), దీప్తి శర్మ (55) తొలి వికెట్‌కు 49 బంతుల్లో 74 పరుగులు జోడించి శుభారంభం అందించినా.. ఆ తర్వాత ఆర్సీబీ బౌలర్లు చెలరేగిపోయారు. స్వల్ప విరామాల్లో వికెట్లు తీసి వారియర్జ్‌ను కుదురుకోన్వీలేదు. పేసర్ నదినే డి క్లెర్క్ (4/22) వెన్ను విరిచింది. ఆఫ్ స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్ (1/27), గ్రేస్ హ్యారిస్ (2/22) కూడా అద్భుతంగా రాణించారు. హర్లీన్ డియోల్ (14), సిమ్రన్ షేక్ (10) అతికష్టం మీద రెండంకెల స్కోర్లు చేయగా.. యా జోన్స్ (1), క్లో ట్రయెన్ (6), శ్వేతా సెహ్రావత్ (7), సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ డి-క్లార్‌కు దక్కింది.

# ఫైనల్‌కు రైబకినా, సబలెంకా



ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫైనల్లోకి టాప్‌సీడ్, బెలారస్‌కు చెందిన అర్యానా సబలెంకా, 5వ సీడ్, కజకిస్తాన్‌కు చెందిన ఎలైనా రైబకినా ప్రవేశించారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో సబ లెంకా 6-2, 6-3తో 12వ సీడ్, ఉక్రెయిన్‌కు చెందిన స్విటోలినాను ఓడించింది. ఏకపక్షం గా సాగిన ఈ మ్యాచ్‌లో టాప్ సీడ్ ముందు స్వీటోలినా నిలువలేకపోయింది. దీంతో రెండో ఆస్ట్రేలియన్ ఓపెన్‌పై సబలెంకా గురిపెట్టింది. ఇక రెండో సెస్‌లో రైబకినా 6-3, 7-6(9-7)తో 6వ సీడ్, అమెరికాకు చెందిన పెగూలాను ఓడించింది. తొలి సెట్‌ను సునాయా సంగా నెగ్గిన రైబకినాకు రెండో సెట్‌లో ప్రత్యర్థి పెగూలా నుంచి గట్టి పోటీ ఎదురైంది. దీంతో ఆ సెట్ బ్రేకర్‌కు దారితీసింది. బ్రేకర్‌లోనూ ఇరువురూ పోటాపోటీగా తలపడగా..7-7పాయింట్లతో సమంగా ఉన్న దశలో రైబకినా వరుసగా రెండు పాయింట్లు సాధించి మ్యాచ్‌ను ముగించింది.

# వుదయం సినిమా



# ది రాజాసాబ్
## ఓటీటీలో స్ట్రీమింగ్ ఎప్పుడంటే!

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది.

జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ మేరకు సంస్థ అధికారిక ప్రకటన చేసింది .

'తమిళనాడు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్'.. అదరగొట్టిన 'జై భీమ్'

కథేంటంటే: దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజయ్‌దత్) ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు? అసలు కనకరాజు గతమేమిటి?అతని లక్ష్యమేమిటి? రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), బ్లెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ధి కుమార్) ఎవరు? తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.



# వారణాసి
## రిలీజ్ డేట్ ఫిక్స్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ కు దర్శకుడు రాజమౌళి గుడ్ న్యూస్ చెప్పారు. వీరిద్దరి కాంబినేషన్లో తెరకెక్కుతోన్న వారణాసి సినిమా విడుదల తేదీని ఆయన సోషల్ మీడియాలో ప్రకటించారు. 2027 ఏప్రిల్ 7న సినిమాను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపారు. రామాయణంలోని ఓ ఘట్టం ఆధారంగా ఈ సినిమాను తీస్తున్నట్లు రాజమౌళి గతంలోనే చెప్పారు. గతేడాది నిర్వహించిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ లో.. ఈ సినిమాలో మహేష్ రాముడిగా కనిపిస్తాడని క్లారిటీ ఇవ్వడంతో సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి. సుమారు రూ.1300 కోట్ల బడ్జెట్ తో తీస్తున్న ఈ సినిమా టీజర్లో చూపించిన స్థలాలు, విగ్రహాలు సినీ అభిమానుల్ని, ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా త్రేతాయుగంతో లింక్ పెట్టడంతో సినిమా భారీ రికార్డులు క్రియేట్ చేయడం పక్కా అంటున్నారు. ఈ మూవీలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటించారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ అండ్ షోయింగ్ బిజినెస్ నిర్మిస్తోన్న వారణాసికి ఎంఎం కీరవాణికి సంగీతం అందిస్తున్నారు.

# యంగ్ బ్యూటీ పాటకు ప్రభాస్ ఫిదా



బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కూతురు రాషా తడాని ఒకేసారి అటు నటిగా, ఇటు సింగర్‌గా ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తోంది. హిందీలో అభయ్ వర్మ హీరోగా నటిస్తున్న 'లైకీ లైకా' అనే రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ద్వారా హీరోయిన్‌గా బాలీవుడ్‌కు పరిచయం అవుతోంది. ఈ చిత్రంలోని 'చాప్ తిలక్' అనే పాటతో రాషా సింగింగ్ డెబ్యూ ఇచ్చింది. సౌరభ్ గుప్తా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ ఏడాది సమ్మర్ స్పెషల్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాషా పాటకు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫిదా అవ్వడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ప్రభాస్ స్పందిస్తూ.. ''రాషా, నీ సింగింగ్ డెబ్యూ అద్భుతంగా ఉంది.

నీ గొంతు నేరుగా మనసును తాకింది'' అంటూ మనస్ఫూర్తిగా అభినందించారు. అది చూసిన రాషా కూడా "ప్రభాస్ సార్.. ఎప్పటికీ మీకు కృతజ్ఞురాలిని'' అంటూ తన సంతోషాన్ని పంచుకుంటూ రెడ్ హార్ట్ సింబల్, దండం పెట్టే ఎమోజీని షేర్ చేసింది. ప్రస్తుతం ఈ రెండు పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు చర్చలు మొదలెట్టారు. రాషాకు పాటకు ఫిదా అయిన ప్రభాస్ తన తదుపరి ప్రాజెక్ట్‌లలో అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉందంటూ నెట్టింట జోరుగా ప్రచారం సాగుతోంది. ఇక టాలీవుడ్‌లోనూ రాషా గ్రాండ్ ఎంట్రీకి సిద్ధమైంది.



## త్రివిక్రమ్ మోసాన్ని బయటపెట్టిన
# ఈషా రెబ్బా

టాలీవుడ్ హీరోయిన్ ఈషా రెబ్బాఅందం, అభినయం పుష్కలంగా ఉన్నప్పటికీ ఈ తెలుగమ్మాయికి పరిశ్రమలో ఆశించిన స్థాయిలోఫేమ్ రాలేదు. పలు చిత్రాల్లో నటించినా అవేవీ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించకపోవడంతో కొంతకాలం గ్యాప్ తీసుకున్న ఈషా, ప్రస్తుతం తరుణ్ భాస్కర్ సరసన నటించిన 'ఓం శాంతి శాంతి శాంతి' చిత్రంతో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. జనవరి 30న విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న తరుణంలో, ప్రమోషన్లలో భాగంగా ఆమె తన సినీ ప్రయాణంలోని చేదు జ్ఞాపకాలను పంచుకున్నారు. ముఖ్యంగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'అరవింద సమేత వీర రాఘవ' సినిమాపై ఈషా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమాలో నటించే సమయంలో తనకు అనేక సందేహాలు ఉన్నాయని, ఒక కమర్షియల్ సినిమాలో సైడ్ క్యారెక్టర్ చేస్తే భవిష్యత్తులో కూడా అలాంటి పాత్రలే వస్తాయేమోనని భయపడ్డానని తెలిపారు.

# పేర్లు రాసి పెట్టుకున్నా



బుల్లితెర నటి, బిగ్‌బాస్ బ్యూటీ కీర్తి భట్ , తన ప్రియుడు కార్తీక్‌తో విడిపోయిన విషయం గత రెండు రోజులుగా సోషల్ మీడియా హాట్ టాపిక్‌గా మారింది. 2023లో నిశ్చితార్థం చేసుకున్న వీరిద్దరూ.. పెళ్లి చేసుకోకుండానే పలు షోలకు హాజరయ్యారు. ఈ సమయంలోనే ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తడంతో ఊహించని విధంగా విడిపోయి.. సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఇక ఈ విషయం తెలియడంతో నెటిజన్లు రకరకాల కామెంట్లు పెడుతున్నారు. దీంతో కార్తీక్ స్పందించి.. తనకు విడిపోవాలని లేదని తాను ఆర్థికంగా స్థిరపడలేదనే కారణం ఆమెకు నచ్చలేదని చెప్పాడు. అంతేకాకుండా కీర్తి డబ్బున్న వ్యక్తిని చూసుకొని నన్ను వదిలేసిందని.. ఓ వీడియో కూడా రిలీజ్ చేశాడు. దీంతో నెటిజన్లు కీర్తిని ట్రోల్ చేయడం మొదలెట్టారు. తల్లివి కాలేకపోయినా.. కార్తీక్ కుటుంబం నిన్ను కోడలిగా అంగీకరించారు అలాంటి వారిని ఎలా మోసం చేశావని దుమ్మెత్తిపోస్తున్నారు. ఈక్రమంలో.. తాజాగా, కీర్తి భట్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎమోషనల్ నోట్ షేర్ చేసింది. తన ప్రియుడు చెప్పిన మాటలను కరెక్ట్ అనుకుని తనను దారుణంగా తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తనను దూషించేవారు.. తన గత పోస్ట్ చూస్తే.. అందులో ఎక్కడా అవతలివారి బలహీనతల్ని, వ్యక్తిగత విషయాలు ప్రస్తావించలేదని చెప్పింది. అయినప్పటికీ తనపై కొన్ని యూట్యూబ్ చానళ్లు, ఇన్‌స్టాగ్రామ్ పేజీలు లేనిపోని కథలు అల్లుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. అది తనను మనోవేదనకు గురి చేస్తోందని.. ఆ బాధను తట్టుకోలేకపోతున్నా అని పేర్కొంది.



# 14న సీతా పయనం

శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో రాబోతోన్న కొత్త చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటించారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతోన్నారు.

ఇక ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటి వరకు వదిలిన కంటెంట్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ క్రమంలో 'పయనమే' పాటను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. ఈ పాటను కాసర్ల శ్యాం రచించారు. అనూప్ రూబెన్స్ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఈ మెలోడియస్, రొమాంటిక్ పాటను అనూప్ రూబెన్స్, సత్య ప్రకాష్ కలిసి ఆలపించారు. ఇక ఈ పాటలో అర్జున్, అనూప్ రూబెన్స్ కనిపించి అందరినీ సర్‌ప్రైజ్ చేశారు. హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీని కూడా ఈ లిరికల్ వీడియోలో చక్కగా చూపించారు. ప్రస్తుతం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తుండటంతో ప్రమోషనల్ కార్యక్రమాల్ని కూడా విస్తృతంగా చేపట్టారు. తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి జి బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ అందించారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Maria, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.